ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
ఒంగోలు

fb.com/vaartha Digital

పిల్లల్ని కనండి.. 44వేలు పట్టుకోండి
9లో
పరువు నష్టం కేసులో రాహుల్‌కు బెయిలు

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

7-8-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 187 పేజీలు: 12 వెల: 6.50

## భారత్‌పై అమెరికా సుంకం ఇక 50 శాతం

### 25% పెంచిన ట్రంప్ ప్రభుత్వం

### రష్యా చమురు కొనుగోళ్లపై ప్రతీకారం



**వాషింగ్టన్, ఆగస్టు 6:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనుకున్నంతపనీ చేసారు. రష్యా కొనుగోళ్లు నిలిపి వేయకపోతే 25 శాతం అదనపు సుంకాలు వేస్తామని హెచ్చరించిన ట్రంప్ 24 గంటల్లోనే తన నిర్ణయాన్ని అమలుచేసారు. ఇప్పటికే భారత్‌పై 25శాతం ప్రతీకార సుంకం విధించిన అమెరికా అధ్యక్షుడు ఇకపై భారత్‌నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై అమెరికాలో అదనంగా 25శాతం సుంకాలు వసూలు చేస్తారు. అంటే మొత్తం భారత్‌నుంచి వచ్చే ఉత్పత్తులపై 50శాతం సుంకం పడుతుంది. బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకంచేసారు. రష్యానుంచి ప్రత్యక్షంగా పరోక్షంగా చమురు కొనుగోళ్లు జరుపుతున్నందువల్లనే ఈసుంకాలువేసామని ట్రంప్ తనకార్యనిర్వాహక ఉత్తర్వుల్లో స్పష్టంగా వెల్లడించారు. ప్రతీకార సుంకాల్లోభాగంగా ఇప్పటికేవిధించిన 25శాతం సుంకాలు గురువారం నుంచి అమలులోకి వస్తుండగా కొత్తగా విధించిన 25 శాతం అదనపు సుంకాలు ఆగస్టు 27 నుంచి వర్తింపచేస్తున్నట్లు ట్రంప్ తన ఉత్తర్వుల్లో వివరించారు. ఒకవేళ ఈసుంకాలకు ప్రతీకారంగా భారత్ ఏదేని సుంకాలు వేయాలని ప్రయత్నిస్తే ఈ ట్యారిఫ్‌లను అధ్యక్షుడు సవరించవచ్చని శ్వేతసౌధం ఒకప్రకటన విడుదలచేసింది. దీనిపై కేంద్రం స్పందనకోసం వాణిజ్యవేత్తలు ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే తాజా పరిణామాలపై కాంగ్రెస్ స్పందించింది. ట్రంప్ నిరంతరం మనదేశంపైచర్యలు తీసుకుంటున్నా ప్రధానిమోడీ మాత్రం కనీసం ఆయన పేరును కూడా ప్రస్తావించడంలేదని విమర్శలు ఎక్కుపెట్టింది. ఇప్పటికైనా ప్రధానిమోడీ ధైర్యంచూపించి ట్రంప్ చర్యలక తగిన సమాధానం ఇవ్వాలని కాంగ్రెస్ తన సోషల్‌మీడియా ఖాతాలో పోస్టుచేసింది.

# 15 నుంచి మహిళలకు 'ఉచిత బస్సు'

### ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన భేటీలో కేబినెట్ గ్రీన్ సిగ్నల్

### పల్లెవెలుగు, అల్ట్రా ఎక్స్‌ప్రెస్‌లలో కూడా పథకం అమలు

### చేనేత రంగ బలోపేతానికి పలు కీలక నిర్ణయాలు

### సెప్టెంబరు 1 నుంచి కొత్త బార్ పాలసీ: సిఎం చంద్రబాబు



బుధవారం సచివాలయంలో జరిగిన కేబినెట్ భేటీలో పాల్గొన్న సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్, మంత్రి అచ్చెన్నాయుడు తదితరులు

**విజయవాడ,ఆగస్టు 6,ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్రంలో స్త్రీశక్తి పేరిట ఉచిత బస్సు ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తున్నామని సిఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మార్గదర్శకాలు ఖరారయ్యాయినట్లు వివరించారు. రాష్ట్ర పరిధిలో ఎపి మహిళలకు ఈ పథకం అమలులోకి వస్తుందని తెలిపారు. ఎపి మంత్రి మండలి సమావేశంలో బుధవారం ఎపి సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగింది. ఈ బేటీలో దగ్గరదగ్గర 12 అజెండా అంశాలపై చర్చ జరిగింది. అంశాలన్నింటిపైన దాదాపుగా మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని వస్తున్న మహిళ ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమానికి ఆమోదం తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికి అయినా ఆర్టీసీ బస్సుల్లో ఈ పథకం అమలుకు నిర్ణయించారు. విద్యార్థినులు ప్రత్యేకంగా పాస్ తీసుకోవాల్సిన అవసరం లేదు. అదే విధంగా ఎపి పరిధిలో ఉంటున్నట్లుగా ఏదైనా గుర్తింపు పొందిన కార్డు ద్వారా ప్రయాణం చేసే అవకాశం కల్పించారు. జీరో టికెటింగ్ విధానం ద్వారా ఈ పథకం వినియోగించుకునేలా నిర్ణయం తీసుకున్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్, అల్ట్రా ఎక్స్ ప్రెస్‌లలో కూడా ఈ పథకం అమలులో ఉండనుంది.

ఈ నెల 9న రాఖీ పూర్ణిమ నాడు పథకం అమలు పైన ప్రభుత్వం ప్రకటన చేయనుంది.. 15వ తేదీ నుంచి అమల్లోకి రానుంది ఇక పలు అంశాలకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది రాష్ట్రంలో 5.25కోట్ల జనాభా ఉండగా అందులో 2.62 కోట్ల మంది మహిళలు ఉన్నారు. ఈ పథకం క్రింద రాష్ట్రానికి చెందిన మహిళలు, బాలికలు ట్రాన్స్ జెండర్లు ఎక్కడినుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకశాన్ని కల్పించడం జరిగిందన్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రోఎక్స్‌ప్రెస్ ప్రయాణించేందుకు అవకాశం కల్పించడం జరిగింది. ఈ సౌకర్యం వినియోగించుకునేందుకు వీరు >>2



## రైళ్లలో భద్రతకు సిసి కెమెరాలు

### 74 వేల కోచ్‌లలో ఏర్పాటుకు చర్యలు: రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** భారతీయ రైల్వేలో ప్రయాణికుల భద్రతను మరింత పటిష్టం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం భారీ ప్రణాళికను అమలు చేస్తోంది. దేశవ్యాప్తంగా సుమారు 74,000 రైల్వే కోచ్‌లతో పాటు 15,000 లోకోమోటివ్‌లలో (ఇంజిన్లు) సిసి టివి కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ నేడు పార్లమెంటుకు తెలిపారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇస్తూ ఆయన ఈ వివరాలను వెల్లడించారు. ఇప్పటికే వివిధ రైల్వే జోన్ల పరిధిలో 11,535 కోచ్‌లలో సిసి టివి కెమెరాల ఏర్పాటు పూర్తయిందని మంత్రి వివరించారు. భవిష్య >>2

# 20 లక్షల ఉద్యోగాల కల్పన

### ● గ్రీన్ ఎనర్జీ ద్వారా గ్రామీణ యువత, మహిళలకు ఉపాధి అవకాశాలు

### ● సెప్టెంబర్ 1న నైపుణ్యం పోర్టల్ ఆరంభం ● గ్రీన్ ఎనర్జీ కాన్ఫరెన్స్‌లో మంత్రి లోకేష్



బుధవారం విజయవాడలో జరిగిన గ్రీన్ ఎనర్జీ కాన్ఫరెన్స్‌లో ప్రసంగిస్తు మంత్రి నారా లోకేష్..

**విజయవాడ.ఆగస్టు 6,ప్రభాతవార్త ప్రతినిధి:** మారుతున్న కాలానికి అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం ద్వారా భవిష్యత్‌లో అద్భుతమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విజయవాడ నోవాటెల్ హోటల్‌లో 'సోలార్, విండ్ ఎనర్జీ టాలెంట్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్' అనే అంశంపై ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, స్వనీతి ఇనీషియేటివ్ సంయుక్తంగా నిర్వహించిన గ్రీన్ ఎనర్జీ కాన్ఫరెన్స్‌కు మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఈ కాన్ఫరెన్స్ కేవలం దేశ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్‌ను శక్తివంతం చేయడం, సౌర, పవన శక్తికి నైపుణ్య హబ్‌గా ఎపిని తీర్చిదిద్దడమే కాదు.. ప్రపంచ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్‌ను శక్తివంతం చేసే దిశగా ఈ కాన్ఫరెన్స్‌ను నిర్వహించడం జరుగుతోంది. తద్వారా మనయువతకు ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. దేశంలో ఏపార్టీ సాధించనివిధంగా కూటమి ప్రభుత్వం 94శాతం స్ట్రైక్ రేట్‌తో 164 సీట్లను కైవసం చేసుకోవడంజరిగింది. కూటమి ప్రభుత్వంలో ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాం. ఇందుకోసం అందరం కష్టపడి పనిచేస్తున్నాం.

ఒకే రాష్ట్రం ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. క్లస్టర్ విధానంలో పెట్టుబడులను ఆకర్షిస్తాం. ఇందుకు కావాల్సిన ఎకో సిస్టమ్‌ను అభివృద్ధి చేస్తాం. అనంతలో ఆటోమొబైల్, కర్నూలు రెన్యువబుల్ ఎనర్జీ, కడప, చిత్తూరును ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్‌హబ్‌గా, నెల్లూరులో ఎయిర్ కండిషనర్స్ వంటి స్పెషలైజ్డ్ మ్యానుఫ్యాక్చరింగ్, ప్రకాశంజిల్లాను సిబిజిహబ్‌గా, గుంటూరు, కృష్ణాను క్యాంటమ్ వ్యాలీ హబ్‌గా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలను ఆక్వా హబ్‌గా, ఉత్తరాంధ్రను ఫార్మా, డేటా సెంటర్, ఐటీ హబ్‌గా, మెడికల్ డివైస్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా తయారు చేస్తాం. ప్రతి వంద కి.మీలకు ఓ క్లస్టర్ ఏర్పాటుచేసి ఆయా రంగాల్లో టాప్ 20 కంపెనీలను తీసుకువచ్చేందుకు కృషిచేస్తున్నాం. దీంతో పాటు నైపుణ్యం పెంపు, నవీన ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది.

రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో రాష్ట్రానికి అనేక పరిశ్రమలు వస్తున్నాయి. ప్రైవేటు సెక్టార్‌తో నైపుణ్యం గల యువతను అనుసంధానించాల్సిన అవసరం ఉంది. సెప్టెంబర్ 1న నైపుణ్యం పోర్టల్‌ను ప్రారంభించడం జరుగుతోంది. స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్, సీడాప్ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తాం. ప్రపంచ అవసరాలకు అనుగుణంగా అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. పునరుత్పాదక ఇంధన రంగంలో ప్రపంచవ్యాప్తంగా అనేక అవకాశాలు ఉన్నాయి. ఇందుకోసం రాష్ట్రం చొరవ తీసుకుని యువతకు అవసరమైన >>2

## 'పి-4' ద్వారా 5 లక్షల కుటుంబాలకు ఉపాధి

### - మంత్రి వాసంశెట్టి సుభాష్

**సచివాలయం,ఆగస్టు 6,ప్రభాతవార్త :** రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు వైసిపికి కునుకు లేకుండా చేస్తుందని కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ ఎద్దేవ చేశారు. బుధవారం సచివాలయంలో తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లోనైనా ప్రతిపక్ష హోదాను దక్కించుకునే విషయంపై వైసిపి దృష్టిపెడితే మంచిదన్నారు. కూటమి ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలతో కారుకూతలు కూస్తుంటే రెండు స్థానాలు దక్కవని మంత్రి సుభాష్ విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలను అపహాస్యం చేసిన వైసిపి నాయకులకు పథకాల అమలు తీరును చూసి దిమ్మతిరిగి పోయిందన్నారు.

ఆగస్టు 15నుంచి స్త్రీశక్తి పేరుతో మహిళలకు ఉచితబస్ అందు బాటులో ఉంటుందని సుభాష్ తెలిపారు. అన్నదాత సుఖీభవకూడా అమలు అవుతోందని రైతులందరూ చాలా ఆనందంగా ఉన్నారన్నారు. తల్లికి వందనం పై వైసిపి అపహాస్యం చేసి నేడు ప్రజల్లో తలెత్తుకోలేక పోతుందని మంత్రి చురకలంటించారు. సుపరిపాల నలో తొలిఅడుగులో >>2

## రాజధాని గ్రామాల్లో రూ. 900 కోట్లతో మౌలిక వసతులు

### ఈ నెలాఖరులోగా డిపిఆర్ సిద్ధం: మంత్రి నారాయణ



**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని గ్రామాల్లో రూ.900 కోట్లతో మౌలిక వసతులు కల్పిస్తామని, ఆగస్టు ఆఖరుకు డిపిఆర్ సిద్ధం అవుతుందని,పురపాలక శాఖ మంత్రి నారాయణ పేర్కొన్నారు. త్వరలో టెండర్లు పిలిచి రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, తదితర పనులు ప్రారంభిస్తామని విజయవాడలోని సిఆర్‌డిఎ కార్యాలయంలో రాజధాని రైతు ఐకాస ప్రతినిధులతో మంత్రి, కమిషనర్ కన్నబాబు భేటీ అయ్యారు. ఆ క్రమంలో రైతులు పలు సమస్యలను మంత్రికి వివరించారు. అమరావతికి చట్టబద్ధత తెచ్చేలా పార్లమెంటులో చట్టం చేసేలా చొరవ చూపాలని రైతులు మంత్రిని కోరారు. దీనికి ఆయన స్పందిస్తూ, వీలైతే ఈ సమావేశాల్లో జరిగేలా చూస్తామనీ, లేదంటే తర్వాత సమావేశాల్లోనైనా అయ్యేలా బాధ్యత తీసుకుంటామన్నారు. అవినీతి అధికారులపై ఫిర్యాదు చర్యలకు మంత్రి సిఫార్సు చేసారు. రైతులు గ్రామకంఠం, పూలింగ్‌కు ఇవ్వని భూముల్లో వచ్చిన ప్లాట్ల సమస్యలు పరిష్కరించాలని కోరగా వాటిని వెంటనే చక్కదిద్దుతామని మంత్రి చెప్పారు.

సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న మూడు రాజధానుల పిటిషన్‌ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని రైతులు సూచించారు. ఆ విషయంలో న్యాయ సలహా మేరకు సాగుతామని మంత్రి బదులిచ్చారు. అర్హులకు ఇంకా కౌలు సరిగా జమ కావడం లేదని రైతులు తెలపగా, నెలలోగా ఆ సమస్యను పరిష్కరిస్తామని మంత్రి వారికి చెప్పారు. ఆర్5 జోన్ సమస్యనూ త్వరగా కొలిక్కి తెస్తామన్నారు. గత వైఎస్సార్సీ ప్రభుత్వ నిర్వాకంతో టిడ్కో ఇళ్లు పూర్తి కాకుండా ఈఎంఐలు కట్టాల్సి వస్తోందని రైతులు వాపోయారు. జరీబు, మెట్ట భూముల ప్లాట్ల కేటాయింపులో తేడాలు సవరిస్తామనీ, హెచ్‌టీ లైన్లను భూగర్భంలోకి మార్చేందుకు రూ.1,200 కోట్లతో పనులు జరుగుతున్నాయని మంత్రి వివరించారు.

## నేతన్నల బతుకుల్లో కొత్త వెలుగులు

### నేడు చేనేత దినోత్సవం సందర్భంగా 3 పథకాలకు శ్రీకారం

### రూ.189.62 కోట్లతో ఉచిత విద్యుత్ పథకం అమలు

### చేనేతలకిచ్చిన ఎన్నికల హామీని నెరవేర్చిన సిఎం చంద్రబాబు

### మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లు ఉచితం



చేనేత మగ్గంపై సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాకతో చేనేతల బతుకుల్లో వెలుగులు విరజిమ్ముతున్నాయి. ఏడాది కాలం నుంచి నేతన్నలు తమ కాళ్ల మీద తామే నిలబడి, గౌరవప్రదమైన జీవనం సాగించేలా బృహత్తర కార్యక్రమాలకు నాంది పలికింది. ఒకవైపు నేతన్నలకు సంక్షేమ పథకాలు అందిస్తూనే, చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించి వారి ఆర్థిక ఉన్నతికి వెన్నుదన్నుగా నిలుస్తోంది. రాష్ట్రంలో వ్యవసాయం తరవాత అత్యధిక మంది చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. 2.50 లక్షల మంది చేనేత వస్త్రాల తయారీనే జీవనాధారంగా చేసుకున్నారు. ఎపిలో 986 చేనేత సహకార సంఘాలు నేతన్నలకు ఉపాధి కల్పిస్తున్నాయి. రాష్ట్రంలో చేనేత రంగం రూ.1,374 కోట్ల టర్నోవర్ కలిగి ఉంది. గత ప్రభుత్వ హయాంలో చేనేతలకు ప్రోత్సాహం కరువవ్వడంతో పాటు ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కూడా లభించలేదు. దీంతో 2019-24 కాలంలో రాష్ట్ర చేనేత రంగంలో చీకటి కాలంగా మిగిలిపోయింది. సిఎం చంద్రబాబునాయుడు, యువగళం పాదయాత్ర ద్వారా మంత్రి నారా లోకేశ్ చేనేత కష్టాలను చూసి చలించిపోయారు. అధికారంలోకి రాగానే నేతన్నలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ఇచ్చిన హామీలనను నిలబెట్టుకుంటూ అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి చేనేతలకు మేలు కలిగేలా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఎంఎస్ఎంఇ పార్కుల్లో నేతన్నలకు ప్రత్యేక యూనిట్లు కేటాయిస్తున్నారు. సిఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి రూ.10 వేల కోట్ల పెట్టుబడితో నూతన టెక్స్ టైల్స్ పాలసీని తీసుకొచ్చింది. ఈ పాలసీ ద్వారా 1.51 >>2

## సిట్ విచారణకు చంద్రశేఖర్ రెడ్డి, శివారెడ్డి

### లిక్కర్ కుంభకోణం కేసు

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** లిక్కర్ స్కాం కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. లిక్కర్ స్కాం కేసులో సిట్ ఎదుట విచారణకు పిఎల్‌ఆర్ ప్రాజెక్ట్స్ ఎండి చెవిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శివారెడ్డి హాజరయ్యారు. లిక్కర్ స్కాం కేసులో మిథున్ రెడ్డి అరెస్టు తరువాత పిఎల్‌ఆర్ సంస్థ ప్రతినిధులను విచారణకు హాజరు కావాలని సిట్ నోటీసులు ఇచ్చింది. ఈ మేరకు వారు బుధవారం విచారణకు హాజరయ్యారు. లిక్కర్ స్కాం కేసులో పిఎల్‌ఆర్ సంస్థ ఖాతాల్లోకి డబ్బు బదిలి అయినట్లు వైఎస్సార్సీ ఎంపి మిథున్ రెడ్డి రిమాండ్ >>2

## లిక్కర్ స్కాం ప్రధాన నిందితుడు కసిరెడ్డి ఆస్పత్రికి తరలింపు

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** లిక్కరు స్కాం కేసులో ప్రధాన నిందితుడైన రాజ్ కసిరెడ్డి (ఏ1) విజయవాడ జైల్లో ఉన్నారు. ఆయన ఈరోజు అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను చికిత్స నిమిత్తం జైలు నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆయన కిడ్నీలో స్టోన్స్ సమస్యతో బాధపడుతున్నట్టు వైద్యులు తెలిపారు. రాజ్ కసిరెడ్డికి చికిత్స అందిస్తున్నారు. ఆయనను చికిత్స అనంతరం తిరిగి కస్టడీకి పంపించే అవకాశం ఉంది. ఈ కేసులో ఆయన విజయవాడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఆయన పలు మార్లు బెయిల్ కోసం దాఖలు చేసిన పిటిషన్లను న్యాయస్థానం కొట్టివేసాయి. ఇటీవల హైదరాబాద్‌లో సిట్ సోదాల్లో పట్టుబడిన రూ.11కోట్లు రాజ్ కసిరెడ్డికి చెందినట్లుగా కథనాలు వచ్చాయి. ఈ డబ్బుతో తనకు సంబంధం లేదని రాజ్ కసిరెడ్డి హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసారు.

# పులివెందులలో హోరాహోరీ

### పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారిన జడ్పీటిసి ఎన్నికలు

### పులివెందుల, ఒంటిమిట్ట కైవసానికి టిడిపి, వైఎస్సార్సీ తీవ్ర యత్నాలు

**కడప, ఆగస్టు 6, ప్రభాతవార్త బ్యూరో:** ఉమ్మడి కడప జిల్లాలో జరగనున్న జడ్పీటిసి ఎన్నికలు తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారాయి. గత శాసనసభ ఎన్నికల తరువాత మొదటిసారి జరిగే ఈ ఉప ఎన్నికలను అధికార, ప్రతిపక్ష పార్టీలు సీరియస్‌గా తీసుకున్నాయి. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటిసి స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఒంటిమిట్ట జడ్పీటిసిగా ఉన్న ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందడంతో తన జడ్పీటిసి స్థానానాకి రాజీమానా చేయగా, పులివెందుల జడ్‌పిటిసిగా ఉన్న తుమ్మల మహేశ్వర్‌రెడ్డి ఒక ఉత్సవంలో జరిగిన ప్రమాదంలో మరనించడంతో ఈ ఉపఎన్నికలు జరుగుతున్నాయి. ఎలాగైనా ఈ రెండింటిని దక్కించుకోవాలని రెండు పార్టీలు తీవ్రస్థాయిలో ప్రయత్నిస్తున్నాయి. నామినేషన్ల పర్వం ముగియడంతో పార్టీలు ప్రచారంపై దృష్టి సారించాయి. పులివెందుల మాజీ ముఖ్యమంత్రి జగన్ సొంత మండలం కావడంతో ఎలాగైనా తమ అభ్యర్థిని గెలుపించుకోవాలని వైకాపా నేతలు పావులు కదుపుతున్నారు. పులివెందుల రూరల్ పరిధిలో ఆర్ తుమ్మలపల్లి, రాయలాపురం,రచ్చుమర్రి పల్లి,అచ్చవెల్లి ,ఎర్రిపల్లి, కన్నపల్లి, యర్రబల్లి, నల్లపురెడ్డిపల్లి, ఈ.కొత్తపల్లి తదితర 9 గ్రామపంచాయ తీలకు సంబంధించి 10601 ఓట్లు కలిగి ఉన్నాయి. గత ఎన్నికల్లో ఈ జెడ్పీటిసి స్థానం వైకాపా ఏకగ్రీవంగా తుమ్మల మహేశ్వర్ రెడ్డి నియామకం అయ్యారు. 2022 మార్చి 19వ తేదీన ఆరు తుమ్మలపల్లి గ్రామ సమీపంలోని గంగమ్మ జాతర నందు సిరిబండి నడుపుతున్న సమయంలో ప్రమాదవశాత్తు కిందపడి జడ్పీటిసి మహేశ్వర్‌రెడ్డిమృతి చెందాడు. దీనితో జడ్పీటిస్థానం ఖాళీ అయింది. ఇక ఒక ఏడాది మాత్రమే సమయం ముగుస్తుంది అనగా అనూహ్యంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ జెడ్పీటిసి స్థానానికి ఉప ఎన్నిక నోటిఫికేషన్ జారీ చేసింది. దీనితో వైఎస్సార్సీ తరపున తుమ్మల మహేశ్వర్ రెడ్డి కుమారుడు తుమ్మల హేమంత్ రెడ్డిని బరిలో దింపింది. కూటమి తరఫున నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి సతీమణి లతారెడ్డిని బరిలో >>2

## మరో 4 రోజులు వర్ష సూచన

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి బంగాళాఖాతంలో ఉత్తర తమిళనాడు తీరంతో పాటుగా రాయలసీమ పరిసర ప్రాంతాల్లో వేర్వేరు ఉపరితల ఆవర్తనాలు కొనసాగుతున్నాయి. వీటి ప్రభావం కారణంగా రాబోయే నాలుగు రోజుల్లో ఎపిలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విజయవాడ(అమరావతి) వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. బుధవారం పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, అన్నమయ్య జిల్లాల్లో పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి >>2

7-8pg2exHMNWJQE_7-8pg2exHMNWJQE.qxd 8/7/2025 12:29 AM Page 1





బుధవారం అమరావతిలో సిఎం చంద్రబాబుతో భేటీ అయిన రాయల్ థాయ్ కాన్సుల్ జనరల్ రాచా అరిబార్గ్

# సిఎంను కలిసిన థాయ్ ప్రతినిధి బృందం

## రాష్ట్రంలో పెట్టుబడులపై ఉన్న అవకాశాలపై చర్చ

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** చెన్నైలోని రాయల్ థాయ్ కాన్సుల్ జనరల్ రాచా అరిబార్గ్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం సిఎం చంద్రబాబుతో అమరావతిలో సమావేశమైంది. వీరితో పాటు సిసిఎఫ్ ఇండియా లిమిటెడ్ సంస్థ ప్రతినిధులూ ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు,పలు అంశాల్లో సహకారంపై సమావేశంలో చర్చించామని సిఎం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. రాష్ట్రంలో హైడ్రోజన్,గ్రీన్, డిఎపి ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటుకు ఆస్ట్రేలియాకు చెందిన హెచ్2ఏ ప్రైవేటు లిమిటెడ్,హెల్క్ సంస్థల ప్రతినిధులు ఆసక్తి వ్యక్తం చేశారు. మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డిని సచివాలయంలో కలిసి తమ ప్రతిపాదనలను వివరించారు.

# చదవలేక పోతున్నా.. అమ్మ దగ్గరికి వెళ్లిపోతున్నా

## ఉరి వేసుకుని బిటెక్ విద్యార్థిని ఆత్మహత్య



రెడ్డి శ్రావణి (ఫైల్)

**మదనపల్లె క్రైమ్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** నాన్నా, అక్క క్షమించండి.. మీరనుకున్నంత స్థాయిలో చదవలేక పోతున్నా, అమ్మ దగ్గరికి వెళ్లిపోతున్నా అంటూ బిటెక్ విద్యార్థిని సూసైడ్ నోటు రాసి ఉరి వేసుకుని ఆత్మహత్య పాల్పడింది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని రామారావు కాలనీకి చెందిన సుధాకర్ రెడ్డి, లేట్ సుగుణ దంపతులకు కుమార్తెలు అశ్విని, ప్రసన్న, రెడ్డి శ్రావణిలు ఉన్నారు. తల్లి సుగుణ 5 సంవత్సరాల క్రితం ఆత్మహత్య చేసుకొని మృతి చెందగా, తండ్రి సుధాకర్ రెడ్డి అన్నీ తానై చేనేత మగ్గాల పని చేసుకుంటూ ముగ్గురు ఆడపిల్లల్ని పోషించుకుంటున్నాడు. పెద్ద కుమార్తె అశ్వినికి వివాహం చేశాడు. రెండవ కుమార్తె ప్రసన్న డిగ్రీ వరకు చదివి ఇంటిపట్టునే ఉంటోంది. మూడో కుమార్తె రెడ్డి శ్రావణి(19) పులివెందుల జెఎన్టీయూ కళాశాలలో బిటెక్ రెండో సంవత్సరం చదువుతోంది. శ్రావణిని, సుధాకర్ రెడ్డి మూడు రోజుల క్రితం కళాశాల వెళ్లి ఇంటికి తీసుకొచ్చాడు. చదువు ఒత్తిడిని భరించలేని రెడ్డి శ్రావణి తనపై నాన్న, అక్క పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టలేక పోతున్నానట్టు తనలో తానే కుంగిపోయి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. 5వ తేదీ మంగళవారం అర్ధరాత్రి నాన్న, అక్క గాఢనిద్రలో ఉన్న సమయంలో తన గదిలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఉదయాన్నే నిద్ర లేచిన తండ్రి సుధాకర్ రెడ్డి కుమార్తె ఉరికి వేలాడుతుండటాన్ని చూసి మరో కుమార్తె ప్రసన్నతో కలిసి ఆర్తనాదాలు చేశారు.సమాచారం అందుకున్న రెండో పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి మృతురాలురాసిన సూసైడ్ నోట్‌ను స్వాధీనంచేసుకున్నారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



బీహార్‌లోని ఓటరు జాబితాల సమీక్షలో అక్రమాలకు నిరసనగా ఆందోళనలో పాల్గొన్న ప్రియాంక, ఇతర ఎంపీలు

# 20 లక్షల ఉద్యోగాల కల్పన

>> నైపుణ్య శిక్షణ అందిస్తాం. అవకాశాలను అందిపుచ్చుకునేలా యువతను సిద్ధం చేయాల్సిన అవసరం ఉంది. నా ఛాలెంజ్‌ను స్వీకరించి సుజ్లాన్ సంస్థ ఇప్పటికే 2 నైపుణ్య శిక్షణా కేంద్రాలను నిర్మించింది. అవి ఇప్పటికే పనిచేస్తున్నాయి. గ్రీన్ ఎనర్జీ రంగం ద్వారా మహిళలకు వారి గ్రామాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. యువగళం పాదయాత్ర సమయంలో అనంత జిల్లాలోని కియా యాన్సిలరీ యూనిట్స్‌లో మహిళలు పనిచేయడం చూశాను. ఓ మహిళ నావద్దకు వచ్చి నాతో పాటు నడిచారు. ఏం చేస్తున్నారని ఆ మహిళను ప్రశ్నించగా.. తాను కియా యాన్సిలరీ యూనిట్స్‌లో పనిచేస్తున్నానని, గతంలో సాధారణ గృహిణిగా ఉన్న తాను ఇప్పుడు నెలకు రూ.40వేలు సంపాదిస్తూ కుటుంబానికి అండగా నిలిచానని గర్వంగా చెప్పారు. ఇప్పుడు కుటుంబంలో తనకు ఎంతో గౌరవం దక్కుతోందని చెప్పారు. ఒక్క కియా పరిశ్రమ వల్ల అనంతపురం జిల్లాలో వచ్చిన మార్పు ఇది. గ్రీన్ ఎనర్జీ రంగంలోకూడా విస్తృత అవకాశాలు ఉన్నాయి. అందుకే విండ్, సోలార్, రెన్యువబుల్, పంప్డ్ స్టోరేజీ, సిబిజి ప్రాజెక్టులపై ప్రధానంగా దృష్టిసారించాం. 20 లక్షల ఉద్యోగాల కల్పనపై గౌరవ సిఎం చంద్రబాబు గారు చాలా పట్టుదలతో ఉన్నారు. దీనిని చాలా ప్రాముఖ్యతగా తీసుకున్నాం. ఇందుకోసం ప్రైవేటు సెక్టార్‌తో కలిసి పనిచేస్తాం. ఓంక్యాప్ ద్వారా యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు.

# సిట్ విచారణకు చంద్రశేఖర్ రెడ్డి, శివారెడ్డి

>> రిపోర్ట్‌లో సిట్ పేర్కొంది. ఈ విషయంపై పిఎల్ఆర్ ప్రాజెక్ట్స్ బ్యాంక్ లావాదేవీలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు సిట్ అధికారులు. లిక్కర్ స్కామ్ కేసులో మిథున్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై నిన్న వాదనలు ముగిశాయి. ఇరువైపు వాదనలు విన్న ఎసిబి కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ఈ మేరకు ఈ నెల 12వ తేదీ బెయిల్ పిటిషన్‌పై ఏసీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేయనుంది. అయితే లిక్కర్ స్కామ్ కేసులో ఏ4గా మిథున్ రెడ్డి ఉన్నారు. ఇదే కేసులో అరెస్టయిన ఆయనప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

# త్వరలో పలు జిల్లాల పేర్లు మార్పు

## కొన్ని నియోజకవర్గాల విలీన ప్రక్రియ

## పాలనా సౌలభ్యం కోసం కొన్ని మండలాలు పక్క జిల్లాల్లో విలీనం

## మళ్లీ సాయం చేయనున్న సింగపూర్

## కేబినెట్ భేటీ అనంతరం సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వంపై సింగపూర్ ప్రభుత్వానికి సడలిన నమ్మకాన్ని పునరుద్ధరించేందుకు చాలా కష్టపడాల్సి వచ్చిందని సిఎం చంద్రబాబు అన్నారు.విశాఖలో నిర్వహించే సమ్మిట్‌కు వారిని ఆహ్వానించి, ఒప్పిం చడానికి ఎంతో శ్రమపడ్డామన్నారు. అమరావతి లోని సచివాలయంలో మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం సిఎం చంద్రబాబు తాజా రాజకీయ అంశాలపై మంత్రులతో చర్చించారు. జగన్ ప్రభుత్వ నిర్వాకం వల్ల సింగపూర్ ప్రభుత్వం భయపడిన తీరు సిఎం వివరించారు. నవంబర్‌లో జరిగే పెట్టుబడుల సదస్సుకు వచ్చేందుకు సింగపూర్ ప్రభుత్వం అంత తేలిగ్గా ఒప్పుకోలేదని తెలిపారు. గత ప్రభుత్వంలో అక్కడకు వెళ్లి సింగపూర్ మంత్రులను సైతం వైఎస్సార్సీ బెదిరిం చిందని మండిపడ్డారు. కేసులు పెడతామని బెదిరించి వాళ్లను భయపెట్టే పరిస్థితి అప్పుడు తెచ్చారని సిఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. ఆగస్టు 15వ తేదీన మహిళలకు ఉచిత బస్‌ను ప్రారంభించే కార్యక్రమంలో మంత్రులు అందరు పాల్గొనాలని సిఎం స్పష్టం చేశారు. నూతన బార్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. కల్లు గీత కార్మికుల కోసం కేటాయించిన షాప్‌లలో బినామీలు వస్తే సహించనని హెచ్చరించారు. మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభించక ముందే ఆటో డ్రైవర్లను పిలిపించి మాట్లాడాలని మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. మంచిసూచన అని కితా బిచ్చిన సిఎం వెంటనే ఆటో డ్రైవర్లను పిలిపించి సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలానే రాష్ట్రంలో కొన్ని జిల్లాల పేర్లు మార్పు, పలు నియోజకవర్గాలు పక్కజిల్లాల్లో విలీన ప్రక్రియ ప్రతిపాదనలు నెల రోజుల్లో పూర్తి చేయాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. గత ప్రభుత్వం సృష్టించిన గందరగోళ పరిస్థితికి త్వరితగతిన తెరదించాలని స్పష్టం చేశారు. దీనిపై ఇటీవలే మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటైనందున పని వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్నా వైఎస్సార్సీనేతలు మన మీద పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని వీటిపై మంత్రులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అందరు తమ సబ్జెక్ట్‌ల మీద బాగా స్టడీ చేస్తూ వెంటనే తిప్పికొట్టాలని సిఎం చంద్రబాబు మంత్రులకు స్పష్టం చేశారు. నేతన్న కుటుంబాలకు మరింత లబ్ది చేకూర్చాల్సిన అవసరంఉందని సిఎం అభిప్రాయపడ్డారు. జాతీయ చేనేత దినోత్సవమైన రేపు వారికి అద నపు లబ్ది చేకూరేలా ఓ ప్రకటన ఉంటుందని అన్నారు.

# సిసి కెమెరాలు

>> త్తులో ప్రతి కోచ్‌లోని రెండు ప్రవేశ మార్గాలవద్ద రెండేసి చొప్పున మొత్తం నాలుగు కెమెరాలను బిగించనున్నట్లు తెలిపారు. అదే విధంగా, ప్రతి రైలు ఇంజిన్‌లో ఆరు కెమెరాలను అమర్చనున్నారు. ఇంజిన్‌కు ముందు, వెనుక, ఇరువైపులా ఒక్కో కెమెరాతో పాటు రెండు క్యాబిన్‌లలో ఒక్కో కెమెరా ఉంటుందని పేర్కొన్నారు. వీటితో పాటు రెండు డెస్క్ మోంటెడ్ మైక్రోఫోన్‌లు కూడా ఉంటాయని ఆయన స్పష్టంచేశారు. ఈ కెమెరాలన్నీ ఉన్నతమైన నాణ్యతా ప్రమాణాలతో ఉంటా యని మంత్రి హామీ ఇచ్చారు. ఎస్‌టీక్యూసీ సర్టిఫికేషన్‌తో పాటు ఆర్‌డీఎస్‌ఓ నిర్దేశాలకు అనుగుణంగా వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గంటకు 100 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్న రైళ్లలో కూడా ఈ కెమెరాలు స్పష్టమైన ఫుటేజ్‌ను అందిస్తాయని ఆయన చెప్పారు. కోచ్‌లలోని డోర్ల వద్ద ఉండే ఉమ్మడి ప్రదేశాల్లో మాత్రమే కెమెరాలను అమర్చడం వల్ల ప్రయాణికుల వ్యక్తిగత గోప్యతకు ఎలాంటి భంగం వాటిల్లదని మంత్రి భరోసా ఇచ్చారు.

# కుటుంబాలకు ఉపాధి

>> బ్రహ్మరథం పట్టారన్నారు.పి-4 పథకం కింద 5లక్షల మందికి జీవనోపాధి కలిగించబోతున్నారని మంత్రి సుభాష్ తెలియజేశారు.రెడ్ బుక్ పేరు చెప్పితే వైసీపీ నాయకులకు ఎక్కడ లేని రోగాలు వచ్చేస్తున్నాయని మంత్రి వ్యంగా య్ర స్త్రాలు సంధించారు. వైసిపి ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలకు చట్టరీత్యా చర్యలు ఉంటాయేగాని కక్షపూరిత చర్యలనేవి ఉండవని మంత్రి సుభాష్ స్పష్టం

# ప్రభుత్వంపై అపోహలు వద్దు

## ఉప్పరపాలెం ఎస్సీ కాలనీ వాసులతో కలెక్టర్ ఆనంద్

**ఉలవపాడు (నెల్లూరు), ఆగస్టు 6, ప్రభాతవార్త :** కరేడు ప్రాంతంలో నెలకొల్పనున్న ఇండోసోల్ సోలార్ పరిశ్రమకు కావాల్సిన భూ సేకరణ విషయంలోను, రెండు మూడు గ్రామాల తరలింపు విషయంలోను ప్రభుత్వంపై ప్రజలలో నెలకొన్న అపోహలను నివృత్తి చేయడానికి ప్రభుత్వం వారికి అందించే నష్టపరిహారం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద లభించే వెసులుబాటులు వసతులు గురించి తెలియజేయడానికి మీ గ్రామ వచ్చానని జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. కరేడు శివారు గ్రామం ఉప్పరపాలెం ఎస్సీలో బుధవారం ఆయన పర్యటించారు. గ్రామంలో తిరిగి ఇళ్ల నిర్మాణం, వాతావరణ పరిస్థితులను గమనించారు. అనంతరం ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ వారికున్న అనుమానాలను ఒక్కొక్కటిగా సమాధాన పరుస్తూ సుమారు గంటపైనే వారితో గడిపారు.

పరిశ్రమ ఏర్పాటులో భాగంగా ఉప్పరపాలెం ఎస్సీ కాలనీ తరలించే పరిస్థితి ఏర్పడిందని అందుకుగాను మీరు కోరిన చోట గ్రామ నిర్మాణం ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని గ్రామస్తులకు తెలిపారు. ఒక కార్డులో 18 సంవత్స రాలు దాటిన వారు ఎంత మంది ఉన్నా వారిని ఒక్కొక్క కుటుంబంగా పరిగనించి ఒక్కొక్కరికి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ చట్టం ప్రకారం లభించాల్సిన వసతులన్నీ కల్పించబడతాయని కాలనీ వాసులకు వెల్లడించారు. ఒక కుటుంబానికి 5 సెంట్లు ఇళ్ల స్థలం, నూతన గృహ నిర్మాణం, అందులో ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాలు పూర్తిగా కల్పించబడతాయని వాటి బాధ్యత ప్రభుత్వమే తీసుకుంటుందని తెలిపారు. ప్రస్తుతం ఉంటున్న గ్రామంలోని ఇళ్ల భవనాలు, స్థలాలకు ప్రభుత్వం నిర్ధేశించిన చదరపు అడుగు లెక్క ప్రకారం నిర్ణయించిన ఖరీదుకు రెండు రెట్లు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందని కలెక్టర్ తెలిపారు.

# మహిళలకు 'ఉచిత బస్సు'

>> ఆధార్, ఓటర్, రేషన్ కార్డులను ఐ.డి. ప్రూఫులుగా చూపించాల్సి ఉంటుంది. ఈ పథకం నాన్ స్టాప్ అంతర్ రాష్ట్రీయ బస్ సర్వీసులు లేదా ఎ ఇతర కేటగిరీలకు వర్తించదు. అలాగే కాంట్రాక్టు క్యారేజ్ సర్వీస్లు, చార్టెడ్ సర్వీస్లకు మరియు ప్యాకేజ్ టూర్లకు వర్తించదు.

ఈ పథకం అమలు ద్వారా ఇప్పటికే రవాణా సర్వీసులను వినియోగించుకుంటున్న 16.11లక్షలకు అదనంగా 10.84 లక్షల మంది వినియోగించుకునే అవకాశం ఉన్నట్టు అంచనా. తద్వారా సంవత్సరానికి 142 లక్షల మంది మహిళలు ఈ ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోనున్నారు. కొత్త రేషన్ కార్డుల జారీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అమరావతి రెండో విడత భూ సమీకరణ పైన నిర్ణయం తీసుకున్నారు. అదే విధంగా సంస్థలకు భూముల కేటాయింపు నిర్ణయాలకు ఆమోద ముద్రతో పాటుగా మంత్రులతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశం కానున్నారు.వీటితో పాటుగా హెయిర్ కటింగ్ సెలూన్లకు ఉచిత విద్యుత్‌ను 150 యూనిట్ల నుంచి 200 యూనిట్లకు పెంచే అంశంపై మంత్రిమండలిలో ఓ నిర్ణయం తీసుకున్నారు. ఏపీఎస్సీ డీసీఎల్, ఏపీసీపీ డీసీఎల్‌లకు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ వరసగా రూ.3,545 కోట్లు, రూ.1029 కోట్లు మంజూరు చేసిన రుణానికి గానూ ప్రభుత్వ గ్యారెంటీపై కేబినెట్ చర్చించింది.

పాఠశాల విద్యలో పలు జీవోలకు మంత్రి మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. కాంప్రీహెన్సివ్ ఎపి మీడియా అక్రిడిటేషన్ రూల్స్ 2025కు కేబినెట్ చర్చ జరిగింది. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా(మావోయిస్టు) దాని అనుబంధ సంస్థలు, రివల్యూషనరీ డెమోక్రటిక్ ఫ్రంట్‌లపై మరో ఏడాదిపాటు నిషేధం పొడిగిస్తూ మంత్రిమండలి ఓ నిర్ణయం తీసుకుంది. 22 ఎపి టూరిజం డెవలప్‌మెంట్ హోటళ్లు, ఆరు క్లస్టర్ల పరిధిలోని రిసార్టుల ఆపరేషన్లకు సంబంధించి ఏజెన్సీల ఎంపికకు వీసీ అండ్ ఎండీకి అనుమతులు మంజూరు చేస్తూ మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. తిరుపతి రూరల్ మండలం పేరూరులో 25 ఎకరాల భూమికి బదులుగా గతంలో ఒబెరాయ్ హోటళ్ల గ్రూపు నిర్మాణానికి ఇచ్చిన టిటిడి ల్యాండ్ బదిలీని రద్దు చేస్తూ కేబినెట్ చర్చించింది. ఎస్‌బిఐ, యూబీఐ బ్యాంకులకు రూ.900 కోట్లు గ్యారెంటీని పవర్ సెక్టార్‌కు ఇస్తూ తీసుకున్న నిర్ణయానికి మంత్రిమండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని చేనేత కార్మికులకు ప్రభుత్వం పలు రాయితీలను ప్రకటించడం జరిగింది. చేనేత మరియు జౌళి రంగాన్ని పటిష్ట పర్చి తద్వారా చేతి మగ్గాలకు నెలకు రెండు వందలు మరియు పవర్ లూంకు ఐదు వందల యూనిట్ల ఉచిత విద్యుత్తు,జిఎస్టీపై ఐదు శాతం రాయితీ మరియు చేనేత సహకార పరపతి సంఘాలకు త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటుకై చేనేత మరియు జౌళి శాఖ చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

తదుపరి, నేతన్నలందరిలో పొదుపు అలవాటు పెంచేందుకు "త్రిఫ్ట్ ఫండ్" పథకం ద్వారా వారి వేతనాలలో 8, మరో 8 ప్రభుత్వంకలిపి మొత్తం 16 ఫండ్ వేయబడుతుంది. గత కొన్ని సంవత్సరాలుగా బడ్జెట్ లో వెసులుబాటు లేక తగిన నిధులు విడుదల కాలేదు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం 202526 సంవత్సరం బడ్జెట్‌లో రూ.5కోట్లు కేటాయించింది. ఇంకా 2017 నుండి 2025 వరకు పెండింగ్‌లో ఉన్న రూ.17.17కోట్ల బకాయిలను విడుదల చేస్తే, నేతన్నల ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది. ఈ మొత్తం పథకాల అమలుకు ప్రభుత్వం రూ.648.59 కోట్లు కేటాయించింది. ఇందులో విద్యుత్తు మాఫీ, జీఎస్టీ రీయింబర్స్‌మెంట్, త్రిఫ్ట్ ఫండ్, నేటన్న నేస్తం, వంటి పథకాలు ఉన్నాయి.

గత విధానం ప్రకారం 3 సంవత్సరాల లైసెన్స్ వ్యవధి (2022- 25) ఉన్న ప్రస్తుత బార్ విధానం వేలం పద్ధతిపై ఆధారపడి ఉంది మరియు 840 బార్‌లు వేలం వేయబడ్డాయి. ఆ పాలసీ గడువు ఈ నెలాఖరకు ముగుస్తుంది. ఈ పాలసీ ప్రకారం బార్లు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడిన పరిస్థితుల్లో నూతన బార్ పాలసీని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రక్కరాష్ట్రాల్లోని బార్ పాలసీని పరిశీలించి ఈ నూతన పాలసీని రూపొందించడం జరిగింది. లాటరీ ద్వారా బార్‌లను కేటాయించడం, కనీసం నాలుగు ధరఖాస్తులు వస్తేనే ఈ విదానాన్ని అనుసరించడం జరుగుంది. బిజినెస్ అవర్స్ ను కూడా ఉదయం 10.00 గంటల నుండి రాత్రి 11.00 గంటల వరకు అనుమతించడం జరిగింది. మొత్తం 840 బార్లలో 10 శాతం బార్ లను కల్లుగీత కార్మికుల సంక్షేమార్థం 50 శాతం ఫీజుతో రిజర్వు చేయడం జరిగింది. ఈ లైసెన్సు 1సెప్టెంబరు.2025 నుండి ఆగస్టు 2028 వరకు అమల్లో ఉంటుంది. బార్ల బిజినెస్ అవర్సు ఉదయం 10.00 నుండి రాత్రి 11.00 వరకూ అనుమతించింది.

# పులివెందులలో హోరాహోరీ

>> దించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున అనిల్ కుమార్ రెడ్డిని బరిలో దించగా ఇండిపెండెంట్ లో కలిసి మొత్తం 11 మంది ఎన్నికల బరిలో నిలిచారు. ఈ చిన్న ఎన్నికైన పులివెందుల జడ్పీటీసీ స్థానం వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి సొంత ఇలాఖకావడంతో మళ్లీ తిరిగి వైఎస్సార్సీ దక్కించుకోవాలని వారు ప్రయత్నిస్తుండగా ఎలాగైనా ఈ సారి టిడిపి పాగా వేసి సత్తా చాటాలని ప్రయత్నిస్తోంది. ఇరు పార్టీలు పోటాపోటీగా ప్రచార కార్యక్రమాలను ఎత్తుకు పైఎత్తులను ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నాయి. ఇప్పటికే వైఎస్సార్సీ నుంచి ప్రతి గ్రామంలో కూడా టిడిపి వైపు చేర్చుకోవడంలో తెదేపా నాయకులు ప్రయత్నిస్తుంటే పట్టు విడవకుండా తమ సత్తాను నిలుపుకోవాలని వైకాపా ప్రయత్నిస్తోంది.

ఒంటిమిట్ట మండలంలో జడ్పీటీసీ స్థానంలో గత 30 ఏళ్లుగా కాంగ్రెస్, వైఎస్సార్సీ అభ్యర్థుల గెలుపుతున్నారు. 1995లో చివరగా జెడ్పిటిసిగా నరసింహులు గెలుపొందారు. ఆ తర్వాత ఇప్పటివరకు టిడిపి అభ్యర్థులు గెలవలేదు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఓట్ బ్యాంకు బలంగా ఉండడంతో పాటు ఎస్సీ సామాజిక వర్గం కూడా ఆ పార్టీకి వెన్ను దన్నుగా ఉంటూ వచ్చింది. అయితే ఓట్ బ్యాంక్ పరంగా గెలుపొందినా భారీ ఆధిక్యతలు పెద్దగా నమోదు కాలేదు. మొదటిసారిగా రెడ్డి సామాజిక వర్గ అభ్యర్థులే అటు వైసిపి టిడిపి తరఫున పోటీ చేస్తున్నడంతో రసవత్తరంగా మారింది. మరోవైపు టిడిపికి బలిజ, చేనేత కార్మికులు, బీసీలు అండగానిలుస్తున్నారు. 13 గ్రామ పంచాయతీలు,24,606 ఓట్లు ఉన్న ఈ మండలంలో ఈ దఫా వైఎస్సార్సీ అభ్యర్థిగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఇరగం రెడ్డి వెంకటసుబ్బారెడ్డి, మంటపంపల్లె గ్రామపంచాయతీ నుండి పోటీలో నిలిచిన టిడిపి అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి ఒకే సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులు కావడం ఈ దఫా ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సామాజికములు చీలికను బట్టి అభ్యర్థుల విజయవకాశాలు ఆధారపడి ఉన్నాయి. వైసీపీ పార్టీ అభ్యర్థి మొదట ఖరారు కావడంతో ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఆకేపాటి అమర్ రెడ్డి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఆయనతోపాటు రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, మాజీ ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి, రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ,మాజీ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొండూరు అజయ్ కుమార్ రెడ్డిలు ముమ్మరంగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. మరోవైపు రాష్ట్రమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం రెండు పంచాయతీల్లో ప్రచారం నిర్వహించారు.మంత్రి రాకతో పార్టీలో జోష్ పెరిగింది. ఈయనతోపాటు ఆ ప్రాంతానికి చెందిన టిటిపి నాయకులు గెలుపు కోసం శ్రమిస్తున్నారు. నేటి నుంచి రాష్ట్ర మంత్రులు జనార్దన్ రెడ్డి, సవిత కూడా ప్రచారంలోకి దిగనున్నారు. ప్రస్తుతం జగన్మోహన్ రాజు,డీసీఎంఎస్ చైర్మన్ జయ ప్రకాష్, పార్టీ పరిశీలకుడు చిట్టిబాబు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాసరాజు ప్రచారం నిర్వహిస్తున్నారు. కూటమి అభ్యర్థి తరఫున బిజెపి జనసేన, టిడిపి ,నేతలకు పంచాయతీల వారీగా బాధ్యతలు అప్పగించి మండలంలో మోహరించనున్నారు. అధికారంలో ఉన్న నేపథ్యంలో ఆ పార్టీకి ఒంటిమిట్టలో గెలుపు ప్రతిష్టగా మారింది. మరోవైపు పట్టు కోసం వైసిపి సర్వశక్తులు ఒడ్డి పనిచేస్తోంది. ఈ నేపథ్యంలో జడ్పిటిసి ఎన్నికలు హోరాహోరీగా మారాయి.

## వారం - వర్జ్యం

07-08-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
త్రయోదశి మ.2.24
పూర్వాషాఢ మ.1.57
వర్జ్యం : రా.10.06-11.44
దు.ఉ.10.06-10.57, 2) మ.3.13-4.04
శుభసమయం:ఉ.6.30-7.15
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. కుటుంబ సభ్యులతో కలిసి విహారయాత్రలు చేస్తారు.

**వృషభం:** పేరు ప్రఖ్యాతులకోసం విశేషంగా శ్రమిస్తారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుంటుంది.

**మిథునం:** కొత్త వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. భూవివాదాలు పరిష్కారమవుతాయి.

**కర్కాటకం :** మానసిక వత్తిడులనుండి బయటపడతారు. గృహనిర్మాణాలకు శ్రీకారంచుడతారు.

**సింహం:** నూతన పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. నూతన కార్యక్రమాలకు ప్రారంభిస్తారు.

**కన్య :** పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధిచెందుతాయి.

**తుల :** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**వృశ్చికం:** నూతన ప్రయత్నాలలో పురోగతి సాధిస్తారు. కష్టానికి ఫలితం దక్కుతుంది.

**ధనుస్సు:** పట్టుదలతో ఎంతటి కార్యాన్నైనా సాధిస్తారు. అప్రయత్నంగా అవకాశాలు పొందుతారు.

**మకరం:** ఉద్యోగ, విద్యావకాశాలు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి కొద్దిపాటి ఒడిదుడుకులుగా ఉంటుంది.

**కుంభం:** కుటుంబసభ్యుల సహాయం అందుకుంటారు. నూతన పెట్టుబడులకు అనుకూల కాలం.

**మీనం :** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలుచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నేతన్నల బతుకుల్లో కొత్త వెలుగులు

>> లక్షల మందికి ఉపాధి కల్పించాలని ఉద్దేశంగా పెట్టుకుంది. 11వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం, చేనేత వస్త్రాలపై అయిదు శాతం మేర జీఎస్టీ మినహాయింపు, త్రిఫ్ట్ నిధులు మంజూరు పథకాలకు సిఎం చంద్రబాబునాయుడు శ్రీకారం చుడుతున్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక వ్యాపారవేత్తను తయారు చేయాలన్న లక్ష్యంలో భాగంగా నేతన్నలను వ్యాపారులుగా తీర్చిదిద్దే కార్యక్రమానికి సిఎం చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారు.

**నేతన్నకు 50 యేళ్లకే రూ.4 వేల పెన్షన్**

2024లో సిఎం చంద్రబాబు నేతృత్వంలో ఏర్పడిన ఎన్డీయే ప్రభుత్వం కూడా చేనేతలకు మరోసారి అండగా నిలిచింది. 50 యేళ్లు నిండిన నేతన్నలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేస్తున్నారు. 92,724 మంది నేతన్నలకు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెన్షన్ మొత్తం పెంచారు. ఈ ఏడాది జూన్ వరకూ రూ.545.50 కోట్లు నేతన్నల పెన్షన్ల కోసం చంద్రబాబు ప్రభుత్వం వెచ్చించింది.

**ముద్ర రుణాలు, నూలు సబ్సిడీ అందజేత**

క్యాష్ క్రెడిట్ కార్డులతో సహకార సంఘాల బలోపేతానికి బ్యాంకు రుణాలు అందజేస్తోంది. గతేడాది 116 చేనేత సహకార సంఘాలకు రూ.40.87 కోట్లను జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల ద్వారా అందజేసింది. ఈ ఏడాది 110 సంఘాలకు రూ.37.75 కోట్లు రుణమివ్వడానికి నిర్ణయించింది. ప్రధాన మంత్రి చేనేత ముద్ర యోజన పథకం(ముద్ర) కింద నేతన్నలకు గతేడాది వర్కింగ్ కాపిటల్ నిమిత్తం రూ.33.25 కోట్లు అందించింది. 3,367 నేతన్నలకు రూ.50 వేల నుంచి రూ.2 లక్షల రుణ సదుపాయం కల్పించింది. ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో జూన్ వరకు 294 మందికి రూ.2.57 కోట్లు మంజూరు చేసింది. ముడి పదార్థాల సరఫరా పథకం నూలు కొనుగోలుపై కూటమి ప్రభుత్వం 15 శాతం సబ్సిడీ అందజేస్తోంది. సహకార సంఘాలకు, వ్యక్తిగతంగా పలువురు నేతన్నలకు రూ.164.24 కోట్ల విలువైన నూలును 15 శాతం సబ్సిడీపై ఇవ్వగా, దీనివల్ల లబ్ధిదారులకు రూ.24.63 కోట్ల మేర లబ్ధి కలిగింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 135 మంది స్వయం సహాయక సంఘాల్లో ఉన్న చేనేత మహిళలకు రూ.13.50 లక్షల విలువైన నూలును ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున కూటమి ప్రభుత్వం అందజేసింది.

**నేడు 3 పథకాలకు సిఎం చంద్రబాబు శ్రీకారం..**

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ, సిఎం చంద్రబాబునాయుడు చేనేత కార్మికులకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇచ్చే పథకానికి గురువారం శ్రీకారం చుడుతున్నారు. చేనేత దుస్తులపైనా 5 శాతం జిఎస్టీ మినహాయింపు పథకాన్ని కూడా ప్రారంభిస్తున్నారు. చేనేతలకు రూ.5 మేర త్రిఫ్ట్ నిధులు మంజూరు చేస్తున్నారు. ఉచిత విద్యుత్ కోసం ఏడాదికి రూ.190 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తోంది. జీఎస్టీ మినహాయింపునకు ఏడాదికి రూ.15 కోట్లను నేతన్నలకు చెల్లించాలని నిర్ణయించింది. ఉచిత విద్యుత్ పథకంతో మగ్గాలపై నేసే నేతన్నలకు నెలకు1,233ల చొప్పున్న ఏడాదికి రూ.14,956లు, మర మగ్గాలపై ఆధారపడిన వారికి నెలకు రూ. 2,717ల చొప్పున్న 32,604ల మేర లబ్ధి కలగనుంది. చేనేత కుటుంబాలకు త్వరలో ఆరోగ్య బీమా పథకం వర్తింపజేయడానికి ప్రణాళికలు రూపొందించింది. త్వరలో చేనేత సహకార సంఘాల ఎన్నికలు కూడా నిర్వహించడానికి ఏర్పాట్లు చేపట్టింది.

# మరో 4 రోజులు వర్ష సూచన

>> భారీ వర్షాలు కురిసాయి.మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలకు అవకాశం ఉందని వివరించారు. వైఎస్సార్ కడప, చిత్తూరు, ఎన్టీఆర్, పల్నాడు, అనకాపల్లి, తిరుపతి, ప్రకాశం, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, కాకినాడ, కృష్ణా తదితర జిల్లాల్లో వర్షాలు కురిశాయి. అందుబాటులోకి వచ్చి సమాచారాన్ని అనుసరించి నేటి ఉదయం వర్షపాతాల రికార్డును అనుసరించి గోరంట్లలో అత్యధికంగా 51.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. చిలమత్తూరులో 38, అనంతపురం అర్బన్‌లో 37, బుక్కరాయ సముద్రంలో 36, పరిగిలో 35, కంబదూరులో 32, తలుపులలో 31, నంబులపూలకుంటలో 30, వజ్రకరూరులో 24, ఆత్మకూరులో 21, విడపనకల్లు 18, నల్లచెరువు 18 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. తనకల్లు, విడపనకల్లులో 18 మిల్లీమీటర్ల చొప్పున, బ్రహ్మసముద్రం 16, పెనుకొండ 14, కళ్యాణదుర్గం 13, మడకశిర 12, ముదిగుబ్బ 25, అనంతపురం గ్రామీణం 13, యల్లనూరు 12, సోమందేపల్లి 10, ఉరవకొండ 9 మిల్లీమీటర్ల వర్షం కురిసిందని రేకులకుంట వ్యవసాయ పరిశోధన కేంద్రం వాతావరణ శాఖ ప్రధాన డాక్టర్ నారాయణస్వామి తెలిపారు. ఆగస్టు 11 తర్వాత నైరుతి రుతుపవనాలు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ సహా కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ప్రపంచ వాతావరణ కేంద్రం అంచనా వేస్తోంది.ఉత్తర తమిళనాడుకు నైరుతి దిశగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావం కారణంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో గత రెండు రోజులుగా వానలు దంచికొడుతున్నాయి.



## దెబ్బకొట్టినోడికి నొప్పి తెలిసేలా చేసేందుకే 'యాప్' : మాజీ సిఎం వైఎస్ జగన్

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఒక మనిషిని జైల్లో పెట్టడమంటే ఆ వ్యక్తి పరువు,ప్రతిష్టలతో ఆడుకోవడమేనని వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి జగన్ అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం తీవ్ర అరాచకాలను చేస్తోందన్నారు. ప్రభుత్వ వ్యతిరేక స్వరం వినిపించే వారిపైనా దొంగ సాక్ష్యాలు సృష్టించి కేసులు పెడుతున్నారు. జైలుకు పంపి వారి పరువు తీస్తున్నార. ఒక కేసులో బెయిలు వచ్చి బయటకొచ్చేలోపే మరో కేసు పెట్టి,వారిని జైల్లోనే ఉంచేస్తున్నారు 14 నెలల చంద్రబాబు పాలన చూస్తే కలియుగమంటే ఇదే కదా అనిపిస్తోంది. ఎక్కడా న్యాయం,ధర్మం లేదు'అని విమర్శించారు..'పార్టీ కోసం ఎవరెవరు పనిచేస్తున్నారో పక్కాగా డేటాబేస్ తయారు చేస్తున్నాం. అధికారంలోకి రాగానే దాని ఆధారంగానే వారికి గుర్తింపునిస్తాం. యూనిఫాం, అధికారం ఉందని అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న వారి డేటాబేస్‌నూ సిద్ధం చేస్తున్నాం. ఇందు కోసం లాయర్ల పర్యవేక్షణలో సిద్ధం చేసిన 'యాప్'ను త్వరలో ఆవిష్కరించ బోతున్నాం. ఏ కార్యకర్తయినా వారిని ఇబ్బంది పెట్టిన అధికారి పేరు, హోదాలను యాప్‌లో అప్‌లోడ్ చేస్తే అది మా దగ్గర డిజిటల్ లైబ్రరీకి చేరుతుంది. దెబ్బతగిలనోడి భాధ,ఆ దెబ్బ కొట్టినోడికి తెలిసేలా చేసేందుకే ఈ యాప్. అధికారంలోకొచ్చాక ఈ డిజిటల్ లైబ్రరీని తెరిచి, అందులో ఉన్న డేటా ప్రకారం కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన ప్రతి ఒక్కరినీ జైలుకు పంపిస్తాం'అని అన్నారు. అమరావతి నిర్మాణం పేరుతో దోచేస్తున్నారని ఆరోపించారు.

# రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకున్న సిక్కిం సిఎం

### ఏర్పాట్లు పర్యవేక్షించిన ఇఒ



సిక్కిం ముఖ్యమంత్రికి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందిస్తున్న ఇఒ బాపిరెడ్డి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలను సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమంగ్ కుటుంబ సభ్యులతో జరిపించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో ఇఒ డి.బాపిరెడ్డి స్వాగతం చెప్పారు. ఏర్పాట్లును ఎఇఒ మోహన్,టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామిలు పర్యవేక్షించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహి మాన్విత రాహుకేతుదోష నివారణ పూజలకు దేశ,విదేశాల నుంచి భక్తులు వస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమంగ్ కుటుంబసభ్యులతో రాగా వారికి దక్షిణ గోపురం వద్ద ఇఒ టి.బాపిరెడ్డి వేదపండితుల వేదమంత్రాలతో మేళ తాళాలతో స్వాగతం పలికారు. సిఎం ఆలయానికి రాగా ఇక్కడ నిర్వహించే రాహుకేతు దోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. ఇఒ బాపిరెడ్డి వెంటనే ఆలయంలోని సహస్రలింగేశ్వ రాలయం వద్ద ప్రత్యేక పూజా టిక్కెట్లు కొనుగోలు చేసి ఏర్పాటు చేసారు. వేద పండితులు వేద మంత్రాలతో పూజలు జరిపించారు. తరువాత స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వారికి గురుదక్షిణా మూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.

# సిపిఐ, అనుబంధ విద్యార్థి, యువజన, కార్మిక సంఘాలపై నిషేధం మరో ఏడాది పొడిగింపు : మంత్రి కొలుసు పార్థసారధి

### - జర్నలిస్టుల అక్రెడిటేషన్ మంజూరుకు కొత్త నిబంధనలు



**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:**కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) ఫ్రంట్ సంస్థలు, రాడికల్ యూత్ లీగ్ .రైతు కూలీ సంఘం గ్రామీణ పేదల సంఘం రాడికల్ స్టూడెంట్స్ యూనియన్. సింగరేణి కార్మిక సమాఖ్య.విప్లవ కార్మిక సమాఖ్య ,ఆల్ ఇండియా రివల్యూషనరీ స్టూడెంట్స్ ఫెడరేషన్, రివల్యూషనరీ డెమోక్రటిక్ ఫ్రంట్ నిషేధాన్ని పొడిగించినట్లు ఏపీ సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. సచివాలయంలోని సమాచార కేంద్రంలో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ పబ్లిక్ సెక్యూరిటీ యాక్ట్, 1992, (చట్టం నం. 21 ఆఫ్ 1992) సెక్షన్ 3 మరియు దాని ఉపక్లాజుల ప్రకారం చట్టవిరుద్ధ సంఘాలుగా ప్రకటించడంపై నిషేధాన్ని మరో సంవత్సరం పాటు పొడిగించేందుకు సాధారణ పరిపాలన శాఖ చేసిన ప్రతిపాదనకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నిషేధం అమలులో ఉన్నప్పటికీ, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) ఆంధ్రప్రదేశ్‌లో తమకు అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తోంది. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) పోలీస్ ఇన్ఫార్మర్లు అని పేరుతో పౌరులను లక్ష్యంగా చేసుకోవడం, ముఖ్యంగా అల్లూరి సీతారా మరాజు జిల్లా లలో ప్రభుత్వ ఆస్తు లను దెబ్బతీయ డంతో పాటు తెలంగాణ, ఒడిశా మరియు ఛత్తీస్‌గఢ్ పొరుగు రాష్ట్రాల నుండి వచ్చిన వారి కేడర్‌లతో కలిసి వినాశకార కార్యకలాపాలను కొనసాగి స్తోంది. 2024 ఆగస్టు నుండి ఇప్పటి వరకు నిషేధ కాలంలో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) 9 నేరాలు చేసిందని తెలిపారు. పుట్టపర్తి, మొవ్వ, గన్నవరం, గాజువాక మరియు తిరుపతి తదితర ఐదు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టులను రెగ్యులర్ ప్రాతిపదికన మంజూరు చేయడానికి చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు.ప్రస్తుత ఏపీ మీడియా అక్రిడిటేషన్ నిబంధనలు, 2023లో జారీ చేసిన జీవోను రద్దు పరిచి రద్దుపరచి, దాని స్థానంలో కొత్తగా రూపొందించిన "కాంప్రహెన్సివ్ ఏపీ మీడియా అక్రిడిటేషన్ రూల్స్, 2025" ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. కొత్త సమగ్ర,సమీకృత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ రూల్స్, 2025కు కేబినెట్ ఆమోదం కోరుతూ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. తద్వారా, రాష్ట్ర హెడ్ క్వార్టర్స్, పబ్లిషింగ్ సెంటర్లు, ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో మీడియా ప్రతినిధులకు అక్రిడిటేషన్ మంజూరు చేయడం కోసం ఉన్న ఆంధ్రప్రదేశ్ మీడియా అక్రిడిటేషన్ రూల్స్, 2023, జీవో 38ద్వారా జారీ చేసిన ఉత్తర్వుల స్థానంలో క్రొత్తగా రూపొందించిన ఆంధ్రప్రదేశ్ మీడియా అక్రిడిటేషన్ రూల్స్, 2025 అమలులోకి రానుంది.

## ప్రతి ఎకరాకు సాగు నీరందేలా రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకోవాలి :మంత్రి నిమ్మల

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా ఈస్టర్న్ డెల్టా చివరన ఉన్న ప్రతి ఏకరాకు సాగు నీరందేలా రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ ను జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు ప్రకాశం బ్యారేజ్ నుండి 10,400 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నా దిగువన ఉన్న రైతులకు సాగు నీరు అందడం లేదని, దీనిపై గత 20 రోజులుగా అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కృష్ణాజిల్లాలోని పెడన, గుడివాడ నియోజక వర్గాల్లో పర్యటించిన మంత్రి వడ్లమన్నాడు డ్రైన్, గుడ్లవల్లేరు లాకులను స్వయంగా పరిశీలించి రైతుల సాగునీటి కష్టాలు అడిగి తెలుసుకున్నారు. ఇరిగేషన్ శాఖలోని సిఈ స్థాయి నుండి కింది స్థాయి ఉద్యోగులు అందరరూ కెనాల్స్ పై తిరుగుతూ రైతులకు సాగు నీరు అందేలా పర్యవేక్షించాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. ఒక ఏడాది వరదలు వస్తే, రెండు మూడు సంవత్సరాలకు సరిపడేలా వాటర్ మేనేజ్ మెంట్ ద్వారా నీటి నిల్వలు చేయాలని చంద్రబాబు ఆదేశించారని తెలిపారు. నాడు రూ.1350 కోట్లతో చంద్రబాబు పట్టిసీమ నిర్మిస్తే, పట్టిసీమ కాదు అది ఒట్టిసీమ అని జగన్ అసెంబ్లీలో ఎద్దేవా చేశాడని, అదే పట్టిసీమ ద్వారా కృష్ణాడెల్టాకు గోదావరి జలాలు తీసుకొచ్చి 50వేల కోట్ల ఆదాయం సృష్టించామని స్పష్టం చేశారు. గత 5ఏళ్ళ వైసిపి పాలనలో నిర్వీర్యమైన సాగు నీటి సంఘాలకు చంద్రబాబు పునరుజ్జీవం పోయడంతో ఇరిగేషన్ వ్యవస్థ బాగుపడింది అని తెలిపారు. వైసిపి పాలనలో కాలువల్లో పూడిక తీత, డీసిల్టింగ్ పనులు చేయలేదని, ఈపనులకు 5ఏళ్ళలో 100 కోట్లు కూడా కేటాయించలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అత్యవసర పనుల కింద రూ.700 కోట్లు కేటాయించి కాలువల్లో పూడిక తీత వంటి పనులను సాగు నీటి సంఘాల సహాకారంతో పూర్తి చేయగలిగామని అన్నారు.గత ప్రభుత్వం శ్రీశైలం ప్లంజ్ పూల్ ప్రమాదం లో ఉంటే గత 5ఏళ్లలో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, శ్రీశైలం ప్లంజ్ పూల్, ధవళేశ్వరం గేట్ల మారమ్మతులకు రూ.350 కోట్లు కేటాయించామని తెలిపారు మంత్రి నిమ్మల.జగన్ వ్యవహార శైలి చూస్తుంటే రానున్న రోజుల్లో ఇప్పుడొచ్చిన సీట్లు కూడా రావని, అందుకే విద్రోహ చర్యలకు పాల్పడుతూ తన కార్యకర్తలను రెచ్చగొడుతున్నాడని పేర్కొన్నారు.

## ట్రాలీ ఆటో బోల్తా - 22 మందికి గాయాలు



క్షతగాత్రుల్ని వైద్యశాలకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

**మాజీ మంత్రి బుగ్గన కుమారుని పెళ్లి వేడుకలకు వెళ్లి వస్తుండగా దుర్ఘటన**

**వెల్దుర్తి వద్ద ఆటో టైరు పేలడంతో ప్రమాదం**

**వెల్దుర్తి,ఆగస్టు6,ప్రభాతవార్త :** రాష్ట్ర మాజీ ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి కుమారుని వివాహ వేడుకలకై నంద్యాల జిల్లా బెతేంచర్ల మండలం యంబాయి రుద్రవరం గ్రామానికి చెందిన ప్రజలు డోన్ పట్టణ శివారులో జాతీయరహాదారి ప్రక్కన దత్తాత్రేయ ఆలయ సమీపంలో బుధవారం జరిగిన వివాహ వేడుకలకు హాజరయ్యారు.వివాహ వేడుకల అనంతరం వారు ట్రాలీ ఆటోలో వెల్దుర్తి, రామళ్లకోట మీదుగా వారి స్వగ్రామమైన రుద్రవరానికి వెళ్లేందుకు బయలుదేరారు.అయితే వారు ప్రయాణిస్తున్న ఆటో కర్నూలు జిల్లా వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో వెల్దుర్తి పట్టణ సమీపంలోని రైల్వే గేట్ వద్దకు రాగానే జాతీయరహాదారిపై ఆ ఆటో టైరు పేలి పోవడంతో అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో ఆ ఆటోలో ప్రయాణిస్తున్న వారు ఒకరిపై ఒకరు ఆటో కింద కొందరు రోడ్డుపై కొందరు కిందపడ్డారు.దాదాపు 26 మందికి గాయాలు అయినట్లు తెలిసింది.ఇదే దారిలో వెళ్తున్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి తమ వాహనాన్ని ఆపి క్షతగాత్రుల వద్దకు చేరుకొని పరిస్థితిని తెలుసుకున్నారు.ఆమె 108 అంబు లెన్స్‌కు ఫోన్ ద్వార రోడ్డు ప్రమాద సమాచారం ఇచ్చి తీవ్రగాయాలపాలైన వారిని వెల్దుర్తి వైద్యశాలకు తరలించేలా చర్యలు తీసుకున్నారు.మిగతా వారందరు వెల్దుర్తి సిహెచ్‌సి వైద్యశాలకు చేరుకున్నారు.వీరికి వైద్యుల పర్యవేక్షణలో వైద్యసిబ్బంది చికిత్స చేశారు.అనంతరం వీరిలో తీవ్రగాయాపాలైన బాలరాజు (నడుమునొప్పి),చంద్రశేఖర్(తలకు) గాయం కాగా వీరితో పాటు మరో నలుగురు నాగేశ్వరరావు,గోవిందు,పుల్లయ్య,దిలీప్‌లను చికిత్సకై ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## రాష్ట్రవ్యాప్తంగా పలువురు మున్సిపల్ కమిషనర్ల బదిలీలు, నియామకాలు

**విజయవాడ,ఆగస్టు 6,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పలువురు మున్సిపల్ కమిషనర్లను బదిలీలు, నియామకాలు చేపట్టింది. మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్ గా ఎస్.రవీంద్ర బాబును నియమించింది.వెయిటింగ్‌లో ఉన్న పలువురు అధికారులను కమిషనర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాయచోటి మున్సిపల్ కమిషనర్ ఎన్. వాసు బాబును నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్ టీపీఆర్వోగా నియమించింది. రాయచోటి మున్సిపల్ కమిషనర్ గా జి. రవి, శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ గా పి. భవానీ ప్రసాద్, శ్రీకాకుళం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ సెక్రటరీ గా ఎల్ . సురేష్ లను నియమించింది.

## కేంద్రం నుంచి వచ్చిన ఆర్థిక సంఘం నిధులు పంచాయతీలకు విడుదల చేయండి

### డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కు సిపిఐ(ఎం) కార్యదర్శి శ్రీనివాసరావు బహిరంగ లేఖ



**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:**కేంద్రం నుంచి వచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1,121 కోట్లు వెంటనే పంచాయతీలకు విడుదల చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సర్పంచుల వేతనాలు పెంచాలని, గ్రామ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి బుధవారం ఏపీ సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు లేఖ రాశారు. రాజ్యాంగం ప్రసాదించిన మూడు దొంతరల అధికార వ్యవస్థలో దిగువనున్న స్థానిక సంస్థలకు నిధులు, విధులు బదలాయించడంలో ఇప్పటికీ లోపాలు కొనసాగుతున్నాయి. రోజురోజుకి కేంద్రీకరణ బలపడుతోంది. అభివృద్ధిలో స్థానిక సంస్థలైన పంచాయితీలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. కాని కొంత కాలంగా రాష్ట్ర ప్రభుత్వ కేంద్రీకృత విధానాల వలన పంచాయతీల్లో అభివృద్ధి పడకేసింది. రాష్ట్రంలో సర్పంచులు పార్టీయేతర ప్రాతిపదికపై ఎన్నికై 4సంవత్సరాలు దాటుతోంది. ఎన్నో ఆశలతో గ్రామాల్లో అభివృద్ధి చేద్దామనే ఉత్సాహంతో ఎన్నికైన సర్పంచులు నిధుల్లేక, ప్రభుత్వ ప్రోత్సాహం లేక అభివృద్ధి కార్యక్రమాలు నత్తనడకన నడుస్తున్నాయి. రాష్ట్రంలో ఎస్.సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ వర్గాలకు చెందిన సర్పంచులు 50 శాతం పైగా ఉన్నారు. వారందరూ అప్పులు తెచ్చి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయిస్తే, వాటికి చెందిన బిల్లులు కూడా గత ప్రభుత్వం విడుదల చేయలేదు. పంచాయితీలకు ఇవ్వవలసిన ఆర్థిక సంఘం నిధులు ఇవ్వలేదు. అలాగే కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను విద్యుత్ బకాయిల పేరుతో దారిమళ్ళించారు అని వి.శ్రీనివాసరావు లేఖలో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మొదట విడత నిధులు విడుదల చేసినా, గత 6 నెలలుగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15 ఆర్థిక సంఘం రెండవ విడత నిధులు రూ.1121 కోట్లు విడుదల చేయకపోవడంతో వారు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వాటి కోసం చాలా కాలంగా ఆందోళన చేస్తున్నారు. అయినా ఇప్పటికీ పరిష్కారం కాలేదు. ఈ సమస్యల పరిష్కారానికి పంచాయతీ శాఖ బాధ్యతలు చూస్తున్న పవన్ కళ్యాణ్ శ్రద్ధ చూపాలని వి. శ్రీనివాసరావు లేఖలో కోరారు. ఈ క్రింది చర్యలు తీసుకొని స్థానిక సంస్థలను, గ్రామ స్వపరిపాలనను ప్రోత్సాహించాలని వి. శ్రీనివాసరావు పవన్ కళ్యాణ్ ని కోరారు. కేంద్ర ప్రభుత్వం నుండి 6 నెలల క్రితం విడుదలైన 15వ ఆర్థిక సంఘం నిధులు గ్రామ పంచాయితీల ఖాతాలకు వెంటనే విడుదల చేయాలన్నారు.

## జిఎస్టీ వసూళ్లపై టిడిపి తప్పుడు ప్రచారాలు

### - మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్



**విజయవాడ.,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** వైయస్సార్ సీపీ పాలనలో జీఎస్టీ ఆదాయం పై టీడీపీ కుట్రపూరితంగా లేనిపోని అనుమానాలు, అపోహలు సృష్టిస్తోందని వైయస్సార్ సీపీ సీనియర్ నేత, మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఆరోపించారు.2025 జూలై జీఎస్టీ ఆదాయం వృద్ధిపై టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు.వైయస్సార్ సీపీ కార్యాలయం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసారు.తమ ప్రభుత్వ పాలనలో ఆర్థిక రంగంలో అద్భుత విజయాలు సాధించాం. కూటమి ప్రభుత్వం నాటి గణాంకాలను తప్పుగా అన్వయిస్తూ..విధ్వంసం జరిగిందంటూ దుష్ప్రచారాలు చేస్తోంది. కూటమి సర్కారు అసమర్థత, లోపభూయిష్ట విధానాల వల్లే 2024 జూలైలోను, ఆ తర్వాత మాసాల్లో సైతం జీఎస్టీ ఆదాయం వృద్ధి పడిపోతూ వచ్చింది. 2025 జూలైలో జీఎస్టీ ఆదాయంలో 14 శాతం వృద్ధి అన్నది కూటమి సర్కారు పాలనలో ఆర్థిక ప్రగతి మెరుగుపడటం వల్లనో.. వారు ఉత్తమ, మెరుగైన విధానాలు అమలు చేయడం వల్లనో వచ్చింది కాదు.జూలై 2024లో జీఎస్టీ వసూళ్ల దారుణంగా పడిపోయాయి..ఆ నెలతో పోల్చడం వల్ల 2025 జీఎస్టీ ఆదాయం వృద్ధి చెందినట్లు కనిపిస్తోంది. కూటమి సర్కారు సరైన దిశ లేకుండా..లోపభూయిష్టమైన ఆర్థిక విధానాలు అవలంబించడం వల్ల గత ఏడాది జీఎస్టీ వసూళ్ల దారుణంగా పడిపోయాయి. 2023 జూలై నికర జీఎస్టీ ఆదాయంతో జూలై 2025 జీఎస్టీ ఆదాయాన్ని పోల్చి చూస్తే.. (రెండేళ్ల కాలంలో) కేవలం 6.3 శాతమే వృద్ధి మాత్రమే న మో దైంది. 2023 జూలై నికర జీఎస్టీ వసూళ్ల రూ. 2,755 కోట్లు కాగా, జూలై 2025 జీఎస్టీ వసూళ్ల రూ.2,930 కోట్లు. అంటే ఏడాదికి సగటున 3.13 శాతం వృద్ధి మాత్రమే నమోదైంది. అదేవిధంగా, స్థూల జీఎస్టీ ఆదాయం వృద్ధి కేవలం 2.88 శాతం మాత్రమే. చాలా తక్కువ వృద్ధి నమోదైంది.

### ఎంబీబీఎస్ మొదటి విడత కౌన్సిలింగ్ రిజిస్ట్రేషన్ గడువు పొడిగింపు

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఎంబీబీఎస్ ఆల్‌ఇండియా కోటా మొదటి విడత కౌన్సిలింగ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ గడువును మెడికల్ కౌన్సిలింగ్ కమిటీ (ఎంసీసీ) పొడిగించింది. మొదటి రౌండ్‌కు సంబంధించి ఆగస్టు 6వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు రిజిష్టరు చేసుకోవచ్చు. రుసుం లేకుండా 6 గంటల్లోగా చెల్లింఆలి. ఐచ్ఛికాలు 7వ తేదీ ఉదయం 8 గంటల్లోగా పెట్టుకోవాలి. సీట్ల కేటాయింపు వివరాలు 9న విడుదల చేస్తారు. సీట్లు వచ్చిన విద్యార్థులు ఆయా కళాశాలల్లో 9 నుంచి 18వ తేదీ లోగా చేరవచ్చు.విజయవాడ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో జరుగుతున్న ఎంబీబీఎస్/బీడీఎస్ కన్వీనర్ కోటా ప్రవేశాలకు వచ్చిన ధరఖాస్తులను మొదటి విడత పరిశీలన పూర్తయ్యింది.

# తిరుమల సమాచారం

## నారాయణగిరి శ్రీవారి పాదాలకు ఛత్రస్థాపనం



**తిరుమల,ఆగస్ట్ 6ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠం నుండి కలియుగవైకుంఠం శేషాచలంలోని నారాయణగిరిశిఖరంపై తొలిసారి పాదం మోపిన శ్రీవేంకటేశ్వర స్వామి పాదాలకు బుధవారం ఛత్రస్థాపనోత్సవం వేడుకగా జరిగింది. ఉదయం తిరుమల శ్రీవారి ఆలయంనుండి మంగల వాయిద్యాల నడుమ పూజాసామాగ్రి, పుష్పాలు, నైవేద్యం, గొడుగుతో ఆలయ మాఢవీధుల మీదుగా అర్చకులు మేదరమిట్టకు చేరుకున్నారు. అక్కడ నుండి నారాయణగిరికి విచ్చేశారు. ముందుగా శ్రీవారి పాదాలకు శాస్త్రోక్తంగా పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరిజలంతో అభిషేకం చేశారు. అలంకారం, పూజ చేసి నైవేద్యం సమర్పించారు. వేదపారాయణదారులు ప్రబంధశాత్తుమొర వినిపించారు. భక్తులకు ప్రసాద వితరణ చేయడంతో పాదాలకు ఛత్రస్థాపనోత్సవం ముగిసింది. ఈ కాలంలో గాలులు ఎక్కువగా వీస్తాయి కావున పాదాలకు రక్షణ కల్పించాలని వాయుదేవుని ప్రార్థిస్తూ ఇక్కడ గొడుగును ప్రతిష్టిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి,ఆలయ అర్చకులు,భక్తులు పాల్గొన్నారు.

## శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు పవిత్రమాలలు



**తిరుమల,ఆగస్ట్ 6ప్రభాత వార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు ఏడు కొండల శ్రీవేంకటేశ్వర స్వామి మూలవిరాట్టుకు పవిత్రోత్సవాల్లో రెండోరోజు బుధవారం ఉదయం పవిత్ర మాలలు సమర్పించారు. ఆలయంలోపల ఆనంద నిలయం విమాన వేంకటేశ్వరునికి. ధ్వజస్తంభానికి, ఉపఆలయాల్లో స్వామివార్లకు, ఉత్సవమూర్తులకు, బేడి ఆంజనేయస్వామికి పవిత్రమాలలు సమర్పించారు. ప్రతి ఏడాది మూడురోజులుపాటు జరిగే పవిత్రోత్సవాల్లో రెండవరోజు బుధవారం ఉదయం ఆలయంలోపల సంపంగిప్రాకారంలోని కల్యాణోత్సవమండపం యాగశాలలో వేడుకగా శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులకు హోమాలు వైదిక కార్యక్రమాలను ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పాలు,పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరిజలంతదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా ఉత్సవమూర్తులకు అభిషేకం చేశారు. అనంతరం వేదఘోష,మంగళవాయిద్యాల నడుమ వెంకన్న మూలవిరాట్టుకు, ఉత్సవమూర్తులకు, జయవిజయులకు, గరుడాళ్వారుకు, వరదరాజస్వామికి, విశ్వక్సేనులకు, యోగనరసింహస్వామికి, వకుళమాత అమ్మవారికి, భాష్యకార్లకు ,పోటుతాయారుకు ,ధ్వజస్తంభం, బలిపీఠంకు పవిత్రమాలలు సమర్పించారు. సాయంత్రం ఉభయదేవేరులతో మలయప్పస్వామి పవిత్రమాలలుతోనే ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో పెద్దజీయ్యంగారు,చిన్నజీయ్యంగారు,టిటిడి ఇఒ జె.శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం , ఆలయ పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదార్ హిమత్‌గిరి, విజిలెన్స్ వింగ్ విఎస్ఒ నెట్టం తులసీ వెంకటరామ్‌కుమార్, విఎస్ఒ అల్లం సురేంద్ర,ఆలయ ఏవిఎస్ఒ రాజశేఖర్, ఆలయఅర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎస్వీఅన్నప్రసాదంకు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,ఆగస్ట్ 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా రుచిగా శుచిగా నిరంతరాయంగా అన్నప్రసాదాలు అందిస్తున్న అన్నప్రసాదం ట్రస్ట్‌కు ఓ దాత విరాళాలందించారు. ఈ ట్రస్ట్‌కు భక్తులైన దాతలు తమవంతుగా విరాళాలందించి భక్తులకు ఇతోధికంగా సేవలందించేందుకు సహకరిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్ వాసి లీలాకుమార్ వెంకటనారాయణ కాజా ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు 10క్షలు రూపాయలు చెక్కు ను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు.

## నిబంధనల ఉల్లంఘన ! ఇద్దరు ఉద్యోగులు సస్పెన్షన్, ఇద్దరికి షోకాజ్ నోటీసులు

**తిరుపతి,ఆగస్ట్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానం నిబంధనలు ఉల్లంఘించి విధుల నిర్వహణలో అతిక్రమించిన ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేయడం, మరో ఇద్దరికి షోకాజ్ నోటీసులు జారీచేయడం పెద్ద హాట్‌టాఫిక్‌గా మారింది. టిటిడిలో ఇటీవల వరుసగా అన్యమత ఆచారాలను పాటిస్తున్న పలువురిపై వేటు వేసిన విషయం విదితమే. ఇప్పుడు ఏకంగా సంస్థ నిబంధనలు అతిక్రమించడం ఉద్యోగుల విచ్చలవిడి తనాన్ని తెలియజేసింది. దీన్ని తీవ్రంగా పరిగణించిన పాలకమండలి, టిటిడి ఉన్నతాధికారులు ఆ నలుగురి తప్పిదాలను బహిరంగంగా పేర్కొంటూ చర్యలు తీసుకుంది. టిటిడిలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రాము కొందరు ప్రైవేట్ వ్యక్తులతో కలిసి వ్యాపారాలు నిర్వహించారనే ఆరోపణలు. దీనిపై విచారణ చేసిన టిటిడి ఆధారాలు రావడంతో అతనిపై సస్పెన్షన్ వేటువేసింది. ఇంకా ఏకంగా తన వసతి గృహాన్ని ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడమేగాక ఆర్థిక లావాదేవీలు చేశాడనే కోణంలో ఆఫీస్ సబార్డినేట్ ఎస్. శంకర్‌ను కూడా సస్పెన్షన్ చేసింది. ఇదిలా ఉండగా గతంలో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పర్యటనలో తన కార్యాలయం విధులు విస్మరించి ఆయన సేవలో ఉన్నాడనే ఆరోపణలపై మరో జూనియర్ అసిస్టెంట్, టిటిడి ఉద్యోగుల బ్యాంకు డైరెక్టర్ చీర్లకిరణ్‌కు షోకాజ్ నోటీసు జారీచేసింది. మరో అర్చకుడికి ఇదే ఆరోపణలపై షోకాజ్ నోటీస్ జారీకావడం టిటిడిలో హాట్‌టాఫిక్‌గా మారింది. ఇప్పుడు ఉద్యోగులు తమ బాధ్యతలు ఏంటనేది ఆలోచనలో పడ్డారు.


**దక్షిణ మధ్య రైల్వే**

Follow us on @SCRailwayindia మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in

ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**No.GNT/C.79/Catg/WVMs/ఇ-వేలం/11/2025-2026**

**తేది: 05.08.2025**

PUB/0953

**ఇ-వేలం లీజింగ్ ద్వారా కమర్షియల్ అర్నింగ్ కాంట్రాక్ట్‌లు ఇవ్వటానికి గుంటూరు డివిజన్ యొక్క కంబైన్డ్ నెలవారీ కేటలాగ్**

భారత రాష్ట్రపతి తరఫున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే, గుంటూరు డివిజన్, గుంటూరు వారు IREPS వెబ్ పోర్టల్ యొక్క ఇ-వేలం లీజింగ్ మాడ్యూల్ ద్వారా ఇ-బిడ్స్ ఆహ్వానిస్తున్నారు. వాటర్ వెండింగ్ మెషీన్ (WVMs) మరియు మల్టీ-పర్పస్ స్టాల్స్ (MPS) యొక్క ప్రమాణించబడిన కేటలాగ్ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

**19.08.2025న వాటర్ వెండింగ్ మెషీన్‌లు (WVMs) యొక్క ఆపరేషన్ మరియు నిర్వహణ**

| క్ర. సం. | కాంట్రాక్ట్ యొక్క రకం | స్టేషన్ | కాంట్రాక్ట్ కాలపరిమితి | బయానా విలువ | వేలం ప్రారంభించబడు తేదీ మరియు సమయం |
|---|---|---|---|---|---|
| 1 | WVM | క్లస్టర్-4 (SAP, PGRL, NDKD & MCLA) | 5 సంవత్సరాలు | బిడ్ విలువ యొక్క 10% | 19.08.2025 యొక్క 11.00 గం. |
| 2 | WVM | క్లస్టర్-5 (MRGA & NLDA) | 5 సంవత్సరాలు | బిడ్ విలువ యొక్క 10% | 19.08.2025 యొక్క 11.00 గం. |
| 3 | WVM | వినుకొండ (VKN) (ప్లాట్‌ఫారం నం.1) | 5 సంవత్సరాలు | బిడ్ విలువ యొక్క 10% | 19.08.2025 యొక్క 11.00 గం. |
| 4 | WVM | సావల్యాపురం (SYM) (ప్లాట్‌ఫారం నం.1) | 5 సంవత్సరాలు | బిడ్ విలువ యొక్క 10% | 19.08.2025 యొక్క 11.00 గం. |
| 5 | WVM | దొనకొండ (DKD) (ప్లాట్‌ఫారం నం.1) | 5 సంవత్సరాలు | బిడ్ విలువ యొక్క 10% | 19.08.2025 యొక్క 11.00 గం. |
| 6 | WVM | కంభం (CBM) (ప్లాట్‌ఫారం నం.1) | 5 సంవత్సరాలు | బిడ్ విలువ యొక్క 10% | 19.08.2025 యొక్క 11.00 గం. |
| 7 | WVM | గిద్దలూరు (GID) (ప్లాట్‌ఫారం నం.1) | 5 సంవత్సరాలు | బిడ్ విలువ యొక్క 10% | 19.08.2025 యొక్క 11.00 గం. |

**19.08.2025న ఇ-వేలం MPS స్టాల్స్**

| క్ర. సం. | కాంట్రాక్ట్ యొక్క రకం | స్టేషన్ / లొకేషన్ | రిజర్వ్‌డు కొరకు | కాంట్రాక్ట్ కాలపరిమితి | బయానా విలువ | వేలం ప్రారంభించబడు తేదీ మరియు సమయం |
|---|---|---|---|---|---|---|
| 1 | MPS స్టాల్ | మంగళగిరి (PF నం.1) | OBC-జనరల్ | 5 సంవత్సరాలు | బిడ్ విలువ యొక్క 10% | 19.08.2025 యొక్క 11.00 గం. |
| 2 | MPS స్టాల్ | నడికుడి (PF నం.1) | మహిళ-జనరల్ | 5 సంవత్సరాలు | బిడ్ విలువ యొక్క 10% | 19.08.2025 యొక్క 11.00 గం. |
| 3 | MPS స్టాల్ | దొండకొండ (PF నం.1) | SC-జనరల్ | 5 సంవత్సరాలు | బిడ్ విలువ యొక్క 10% | 19.08.2025 యొక్క 11.00 గం. |

ఇ-టెండర్లలో పాల్గొనటానికి, ఇ-వేలం లీజింగ్ IREPS లో వారంతటవారే రిజిస్టర్ మరియు డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ పొందటం టెండర్‌దారుని యొక్క బాధ్యత అయివున్నది. రిజిస్ట్రేషన్ కొరకు ముందుగా అవసరమైనవి మరియు IREPS పోర్టల్ ద్వారా ఇ-వేలం లీజింగ్‌లో పాల్గొనటానికి www.ireps.gov.in పోర్టల్ యొక్క మార్గదర్శకాలు మరియు మేన్యువల్ క్రింద అందుబాటులో ఉన్నాయి. పిలుపు వచ్చినప్పుడు క్రింది సంతకందారుని కార్యాలయానికి టెండరుదారుడు అవసరమైన డాక్యుమెంట్‌లను దాఖలు చేయవలెను. టెండర్‌తో సంబంధించిన అవసరమైన డాక్యుమెంట్‌ల అప్‌లోడింగ్ లేదా చెల్లింపు సమయంలో IREPS పోర్టల్‌లో సంభవించే ఆటంకాలకు రైల్వే అడ్మినిస్ట్రేషన్ బాధ్యత వహించదు. టెండర్‌లో నిర్దేశిత నిబంధనలన్నీ సఫలం చేయని టెండర్లు వచ్చినా అవి మొత్తానికి తిరస్కరింపబడతాయి. www.ireps.gov.in పోర్టల్‌లో యొక్క ఇ-వేలం లీజింగ్ మాడ్యూల్‌లో పై టెండర్ యొక్క పూర్తి వివరాలు అందుబాటులో ఉన్నాయి.

A1179

సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, గుంటూరు

వార్త

కొట్టినప్పుడు వినిపించే ధ్వనిని బట్టి ఆ పాత్ర గట్టిదా, ఒట్టిదా అనే సంగతి తెలిసిపోయినట్లే మనుషులు బుద్ధిమంతులా, మూర్ఖులా అనే విషయం వారి ఉపన్యాసం ద్వారా తెలిసిపోతుంది.

-డెమొస్త నీస్

# 'చితి'కిపోతున్న చేనేతలకు దిక్కెవరు?

*తెలంగాణలో చేనేత ఉత్పత్తి వెయ్యి కోట్లు ఉంటుంది. ఐదు శాతం జీఎస్టీ భరిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై కేవలం 50కోట్ల వరకు భారం పడుతుంది. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని ఈ ప్రభుత్వం నిలబెట్టుకోదా? చేనేత పద్మశాలి వివిధ కార్పోరేషన్లు ఏర్పాటు చేస్తామన్న ముఖ్యమంత్రి ఇప్పటివరకు ఎందుకు చేయడంలేదు. రాష్ట్ర శాసనసభలో 2024-25లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో 187కోట్లు మాత్రమే ఇందులో ఉద్యోగుల జీతభత్యాలు, కార్యాలయాల ఖర్చులు పోను మిగిలేది అంతంత మాత్రమే! ఇలా అయితే చేనేతరంగం ఎలా అభివృద్ధి చెందుతుంది? లిక్కర్ పాలసీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం చేనేత రంగానికి ప్రత్యేకపాలసీ, చేనేత సంక్షేమ నిధి, చేనేతకు సం॥36 వేల పెట్టుబడి సహాయం అందించాలి.*



డా॥ చిక్కా దేవదాసు

పడుగు, పేకల బతుకులు విచ్చిన్నమై విలవిల్లాడుతున్నాయి. పట్టించుకునేవారి కోసం ఎదురుచూస్తున్నాయి. విదేశీ వస్త్రాలను బహిష్కరించి స్వదేశీ వస్త్రధారణను ప్రోత్సహించాలనే సదుద్దేశంతో ప్రభుత్వాలు జాతీయచేనేత దినోత్సవాలను జరుపుతున్న వేళ చేనేతల ఆక్రందనలను గుర్తించి చేనేతల బతుకులను బాగు చేయాల్సిన అవశ్యకత ఉంది. వ్యవసాయ రంగం తర్వాత లక్షలాది ప్రజలకు ప్రత్యక్షంగా పరోక్షంగా చేనేత రంగం దేశంలో 30 లక్షల చేనేత మగ్గాలపై దాదాపు కోటిమంది చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఉంది. ఎలాంటి విద్యుత్ వినియోగం లేకుండా మానవ శ్రమ సృజనాత్మక ఆలోచనతో మనిషి తన చేతుల ద్వారానే పనిచేస్తూ వస్త్రాని తయారు చేస్తారు. పత్తి ద్వారా నూలు వడికి సహజ రంగుల అద్దకంతో పూర్తిస్థాయి ప్రకృతి సహజ సిద్ధమైన సృజనాత్మకత పెట్టుబడిగా చేనేత కార్మికులు తమ సున్నితమైన చేతులతో వేలాది దారాలను క్రమపద్ధతిలో పేర్చి వస్త్రాన్ని తయారు చేస్తారు. చేనేతరంగం కేవలం వస్త్రాల తయారీకి కాకుండా పర్యావరణాన్ని రక్షించ డానికి చేనేత కార్మికుడు ఎంతగానో దోహదపడతాడు. చేనేత కార్మికులను పర్యావరణవేత్తలుగా గౌరవించాల్సిన సమయం ఆసన్నమైంది. చేనేత వస్త్రాల తయారీలో సహజ నూలు ఉపయోగించటం వలన సింథటిక్ బట్టల తయారీలో ఉపయోగించే హానికరమైన రసాయనాలు చేనేత వస్త్రాలకు అవసరం ఉండదు. తద్వారా పర్యావరణ కాలుష్యం తగ్గుతుంది. చేనేత వస్త్రాలు నేలలో సులభంగా కలిసిపోతాయి. దేశ వస్త్ర ఉత్పత్తులలో తెలంగాణ చేనేత వస్త్రోత్పత్తులకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. రంగుల అద్దకం, ప్రింటింగ్, డిజైన్లు మొదలైన నైపుణ్యతతో ఆధునిక మార్కెట్లో సైతం పోటీ పడుతున్నా రు. తెలంగాణ చేనేత కార్మికులు తరతరాల వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని ప్రజల అవసరాలు, అభిరుచులకు అనుగుణంగా వస్త్రోత్పత్తులు చేస్తూ తమ నైపుణ్యాన్ని ద్విగుణీకృతం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కాకతీయుల పరిపాలనతోపాటు అనేక సంస్థానాల మూలంగా చేనేత వస్త్రోత్పత్తులకు చేనేత కళకు మంచి ప్రోత్సాహం లభించింది. ఆ తరువాత నిజాం పరిపాలన చేనేత వస్త్రాల ఉత్పత్తులలో అనేక మార్పులు తెచ్చి అరబ్ దేశాలకు ఎగుమతి చేయడానికి తేలియా రుమాళ్లను ప్రోత్సహించింది. నూలు సరఫరా కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయబడ్డాయి. అగ్గిపెట్టెలో ఇమిడే ఆరు గజాల చీర అతి సున్నితంగా వస్త్రం తయారు చేయగల నైపుణ్యం, ఎటువంటి చిత్రాన్నైనా చూసి దానిని వస్త్రంపై నేయటం తెలంగాణ చేనేత నేతగాళ్ల సొం తం. తెలంగాణ రాష్ట్రంలో చేనేతన్నల జీవితాలు అత్యంత దుర్భరంగా, దయనీయంగా మారిపోయాయి. నేడు చేనేత రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది. చేనేత మగ్గాన్ని నమ్ముకొని బతుకు లీడుస్తున్న నేతన్నలు పని లేక పస్తులుంటూ, ఆకలిచావులు ఆత్మహ త్యలకు గురిఅవుతూ తరతరాల నుంచినమ్ముకున్న చేనేతమగ్గం నేతన్నల పాలిట ఉరిగా మారింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాక చేనేత రంగం చేనేతన్నల కుటుంబాల జీవితాలలో వెలుగులు నిండుతాయని, ప్రభుత్వం ద్వారా అభివృద్ధి చెందుతామని కోటి ఆశలతో చేనేత కార్మికులు ఎదురుచూశారు. కానీ ఆ విధంగా జరగకపోగా వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. పాలకుల అలసత్వం, అవినీతి, వివక్షతో పూర్తిగా చేనేత రంగాన్ని సమస్యల సుడిగుండంలో నెట్టివేయబడినది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తమ ఇమేజ్ గొప్పతనం పెంచుకోవడానికే ఉపయోగించుకున్నది తప్పితే చేనేతరంగా నికి చేసింది ఏమీలేదు. తెలంగాణ రాష్ట్రంలో చేనేతరంగం ప్రస్తుతం కొనఊపిరిలో ఉంది.



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే చేనేత రంగం చేనేత కార్మికుల బతుకులలో వెలుగులు నిండుతాయి అనుకుంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వం బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వానికి చేనేత కార్మికులపై చిత్తశుద్ధి ఉంటే చేనేతను జౌళిశాఖ నుండి విడదీసి చేనేతకువెంటనే ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసి రెండువేల కోట్లు బడ్జెట్లో ప్రవేశపెట్టి విడుదలచేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20నెలలు గడుస్తున్నా నేతన్నల ఉపాధి కల్పన కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలోనే ఆర్థిక ఇబ్బందులతో పాటు ఉపాధి లేకపోవడం వలన దాదాపు 36 మంది చేనేత కార్మికులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. ఇప్పటివరకు బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందజేయలేదు. ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు తక్షణమే పది లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలి. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 36 నెలలు ఉన్న 'చేనేతకు చేయూత పొదుపు' పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెల లుగా నిలిపివేసి నేడు 24 నెలలకు కుదించి కొత్తగా 'థ్రిఫ్ట్ పథకం' ప్రవేశపెట్టినట్లు ప్రకటించడం, గత ప్రభుత్వహయాంలో ఉన్న 'నేతన్న బీమా' పథకాన్ని 'నేతన్న భద్రత' పథకంలో వయో పరిమితి పొడిగించిందే తప్ప చేసింది ఏమీలేదు. పథకం పేరు మారిందంతే. గత బిఆర్ఎస్ ప్రభుత్వం యారన్ (నూలు) సబ్సిడీ పథకంలో ఉన్నలోపాల కారణంగా నగదు బదిలీ ద్వారా నేతకార్మికులకు 2000 రూపాయలు, అనుబంధ కార్మికుడికి 500రూపాయల చొప్పున గత ప్రభుత్వం 2024 అక్టోబర్, నవంబర్ నెలలు ఇచ్చింది. కానిఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 2024 డిసెంబర్ నుండి 2025 డిసెంబర్ వరకు సంవత్సర కాలం నుండి నూలు నగదు పథకాన్ని నిలిపివేసింది. ఇప్పుడు కొత్తగా చేనేత కార్మికుడికి 18 వేల రూపాయలు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం హాస్యాస్పదంగా ఉంది. గతంలో సంవత్సరా నికి రూ.24 వేలు వచ్చే పథకాన్ని రూ.18 వేలకు తగ్గించి కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికులను మరోమారు మోసం చేసింది. అయినా ఈపథకం ఇప్పటివరకు అమలు కాలేదు. ప్రభుత్వం ప్రకటించిన 'చేనేత అభయ హస్తం' పథకాలు కొత్తవి కావు. గతంలో ఉన్న పథకాల పేరు మార్చి కోతలు విధించి పాత సీసాలో కొత్త సారా అన్న చందాన గొప్పలు చెప్పుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను, అధికారంలోనికి వచ్చిన తర్వాత ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ చేనేత రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న నేతన్నలకు ఉపాధి కల్పన కోసం మహిళా స్వయంసహాయక గ్రూపులో ఉన్న మహిళలకు సంవత్సరానికి రెండు చీరలు చొప్పున ఇస్తామని వాటిని తెలంగాణ రాష్ట్రంలోనే ఉత్పత్తి చేయించి కార్మికులకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఇంతకాలం గడిచినా ఎందుకు ఆ పథకాన్ని అమలుచేయలేదు. చేనేత కార్మికులపై ఉన్న రూ.33 కోట్లు రుణాలను మాఫీచేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి సంవత్సర కాలం గడిచినా రుణాలు మాఫీ చేయలేదు? చేనేత కార్మికులకు లక్షరూపాయల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలి. 12సంవత్సరాలు గడిచిపోతున్నా ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు టెస్కోకు ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాలను ఏర్పాటు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు ఎన్నికలు నిర్వ హించి పాలకమండళ్ళను ఏర్పాటు చేయడం లేదు? భారత్ జోడోయాత్రలో భాగంగా రాహుల్ గాంధీ జడ్చర్ల బహిరంగ సభలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోనికి రాగానే చేనేత కార్మికులపై, ఉత్పత్తులపై పడే జీఎస్టీని ప్రభుత్వమే భరిస్తుందనిచెప్పిన ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డి ఎందుకు విస్మరించారో. తెలంగాణలో చేనేతఉత్పత్తి వెయ్యి కోట్లు ఉంటుంది. ఐదుశాతం జీఎస్టీ భరిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై కేవలం 50కోట్ల వరకు భారం పడుతుంది. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని ఈ ప్రభుత్వం నిలబెట్టుకోదా? చేనేత పద్మశాలి వివిధ కార్పోరేషన్లు ఏర్పాటు చేస్తామన్న ముఖ్యమంత్రి ఇప్పటివరకు ఎందుకు చేయడంలేదు. రాష్ట్ర శాసనసభలో 2024-25లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో 187 కోట్లు మాత్రమే ఇందులో ఉద్యోగుల జీతభత్యాలు, కార్యాలయాల ఖర్చులు పోను మిగిలేది అంతంత మాత్రమే! ఇలా అయితే చేనేతరంగం ఎలా అభివృద్ధి చెందుతుంది? లిక్కర్కు పాలసీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం చేనేత రంగానికి ప్రత్యేకపాలసీ ఏర్పాటుచేయాలి. ప్రభుత్వం మనదేశంలో మాత్రం చేనేతను ప్రోత్సహించడంలో నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోంది. దేశవిదేశాల్లో గౌరవప్రదమైన జీవితాన్ని గడిపే అవకాశాన్ని చ్చేందుకు ప్రభుత్వామే ముందుకు రావాలి. చేనేతల అభివృద్ధికి నడుం కట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ●

# ప్రకృతితో చెలగాటమా?

భరత భూమికైనా, విశ్వక్షేత్రానికైనా ప్రకృతి బీభత్సాలు ఉత్పాతాలు కొత్తేమీకాదు. కానీ శరపరంపరగా ఒకదాని వెంట ఒకటి తరుముకొస్తున్నట్లు ఉరుములు మెరుపులతో ఉత్పాతాలు మీదకొచ్చి పడ్తుంటే బాధపడని వారుండరు. యేటా ప్రకృతి బీభత్సాలు జన సందోహాన్ని అతలాకుతలం చేయడం, ప్రభుత్వాలు ఆదుకోవడం సర్వసాధారణంగా జరిగేదే. చడీ చప్పుడు లేకుండా, ఎలాంటి సంకేతాలు అందకుండా అమాంతం ముందుకొచ్చే ఆకస్మిక వరదలు మరీ ప్రమాదం. కార్చిచ్చులూ అంతే ప్రమాదం. ఉత్తరాఖండ్‌పై మంగళవారం విరుచుకుపడిన భారీ వరదలతో ఉత్తరకాశీ అల్లకల్లోలమైంది. గంగోత్రికి వెళ్లే మార్గంలో ఉన్న 'ధరాలీ' గ్రామం తుడిచిపెట్టుకుపోయింది. కుంభవృష్టికి తోడు మంచు పర్వతాల గ్రేషియర్లు వేడెక్కి కరిగిపోగా పెద్దఎత్తున బయటపడే నీటి ప్రతాపంతో దాదాపు పరిసర ప్రాంతాలన్నీ జలదిగ్బంధంలో చిక్కుకుంటాయి. అక్కడి నైసర్గిక స్వరూపం, వాతావరణ పరిస్థితులు ఇందుకు కారణం. మృతుల సంఖ్య ఐదుగురే అయినా వందలాది మంది వరదల్లో చిక్కుకున్నారు. ఉత్తరాఖండ్ అనగానే వరదలకు ప్రసిద్ధి. వర్షాకాలం, గ్రేషియర్‌ల కరుగుదల, పర్వత ప్రాంతాల్లో అనియంత్రిత అభివృద్ధే భారీ వరదలకు కారణం. ప్రస్తుతం ఎదుర్కొంటున్న భారీ వరదల విషయంలో ముందస్తు హెచ్చరికలు లేవు. పర్యావరణ పరిరక్షణకు తీసుకునే చర్యలేమీ కనపడవు. ఎగువ ప్రాంతాల నుంచి ఒక్కసారిగా ముంచెత్తిన కారణంగా అధికార్లు చేతులెత్తేసారు. ఉత్తరాఖండ్ యేటా ఇలాంటి ప్రకృతి విలయాలను ఎన్నో చూసినా ఈసారి అతిపెద్ద ఉత్పాతాన్నే ఎదుర్కొంది. దేశవ్యాప్తంగా ఇటీవల వచ్చిన సునామీ సంకేతాలు భూకంపాలు, తాజాగా భారీ వర్షాలు, వరదలతో ఆయా ప్రాంతాలు ఇప్పట్లో తేరుకునే పరిస్థితి లేదు. ఉత్తరాఖండ్ విలయంతో 'ధరాలీ' నగరం దాదాపు కనుమరుగైనట్లుగానే ఉంది. శిధిలాల కింద మరికొన్ని ప్రాణాలు కొట్టుమిట్టాడుతున్నాయి. ఖీర్ గంగానది పరివాహక ప్రాంతంలో మంగళవారం ఉదయం మేఘ విస్ఫోటంతో అమాంతం వరదొచ్చి పడింది. బోలెడంత బురదనూ మోసుకొచ్చింది. వరద ఉధృతికి 3,4 అంతస్థుల భవనాలు కుప్పకూలాయి. దాదాపు పాతిక హోటళ్లు కుప్పకూలి, వాటి సామాగ్రి వరదల్లో కొట్టుకుపోయింది. వరదల్లో గల్లంతైన వారి సమాచారం తెలియడం లేదు. వారి ఆవేదన తెలుసుకుని సహకరించే పరిస్థితులు కరువయ్యాయి. హెలికాప్టర్‌ల మీద వెళ్లి ఆహార పదార్థాలు, ప్యాకెట్లు అందించే ఏర్పాటు చేసేందుకు వాతావరణం సహకరించలేనందున సహాయ కార్యక్రమాలు ముందుకు సాగలేదు. కుండపోత వర్షాలతో కొండచరియలు విరిగి పడడంతో 163 రోడ్లు దారులు మూసుకుపోయాయి. దాంతో ఇరుగుపొరుగు రాష్ట్రాలకు వెళ్లే వాహనాలు ఇబ్బందికి గురయ్యాయి. విపత్తులు సంభవించినప్పుడు ఆందోళన పడేవారిని రక్షించడానికి విపత్తుల సంస్థలున్నా, నష్టపరిహారమో, ఆర్థిక సహాయమో అందించగానే ప్రభుత్వ బాధ్యత తీరిపోదు. ప్రకృతి బీభత్సాలను తట్టుకునే స్థాయిలో ఆలోచించాలి. అలాంటి నిర్మాణాలను చేపట్టాలి. అంత తప్ప ఉపద్రవాల నేపథ్యంలో ఊరించే మాటలు చెప్పి ఆనక ఆర్థికభారం సాకుతో మడమ తిప్పటం ఏ మాత్రం మంచిది కాదు. గత యేడాది జూలై 2024లో కేరళ రాష్ట్రం వయనాడ్‌లోనూ ఇలాంటి విలయమే సంభవించింది. కొండచరియలు విరిగిపడ్డాయి. ఎన్నో ప్రాణాలను కబళించింది. 600మందికిపైగా ప్రాణాలు హరించుకుపోయాయి. 2013లో ఉత్తరాఖండ్ వరదలకు భయంకర పరిస్థితులను ఎదుర్కొవాల్సి వచ్చింది. కేదారనాథ్‌ఆలయ సమీపంలోని గ్లేషియర్ సరస్సు ఒక్కసారిగా కూలిపోవడం వల్ల పెద్ద ఎత్తున వరద తాకిడి ఆ ప్రాంతాన్ని ముంచేసింది. 5,700 మందిని పొట్టన పెట్టుకుంది. ఇంకా ఎంతో మంది ఆచూకీ తెలియలేదు. ప్రకృతి బీభత్సాలను ఆపలేం. ప్రాంతమేదైనా భూమ్యాకాశాల మధ్య ఏర్పడే వాతావరణ అలజడులను పరిగణనలోకి తీసుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోగలిగితేనే అధిక ప్రాణనష్టాన్ని నివారించవచ్చు. సరిగ్గా 20రోజుల నాడు రష్యా కకుమ్ చాట్కాలో పెద్దఎత్తున రెక్టర్ స్కేలుపై 8.8 శక్తివంతమైన భూకంపం జరిగింది. జపాన్, హవాయి, రష్యా దేశాలకు సునామీ హెచ్చరికలు వచ్చాయి. వీటి అలలకు ఆయా ప్రాంతాల ఇల్లు నేలమట్టమయ్యాయి. వీటి పునర్నిర్మాణం విషయంలో ప్రభుత్వాలు వంతులుపోతున్నాయని ఆ ప్రాంత సామాజిక వాతావరణ పర్యావరణ విశ్లేషకులు చెప్తున్నారు. ముందు జాగ్రత్త చర్యగా కొన్ని విషయాల్లో జాగ్రత్తలు పడితేనే రాబోయే రోజుల్లో ధన, ప్రాణ నష్టం జరుగకుండా కాపాడుకోవచ్చును. వయానాడ్ ప్రళయం నేర్పిన అనుభవాలు కానీ ఉత్తరాఖండ్ విలయాల నుండి విపత్తు దళాలు, అధికార్లు నేర్చుకున్న అనుభవాలు కానీ మున్ముందు ప్రమాదాలు తప్పించుకోవడానికి ఉపకరిస్తా యి. వాటిని ఆసరాగా ఆధునిక రక్షణ వ్యవస్థను ఏర్పా టు చేసుకోవాలి. వచ్చినప్పుడు చూద్దాంలే అన్న ధోరణి ఎవరికీ మంచిది కాదు. కాలయాపన జరిగిన ప్రతిచోట మానవ తప్పిదాన్నే తప్పుపట్టాల్సి ఉంటుంది. అలాంటి పరిస్థితులు తలెత్తకుండా ముందుగానే ఆధునిక భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరముంది. అంతే కాదు 2075నాటికి దక్షిణాది రాష్ట్రాలు, మరికొన్ని ఉత్పా తాలను విలయాలను చూస్తాయని వాటిని తట్టుకోలేకపో వచ్చునని కొందరు శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. ఏమైనా కానీ ప్రత్యేక విపత్తు దళాలను ఏర్పాటు చేసుకోవడం మంచిది. ఆధునిక విధానాల్లో 'రిస్క్యూ' ఆపరేషన్లు నిర్వహించి ప్రజల్ని కాపాడే బాధ్యత తీసుకోవాలి.

ఒక పని అంటే గానీ, లేదా దాని వల్ల కలిగే ఫలితాలంటే గానీ భయపడి, ఆ పని చేయడాన్ని మానుకోవడం చాలా చిన్నతనం.



మహాత్మా గాంధీ

భగవద్భక్తి పుస్తకాలు చదవడం వల్ల రాదు. అందులో చెప్పబడినట్టి ధర్మాలు ఆచరిస్తేనే సార్థకత.



రామకృష్ణ పరమహంస

# మానసిక వికలాంగులకు రాయితీలు కల్పించాలి

ఆళవందార్ వేణు మాధవ్

భారత పార్లమెంట్ ద్వారా ప్రజల హక్కులను కాపాడటానికి చట్టాలు రూపొందించబడినవి. వీటిలో కార్మికులు స్త్రీలు, బాలలు, వృద్ధులకు ప్రత్యేక హక్కులు కల్పించబడినవి. వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం సమాన హక్కులు, సమాన అవకాశాలు, గౌరవం, వివక్షత నిరోధించడానికి "వికలాంగుల హక్కుల చట్టం2016ను పార్లమెంట్ ఆమోదించింది. ఈచట్టం ప్రకారం అంధత్వం, దృష్టి లోపం, కుష్టు, వినికిడి లోపం, చలనం లేని వైకల్యం, మానసిక వైకల్యం, మానసిక అనారోగ్యం లాంటి లోపాలు గుర్తించబడినవి. ఈ లాంటి లోపాలున్న వ్యక్తులకు ప్రభుత్వాలు, ప్రభుత్వ సంస్థలు వారికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు కల్పించే బాధ్యత కలదు. 2014 సంవత్సర ఒక నివేదిక ప్రకారం తెలంగాణ మొత్తం రాష్ట్ర జనాభాలో 12.2శాతం వికలాంగుల సంఖ్య ఉందని ఒక అంచనా. వికలాంగులు మానసికంగా కృంగి పోకుండా వారి మనో వికాసం కొరకు, రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పునరావాసం కొరకు పింఛన్, ఇతరులపై ఆధారపడకుండా ఉన్నత విద్యలో రిజర్వేషన్లు, రైలు, బస్సులలో ప్రత్యేక రాయితీలు, బ్యాంక్, పోస్ట్ ఆఫీసులలో ప్రత్యేక క్యూలైన్ వసతి కల్పించింది. వికలాంగులు అనగానే ప్రజల మనస్సులో తళుక్కున మెరిసేవారు అంధులు, బధిరులు మాత్రమే. పుట్టుకతో కొంతమంది మానసికంగా శారీరక ఎదుగుదల లేని చాలామంది సమాజం, కుటుంబంలో ఆదరణ లేక ఇతరులకు చెప్పుకోలేని స్థితిలో జీవిస్తున్నారు. ఇలాంటివారిని ప్రభుత్వం, ప్రభుత్వ సంస్థలు గుర్తించి వారికి అవకాశాలు కల్పిస్తున్నాయి. మానసిక వికలాంగులలో మానసిక వైఫల్యం, మానసిక అనారోగ్యం అనే రెండు రకాలు. వీటిలో మానసిక వైఫల్యం పుట్టుకతోవచ్చేది. రెండవది వారు జీవించే స్థితిలో ఉంది. నేడు ఎక్కువగా మానసిక అనారోగ్యంతో బాధ పడుతున్నారు. చదువుల కొరకు తల్లితండ్రులు, విద్యాసంస్థల ఒత్తిడి, ప్రేమ వైఫల్యం, నిరుద్యోగం, పేదరికం, ఐ.టి రంగాల్లో పనిభారం, మాదక ద్రవ్యాల సేవనం, రోడ్డు, రైలు ప్రమాదాల వలన కూడా మానసిక అనారోగ్యం పాలై ఎటువంటి గుర్తింపు, ఆదరణ లేక జీవచ్ఛవాలుగా జీవిస్తున్నారు. వీరికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎటువంటి సౌకర్యాలు లభించుట లేదు. రైల్వేలలో అన్ని రకాల వికలాంగులతో పాటు వారి అనుచరులకు కూడా రాయితీలు కల్పిస్తున్నారు. తెలంగాణా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, విద్యార్థులకు వికలాంగులకు, విలేఖరులకు, బస్‌పాసులు ఇస్తూ రాయితీలు ఇస్తుంది. నగరాల్లో ఉన్న నిపుణుల వద్దకు మానసిక రోగులు చికిత్సకొరకు రావడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. పార్లమెంట్ ఆమోదించిన వికలాంగుల చట్టం2016 ప్రకారం మానసిక అనారోగ్యంతో బాధ పడే వారికి రాయితీలు ఇవ్వాలి. దేశంలో అత్యున్నత పార్లమెంట్‌లో ఆమోదించిన చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖచ్చితంగా అమలు పరచాలి. కావున తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నడిపే బస్సులలో మానసిక వైకల్యం గల వారితో పాటు మానసిక అనారోగ్యంతో బాధ పడే వారికి కూడా ప్రత్యేక పాసులు, రాయుతీల్చి ఆదుకోవాలి. ●

# ప్రజావాక్కు



## కార్టూన్‌లతోనే సినిమాలు బావున్నాయి

ఆస్తులు అమ్మి, వస్తువులు తాకట్టు పెట్టి ఒక భక్తికి సంకేతంగా నిష్ఠతో, మన ధర్మం గొప్పతనాన్ని అద్భుతంగా మలచిన ఇతివృత్త సంచలనమే ఈ మహావతార్ నరసింహ చిత్రం. ఆమధ్య ఇలాంటి చిత్రమే హనుమాన్. నిజంగా పెద్ద పెద్ద డైరెక్టర్లు తియ్యలేని విధంగా ఈ యువ డైరెక్టర్ అశ్విని కుమార్ అద్వితీయంగా మలిచాడు. కొన్ని కొన్ని చిత్రికరణలు చాలా బావున్నాయి. భూదేవి ఆవిర్భావం, నృసింహ స్వామి యుద్ధం, ముద్దులోలుకు ప్రహల్లాదుని భక్తి, పాటలు, ఒక విభాగం ఏమిటి అన్ని విభాగాలలో ఫస్టు ప్రైజ్ కొట్టేసింది. ఇది సకుటుంబంగా మన వళ్లతో కూడా చూసే చిత్రం అనడంలో సందేహం లేదు. హీరోలతో కాకుండా ఈలా కార్టూన్‌లతోనే బావున్నాయి అనిపించిందనుటలో సందేహము లేదు.

- గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

## దొంగకంపెనీల పేరుతో మోసం

దొంగ కంపెనీ పేర్లతో హెచ్‌వన్‌బి వీసాలు, అనేక లక్షలు తీసుకుని అక్కడ ఎమ్ఎస్‌లు చేయించి చివరికి జాబ్ దగ్గర వచ్చేసరికి చేతులుఎత్తి జారిపోయే జనాలు. మొన్న టార్గెట్ అనే అమెరికన్ మాల్‌లో పద్నాలుగు వందల సరుకు దొంగిలించి పట్టుబడి బేడీలు రుచి చూసిన మహాతల్లులూ, డాక్టర్ అయినా డ్రగ్ మాదిరి మందులిస్తూ దొరికి కటకటాలు లెక్కపెట్ట పోయే మహానుభావుల్లు అమెరికాలో తయారౌతుంటే "మీరు మాకొద్దు.. మీ దేశానికి పోండి" అని పంపించారు. ఇవే ఇలాగే కొనసాగితే అందర్నీ షిప్పుల్లో పంపడం తథ్యం.

- ఎం.రంగరాజు, నల్గొండ

## ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలి

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో 2021లో అప్పటి ప్రభుత్వం సుమారు మూడు కోట్ల రూపాయల నిధులతో మంజూరు చేసిన ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. గతంలో శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభమైనప్పటికీ, మధ్యలోనే ఆగిపోవడంతో మొత్తం పిచ్చి మొక్కలతో నిండిపోయినిరుపయోగంగా మారింది. ఈప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోంది.

- కామిడి సతీష్ రెడ్డి, జమ్మికుంట

## పిఎం కిసాన్ కార్యక్రమాలను పటిష్టం చేయాలి

పీఎం కిసాన్ లాంటి కార్యక్రమాలను మరింత పటిష్టంగా అమలు చేయడం అవసరం. మరింత సహాయత రైతన్నలకు అవసరం. ఇంకా చెప్పాలి అంటే పీఎం కిసాన్ లాంటి కార్యక్రమంను మరింత విస్తృతం చేయాలి. అందులోని సాంకేతిక సమస్యలను తొలగించి మరింత మందికి సహాయం చేయాలి. ఇక దానితో పాటు పీఎం గోకుల్‌మిషన్‌ను మరింత ప్రోత్సాహకాలు అందించి మరింత పాడిని పెంచాలి. ఇవి చేయడంతో ప్రాథమిక రంగం అందులో వ్యవసాయ రంగం ఎక్కువ వృద్ధి చెందే అవకాశం ఉంటుంది. ప్రాథమిక రంగ అభివృద్ధే దేశ ప్రగతికి సోపానంగా నిలువనుంది.

-భారత అవినాష్, జనగామ

## చిన్నారులపై లైంగిక దాడులను అరికట్టాలి

సమాజంలో చిన్నారులు భవిష్యత్తు పౌరులు మాత్రమే కాదు, నేటి బాధ్యతగా కూడా భావించాలి. కానీ ఇటీవల చిన్నారులపై లైంగిక దాడుల సంఖ్య ప్రమాదకరంగా పెరుగుతోంది. యునిసెఫ్ నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 53శాతం బాలికలు లైంగిక వేధింపులకు గురవుతుండగా, వాటిలో 90శాతం దాడులు కుటుంబసభ్యులు లేదా పరిచయస్తులచే జరుగుతుండటం మన మానవత్వాన్ని కలవరపెడుతోంది. ఇలాంటి దాడులు పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని బాగా దెబ్బతీస్తున్నాయి. బాధితులు భయంతో మౌనంగాఉంటూ జీవితాంతం ఆ గాయాలతోనే బతకాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. అంతేకాదు, మత్తు పదార్థాలు, అసభ్య వీడియోలు, సోషల్ మీడియా వల్లనూ బాల బాలికలు ప్రమాదంలో పడుతున్నారు. పోక్సో చట్టం వంటి చట్టాలున్నా, అమలు లోపం వల్ల నేరగాళ్లకు శిక్షలు పడటం అరుదుగా మారింది. న్యాయ వ్యవస్థ వేగంగా స్పందించాలి. సమస్య పరిష్కారానికి కొన్ని కీలక చర్యలు అవసరం.

-సి. హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## తెలంగాణకు నీళ్ల శాతం పెంచాలి


గోదావరి బనకచర్ల వివాదం ముదిరి పాకాన పడుతోంది. ఈ బేసిన్‌ల గురించి రైతులు కూడా తెలుసుకుంటున్నారు. చైతన్యవంతులు అవుతున్నారు. అది తెలంగాణ ఉద్యమం ద్వారా వారికి వచ్చిన చైతన్యం ఎందుకంటే ఉద్యమ నినాదమే నీళ్ళ, నిధులు, నియామకాలు కావున ఈ నీళ్ల తెలంగాణకే ప్రాణావసరం. తెలంగాణలో గోదావరి 79 శాతం కృష్ణ 68 శాతం పారుతుంది. పారకం ఆధారంగా నీళ్లు ఇచ్చిన తెలంగాణలో గోదావరిలో నీటి వాటా ఎక్కువగా దక్కాలి.

-కె.రామకృష్ణ, హైదరాబాద్

# అట్టడుగు వర్గాలకూ రిజర్వేషన్ ఫలాలు

యం.అర్జున్

చారిత్రకంగా భారతీయ సమాజం కుల వ్యవస్థ ఆధారంగా శతాబ్దాలుగా నిర్మితమై ఉంది. ఇది సామాజిక, ఆర్థిక, రాజకీయ గతిశీలతలను ప్రభావితం చేస్తున్నది. ఈ వ్యవస్థను ప్రస్తుతం ఓపెన్ కేటగిరీ (ఒసి), వెనుకబడిన కులాలు (బిసి లేదా ఒబిసి), షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) అనే వర్గాలుగా విభజించారు. బ్రిటిష్ పాలనా కాలంలో 1881 నుండి 1931 వరకు నిర్వహించిన జనగణనలు కుల ఆధారిత జనాభా వివరాల్ని సేకరించాయి. కానీ స్వాతంత్రం వచ్చిన నాటి నుండి 2011 వరకు జరిగిన జనాభా లెక్కల్లో కులాల వివరాల్ని నమోదుచేయలేదు. కాబట్టి ఆయా సామాజిక వర్గాల వారీగా ఖచ్చితమైన జనాభా శాతాలపై స్పష్టత లేదు. స్వాతంత్ర్య అనంతరం భారత ప్రభుత్వం కుల గణనను నిలిపివేసి, పదేళ్ళకోసారి చేసే జనగణనలో ఎస్సీ, ఎస్టీ గణనపై దృష్టి సారించింది. దీని వల్ల ఒసి, ఒబిసి జనాభా డేటా లభ్యత పరిమితమైందని చెప్పవచ్చు. ఒసి, బిసిల గుర్తింపు సామాజిక, ఆర్థిక స్థితిగతులపై ఆధారపడి ఉంటుంది. ఒసి కేటగిరి సాధారణంగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులతో పాటు రిజర్వేషన్ ప్రయోజనాలు పొందని ఇతర కులాల్ని కూడా సూచిస్తుంది. బిసి లేదా ఒబిసిలు సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులుగా రాజ్యాంగం ఆర్టికల్ 15(4) కింద నిర్వచించబడ్డాయి. కానీ, కుల వర్గీకరణలో కొంత సంక్లిష్టత నెలకొని ఉంది. కేంద్ర జాబితాలో ఒబిసిలుగా గుర్తించబడిన కొన్ని కులాలు వివిధ రాష్ట్రాలలో ఒసి, ఎస్సీ, లేదా ఎస్టీలుగా వర్గీకరించడ్డాయి. ఉదాహరణకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1970వ దశకంవరకు బిసి జాబితాలో లంబాడా సామాజిక వర్గాన్ని ఎస్టీజాబితాలో చేర్చడం జరిగింది. ఒబిసిలను ఏ, బీ, సీ, డీ, ఈ గ్రూపులుగా విభజించారు. తెలంగాణలో మున్నూరు కాపులు బిసి జాబితాలోఉంటే ఆంధ్రప్రదేశ్‌లో కాపులు ఒసి జాబితాలో ఉన్నారు. కర్ణాటకలో రెడ్లు బిసి జాబితాలో ఉంటే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఒసిలుగా ఉన్నారు. ఇలా వివిధ కులాలు కేంద్ర, రాష్ట్రాల జాబితాలు వేర్వేరుగా ఉండటం వల్ల ఒక రాష్ట్రంలో ఒసిలుగా ఉన్నవారు, మరొక రాష్ట్రంలో బిసిలు జాబితాలో ఉన్నారు. ఇక్కడే అసలు దేశంలో ఒసిలెవరు? బిసిలెవరు అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. జన్మ ద్వారా వచ్చిన కులాన్ని మార్చడం సాధ్యం కాదు కానీ, వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ వెనకబాటు ఆధారంగా వారికి రిజర్వేషన్ కల్పించి వారి పురోభివృద్ధికి చర్యలు తీసుకోవడం అనివార్యం. అందుకే ప్రభుత్వం కుల, మత, వర్గాలకు అతీతంగా బిసి, ఎస్సీ ఎస్టీ వర్గాలతో పాటు వారి రిజర్వేషన్ ప్రయోజనాలకి భంగం కలగకుండా ఒసిల్లో ఉన్న పేదలకు కూడా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కల్పించింది. రిజర్వేషన్ మినహాయించిన తర్వాత మిగిలిన ఓపెన్ కేటగిరీలో అన్ని సామాజిక వర్గాల వారు సమానంగా పోటీ పడే అవకాశం ఉంటుంది. ఈ అంశంపై సుప్రీం కోర్టులో వాదనలు జరిగినప్పుడు ఈ చట్టానికి అనుకూలంగా తీర్పు రావడం గమనార్హం. 1953లో ఏర్పాటైన కాకా కలేల్కర్ కమిషన్‌దాదాపు రెండు వేలకు పైగా వెనుకబడిన కులాలను గుర్తించింది. కానీ దాని సిఫార్సులు అమలు కాలేదు. 1979లో ఏర్పాటైన మండల్ కమిషన్ దాదాపు మూడు వేల కులాలను ఒబిసిలుగా వర్గీకరించి, 27శాతం రిజర్వేషన్‌ను కేంద్రప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థలలో సిఫారసు చేసింది. 1990లో వి.పి.సింగ్ ప్రభుత్వం ఈ సిఫారసును అమలు చేసింది. ఇది దేశవ్యాప్తంగా రాజకీయ చర్చలకు కేంద్ర బిందువుగా మారింది. 1992లో ఇందిరా సాహ్నీ కేసులో సుప్రీంకోర్టు 27శాతం రిజర్వేషన్‌ను సమర్థించి, క్రీమీ లేయర్‌ను మినహాయించాలని ఆదేశించింది. తదనంతరం, ఈ రిజర్వేషన్ ప్రభుత్వ విద్య, ఉద్యోగ అవకాశాలకు విస్తరించబడింది. రిజర్వేషన్ విధానం ఒబిసిలకు విద్య, ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించింది. అయితే, రాజకీయ రిజర్వేషన్ల విషయంలో ఎస్సీ, ఎస్టీలకు ఉన్నట్లు ఒబిసిలకు చట్ట సభల్లో ప్రత్యేక కోటా లేదు. భారతీయ సమాజంలో ఎస్సీ, ఎస్టీలతో పోల్చితే కొంతవరకు సామాజికంగా, ఆర్థికంగా బిసిలు పురోభివృద్ధి సాధించినందున ఎస్సీ, ఎస్టీ వర్గాలకు దాదాపు జనాభా శాతానికి సమానంగా రిజర్వేషన్ కల్పించినప్పటికి, బిసి జనాభా దామాషా ప్రకారం వారికి రిజర్వేషన్ కల్పించి ఉండక పోవచ్చు. సమకాలీన సందర్భంలో, కుల గణన అనేది ఒక కీలక అంశంగా మారింది. ఈ సారి జరగనున్న జనగణనలో కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈగణన ఆయా సామాజిక వర్గాల జనాభా, ఆర్థిక స్థితిగతులపై స్పష్టతనిచ్చే అవకాశం ఉంటుంది. ఆయా సామాజిక వర్గాలకి పూర్తిస్థాయిలో రిజర్వేషన్ ఫలాలు అందాలంటే క్రీమీ లేయర్ని పకడ్బందీగా అమలు చేయాల్సి ఉంటుంది. ఆర్థికంగా స్థిరపడిన సామాజిక వర్గాలు తరతరాలుగా రిజర్వేషన్ ప్రయోజనాలను పొందడం వల్ల, నిజంగా వెనుకబడిన సమూహాలకు అవకాశాలు తగ్గుతున్నాయనే విమర్శలు కూడా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం క్రీమీ లేయర్ ఆదాయ పరిమితిని సమీక్షించడంద్వారా రిజర్వేషన్ ఫలాల్ని అట్టడుగు వర్గాలకు అందించే ప్రయత్నం చేయవచ్చు. రాష్ట్రాలకు ఒబిసి జాబితాలను నిర్వహించే అధికారం 2021లో 105వ రాజ్యాంగ సవరణ ద్వారా పునరుద్ధరించబడింది, కానీ రాజ్యాంగం ప్రకారం జనగణన చేసే అధికారం కేంద్ర ప్రభుత్వం వద్దనే ఉంది.



ఒసి, బిసిల గుర్తింపు భారతీయ సమాజంలో సామాజిక న్యాయం, అవకాశాల కల్పనలో కీలకమైన అంశం. వివిధ రాష్ట్రాలలో కుల వర్గీకరణల సంక్లిష్టత, ఓటు బ్యాంకు రాజకీయాలు, క్రీమీ లేయర్ వంటి సవాళ్లు సామాజిక న్యాయ సాధనలో అడ్డంకులుగా ఉన్నాయి. వచ్చే జనగణన ఫలితాలు ఈ సవాళ్లను అధిగమించి, సమానత్వం, సామాజిక న్యాయ సాధనకు దోహదపడాలి. ప్రపంచీకరణ నేపథ్యంలో మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలుగా మారుతున్నాయి. ఈ రోజుల్లో కూడా దేశవ్యాప్తంగా ఒసి వర్గంలో కొన్ని కులాలు, బిసిహోదాను, బిసి వర్గంలో ఉన్నకులాలు ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గంలో చేర్చమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీద ఒత్తిడి చేస్తున్న సంఘటనలు నిత్యకృత్యమయ్యాయి. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 78 ఏండ్లు అయినా అట్టడుగు ప్రజలకు ఇంకా పూర్తిస్థాయిలో రిజర్వేషన్ ఫలాలు అందట్లేదు అంటే చట్టాలను పున సమీక్షించుకోవడం కన్నా ముందు క్షేత్రస్థాయిలో వాటి అమలు తీరు పైన ప్రభుత్వాలు, పౌర సమాజం దృష్టి సారించాలి. ●

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

Main tab page 111_Main tab page 111.qxd 8/7/2025 12:57 AM Page 1



## నేడు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివియన్ మాధవ్ ఒంగోలు పర్యటన

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివియన్ మాధవ్ ఒంగోలు పర్యటనలో బాగంగా పర్యటన కార్యాచరణను వివరిస్తూ స్థానిక యంస్ కళ్యాణమండపంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా 20 సూత్రాల రాష్ట్ర కార్పోరేషన్ ఛైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ గురువారం ఒంగోలులో జరుగు కార్యక్రమానికి విచ్చేయుచున్న పివియన్ మాధవ్‌ని ఘనముగా స్వాగతించటానికి ఒంగోలు పుర ప్రముఖులు బిజెపి కార్యకర్తలు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారన్నారు. ప్రకాశం జిల్లాలోని సమస్యలను ముఖ్యంగా వెలిగొండ ప్రాజెక్ట్‌ను త్వరగా పూర్తి చేయాలని విన్నవించటము జరుగుతుందని, ఒంగోలులో వేలాదిమందితో కనీవినీ ఎరుగని రీతిలో కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించటం జరుగుతుందన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు సేగ్గేం శ్రీనివాసరావు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఒంగోలు పర్యటన గురించి వివరించారు. ఉదయం 8.00గంటలకు పాత బైపాస్ రోడ్డులో విందు భోజనం హోటల్ దగ్గర చాయ్ పే చర్చా కార్యక్రమం, 10.00గంటలకు లాయర్ పేట సాయిబాబా గుడి దగ్గర టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాల వేసే కార్యక్రమం, తదుపరి ఒంగోలు పాత కూరగాయల మార్కెట్ దగ్గర నుండి యంస్ కళ్యాణ మండపం వరకు ర్యాలీ జరుగుతుందన్నారు. ర్యాలీ అనంతరం యంఎస్ కళ్యాణ మండపంలో సభ, 3.00.గంటలకు ప్రెస్ మీట్ 5.00గంటలకు ఢిల్లీ రెస్టారెంట్ వల్లూరు దగ్గర నేషనల్ హైవే దగ్గరమేధావులతో సమావేశం. రాత్రి బిజెపి కార్యకర్త ఇంటిలో భోజనంతో కార్యక్రమం ముగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఒంగోలు అసెంబ్లీ ఇంచార్జి వైసి యోగయ్య యాదవ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాకినేని అమరసింహ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాయపాటి అజయ్. జిల్లెళ్ళమూడి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## 2024 చేనేత దినోత్సవం రోజున సీఎం ఇచ్చిన హామీలు నేటికి అమలు నోచుకోలేదు

### - దేవాంగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బీరక సురేంద్ర

**చీరాల, ఆగస్టు 6, ప్రభాతవార్త**



చేనేత దినోత్సవం సందర్భంగా 2024లో చీరాలలో సీఎం సభ నిర్వహిస్తామని చెప్పి సభను రద్దు చేశారు. దేవాంగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బీరక సురేంద్ర మాట్లాడుతూ విజయవాడలోనిర్వహించిన సభల్లో ఎప్పుడు మాదిరిగా చంద్రబాబు చేనేతలకు హామీలు ఇచ్చేశారు. కానీ అమలు చేయలేదు. 2024లో ఆరోగ్య భీమా పథకం కింద తక్షణమే 10 కోట్లు మంజూరు చేస్తున్నట్లు, త్రిఫ్ట్ ఫండ్ పథకం కింద రూ.10 కోట్లు మరి, జీఎస్టీ ఎత్తి వేస్తామని కేంద్ర ఒప్పుకోకపోతే రాష్ట్ర ప్రభుత్వం చేనేతలకు తిరిగి చెల్లిస్తామని దానికి 67 కోట్లు అవుతుందని గత ఏడాది చేనేత దినోత్సవంలో చెప్పిన చంద్రబాబు వాటిని ఒక్కటి అమలు చేయకపోగా మరలా అవే హామీలు ఇప్పటి చేనేత దినోత్సవం రోజున చెప్పడం విడ్డూరంగా ఉంది. గడిచిన 14 నెలలో కూటమి ప్రభుత్వం చేనేతలకు ఒక్క రూపాయి కూడా సహాయం చేయలేదు. సహాయం చేసి ఉంటే శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు ఈ ఏడాది కూడా మాటలు గారడితో చేనేతలను మోసం చేస్తున్నారు. జగన్ ప్రభుత్వం వచ్చిన 14 నెలలోనే రెండు విడతలు నేతన్న నేస్తం ద్వారా మగ్గం ఉన్న వారికి 48000 రూపాయలు పెట్టుబడి సహాయం కింద 81 వేల మందికి అందించారు. కూటమి అధికారంలోకి వస్తే నేతన్న నేస్తం ద్వారా ఏడాదికి 24000 అందిస్తామని చెప్పిన నాయకులు ఈ రోజు అమలు చేయకుండా పక్కన పెట్టి చేనేతలను దగా చేశారని అన్నారు.

## బీసీ-2 హాస్టల్‌ను కనిగిరిలోనే కొనసాగించాలి - తల్లిదండ్రుల వినతి

**కనిగిరి, ఆగస్టు 6, ప్రభాతవార్త**



కనిగిరి పట్టణంలోని బీసీ-2 హాస్టల్‌ను వెలిగండ్ల మండలం ఇమ్మడిచెరువుకు తరలించకుండా, కనిగిరిలోనే కొనసాగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వారు కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన కనిగిరి పట్టణంలో హాస్టల్ ఉండటం వలన పలు మండలాల పేద విద్యార్థులు చదువుకునే సౌకర్యం కలుగుతోందని, ఇలాంటి హాస్టల్‌ను తరలించడం బాధాకరమని పేర్కొన్నారు. తరలింపు వల్ల విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల అభిప్రాయాలు తీసుకోకుండా నిర్ణయం తీసుకోవడం సరికాదని విమర్శించారు. జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ చూపి హాస్టల్‌ను కనిగిరిలోనే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కే.పాండురంగారావు, పి.నరేంద్ర, ఎం.నాగేంద్ర, హనుమంతు, ఎం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ నూతన రైల్వే లైన్ల ఏర్పాటుపై మాగంట ప్రశ్న

**ఒంగోలు, ప్రభాతవార్త**




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పూర్తిగాను, రాష్ట్రం గుండా వెళ్ళే నూతన రైల్వే లైన్లు ఏర్పాటు, వాటి పొడవు, కేటాయించిన వాడిన నిధులు , దీర్ఘకాలిక లైన్ల పూర్తి గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశంలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ సమాధానమిస్తూ.. కేంద్ర, రాష్ట్ర 50:50 భాగస్వామ్యంతో 266 కి.మీ పొడవుతో రూ.2706 కోట్ల వ్యయం కాగల నూతన కడప- బెంగుళూరు రైల్వే లైన్ల నిర్మాణంలో ఉందని, 2025 మార్చి నాటికి రూ.358.60 కోట్లు ఖర్చు చేయబడిందని తెలిపారు. రూ.1,353 కోట్లకు గాను, ఆంధ్రప్రదేశ్ రూ.189.95 కోట్లు మాత్రం డిపాజిట్ చేసిందని, మిగతా మొత్తం డిపాజిట్ చేసిన వెంటనే పనులు జరుగునని తెలిపారు. 2021 జూన్‌లో ఆంధ్రప్రదేశ్ సదరు లైనులో మార్పు కోరరగా, ముద్దనూరు- పులి వెందుల ముదిగుబ్బ- సత్యసాయి ప్రశాంతి నిలయం- స్టేషన్లతో 105 కి.మీ మంజూరు చేయబడిందని తెలిపారు. నూతన రైల్వే లైన్లు మంజూరనేది నిరంతర పక్రియ అని, దానికి పలు అనుమతులు పొందాల్సి వుంటుందని తెలిపారు. రైల్వే లైన్లు పూర్తి కావడం అనేది రాష్ట్రాలతో సంప్రదింపులు అనుమతులు, భూ సేకరణ, అటవీ అనుమతులు, రాష్ట్రాల వాటాల డిపాజిట్, ప్రాజెక్టుల ప్రాధాన్యత, అడ్డంకుల తొలగింపు చట్టబద్ద అనుమతులు పొందడం, ఆ ప్రాంత భౌగోళిక స్థలాకృతి పరిస్థితులు, ఆ ప్రాంత శాంతి భద్రతలు, ఆ ప్రాంత వాతావరణ పరిస్థితుల వంటి వాటిపై ఆధారపడి ఉండునని కేంద్ర మంత్రి తెలియజేశారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి 50రోజులు జైలు శిక్ష

**రాచర్ల, ఆగస్టు 6 ప్రభాతవార్త :**




మద్యం సేవించి వాహనం నడిపిన ఓ వ్యక్తికి రూ.10వేలు జరిమానాతోపాటు 50రోజులు జైలు శిక్ష విధిస్తున్నట్లు న్యాయమూర్తి భరత్ చంద్ర తీర్పు విధించినట్లు రాచర్ల ఎస్సై పి కోటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మద్యం సేవించి వాహనం నడుపుతున్న ఓ వ్యక్తిని తనిఖీల్లో పట్టుకుని అతనిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచామని ఆయన తెలిపారు. ప్రస్తుతం జైలు శిక్ష పడిన వ్యక్తిపై గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తూ మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారనే అభియోగాలు ఉన్నట్లు తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు తమకు సహకరించాలని ఆయన కోరారు.

## ఎన్ఎస్పి కాలువ ఆక్రమణ

# ఆయకట్టు రైతుల ఇక్కట్లు



- కన్నెత్తి చూడని ఎన్ఎస్పి అధికారులు
- అదే బాటలో రెవెన్యూ అధికారులు
- దొడ్డవరం రెవెన్యూ పరిధి తెల్లపాడు వ్యవసాయ భూముల నందు ఆక్రమణ
- గుండ్లకమ్మ హై లెవెల్ కెనాల్ - ఎన్ఎస్పిఆయకట్టు రైతుల ఇక్కట్లు
- తమ భూములకు సకాలంలో నీళ్లు అందించాలని దిగువ భూముల రైతులు గోడు స్పందించని రెవెన్యూ, ఎన్ఎస్పి అధికారులు


**మద్దిపాడు, ఆగస్టు 6, ప్రభాతవార్త**



మండల పరిధిలోని దొడ్డవరం రెవిన్యూ నందు తెల్లపాడు గ్రామం వ్యవసాయ భూములలో వెళుతున్న ఎన్ఎస్పి కాలువను సుమారు 500 మీటర్ల పొడవు కలిగిన కాలువను కొందరు రైతులు ఆక్రమించుకొని, తమ వ్యవసాయ భూములలో కలయుదున్నుకొని పంటలు పండించుకుంటున్నారు. దీనితో దిగువ వ్యవసాయ భూములు కలిగినటువంటి రైతులు తమ భూములకు ఎన్ఎస్పి కాలువ ద్వారా అందవలసిన నీటి సరఫరా లేకపోవడంతో పంటలను సక్రంగా పండించలేక, వేసినటువంటి పంటకు నీటి తడుల విషయమై ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయించి పంటలను కాపాడుకునే క్రమంలో నీటి తడుల కొరకు ఆర్థిక వనరులు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుత కాలంలో రైతు పండించినటువంటి పంటకు సరైనటువంటి గిట్టుబాటు అందక ఓపక్క ఇబ్బంది పడుతుంటే, మరోపక్క పంటలను సక్రమంగా పండించేందుకు పెట్టుబడువుతోపాటు అవకాశం ఉన్నటువంటి ఎన్ఎస్పీ కాలనీ ఉపయోగించుకోలేక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదాహరణకు : దొడ్డవరం రెవెన్యూ పరిధిలోని తెల్లపాడు గ్రామం సర్వేనెంబర్ 357/2బి నందు 0.41 సెంట్లు ఎన్ఎస్పి కాలువ ను 1983 వ సంవత్సరం ఎన్ఎస్పి అధికారులు నష్టపరిహారం చెల్లించి ఏర్పాటు చేయడమైనది. సర్వే నంబర్ 357/ఏసి లో0.33 సెంట్లు, 357/4ఏ లో 0.07 సెంట్లు, 357/ 3ఏ లో 0.52 సెంట్లు, 357/ 3సి లో ఎకర 1.01 సెంట్లు,/5ఏ లో 0.82 సెంట్లు తెల్లపాడు గ్రామానికి చెందిన పరుచూరి చిరంజీవ వీరయ్య చౌదరి రైతు భూమిని కలిగి ఉన్నాడు. అదే క్రమంలో సర్వేనెంబర్ 357/2సి లో 0.22 సెంట్లు, 357/2ఏ లో ఎకర 1.31 సెంట్లు అద్దంకి మండలం దేనవకొండ గ్రామానికి చెందిన ఓ మహిళా రైతు నాగినేని మాధవి అను రైతులు ఉన్నారు. వీరి పొలాల నుంచి 1983లో ఎన్ఎస్పి అధికారులు నష్టపరిహారం చెల్లించి 0.41 సెంట్లు ఎన్ఎస్పీ కాలవను నిర్మాణం చేపట్టారు. అయితే ఇరువురు రైతులు తమ పంట భూముల్లో గుండా వెళ్తున్న ఎన్ఎస్పి కాలువను కలయిదున్ని తమ భూము వ్యవసాయ భూముల్లో కలుపుకున్న వ్యవసాయం చేపడుతున్నారు. వీరితోపాటు తెల్లపాడు నుంచి చంద్రపాడు వెళ్లే రోడ్డు దగ్గర నుంచి తారు రోడ్డు వద్ద నుంచి సుమారుగా 500 మీటర్ల మేరకు ఉన్న ఎన్ఎస్పి కాలువ ఇరువైపులు ఉన్నటువంటి రైతులు ఆక్రమించుకున్నారు. దీనితో ఆక్రమణకు గురి అయిన ఎన్ఎస్పి కాలువకు దిగువ భూములకు ఎన్ఎస్పీ కాలువ ద్వారా అందవలసినటువంటి సాగునీరు అందకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2006లో నిర్మాణం చేపట్టినటువంటి గుండ్లకమ్మ జలాశయం నుంచి హై లెవెల్ కెనాల్ ఏర్పాటు చేసి ఈ ఎన్ఎస్పీ కాలవకి అనుసంధానం చేశారు. దీని ద్వారా కూడా రైతులకు ఎటువంటి ఉపయోగం లేకుండా పోయింది. దీనిపై రైతులు అనేక పర్యాయములు ఎన్ఎస్పి, రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలు ద్వారా తెలియపరచిన కూడా ఏ అధికారి కూడా ఆ వైపు చూడని పరిస్థితి. ఇప్పటికైనా జిల్లా, మండల ఉన్నత స్థాయి అధికారులు మరియు ఇరిగేషన్ అధికారులు స్పందించి ఎన్ఎస్పి కాలువ ఆక్రమణకు గురి అయిన పరిస్థితిని గుర్తించి, కాలువ పునర్నిర్మాణం చేపట్టి తెల్లబాడు గ్రామ ఎన్ఎస్పి కాలువ ఆయకట్టు రైతులకు న్యాయం చేకూర్చ గలరని రైతులు అంటున్నారు.



ఎన్ఎస్పి కాలువ ఆక్రమునకు గురికావడంతో పంట పొలాలకు సకాలంలో నీరు అందని పరిస్థితి. దీనితో తీవ్రంగా నష్టపోతున్నాము.
రైతు.. కాట్రగడ్డ సీతారామాంజనేయులు
తెల్లబాడు గ్రామ రైతు



రెవెన్యూ మరియు ఇరిగేషన్ అధికారులకు ఎన్నిసార్లు తెలిపిన పట్టించుకోని పరిస్థితి.
మల్లిపెద్ది. అపర్ణాదేవి.. తెల్లబాడు గ్రామమహిళారైతు

## ఒంగోలు నగర కమీషనర్‌ను కలిసిన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు

**ఒంగోలు, ప్రభాతవార్త**





మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఒంగోలు శాఖ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు సంబంధించిన ఫ్రీజర్ బాక్సులను, శాంతి రథం ఒంగోలు బస్టాండ్ వద్ద గల మహాప్రస్థానం నందు ఉంచుటకు అవకాశం ఇవ్వవలసిందిగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఛైర్మన్ మారెళ్ళ సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం ఒంగోలు నగర మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కే.వెంకటేశ్వరరావుని కోరారు. కమీషనర్ కార్యాలయంలో కలిసి స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించడం జరిగింది. గత సంవత్సర కాలంగా ఒంగోలు నందు మానవత సేవా సంస్థ చేసిన కార్యక్రమాలను తెలుపుతూ సభ్యులుగా చేరేటువంటి వ్యక్తులు ఇచ్చే సభ్యత్వంతో విరాళాలతో ఉచిత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మారెళ్ళ సుబ్బారావు తెలిపారు. నగరంలో ఎవరైనా మరణించినప్పుడు ఉచితంగా మార్చురీ బాక్సులు వాహనాన్ని అందిస్తున్నామని పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కమీషనర్ సంస్థ పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ సంస్థలో గౌరవ సభ్యులుగా సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మానవతా సేవ సంస్థ వైస్ మంగళగిరి నరసింహారావు అధ్యక్షలు పి.శరభలింగాచారి, ప్రధాన కార్యదర్శి డి.చంద్రశేఖర్, కన్వీనర్ పి.రామసుబ్బారెడ్డి, కోశాధికారి ఎం.భోగిరెడ్డి, డైరక్టర్లు వడ్డేంపూడి సుజాతరావు, కోసూరి శ్రీదేవి, దన్నారపు మస్తాన్‌రావు, చెరుకూరి ఆదిలక్ష్మీ, సంపూర్ణ, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లో ఉండలేం.. బయట తిరగలేం..!

### - ప్రధాన రహదారుల్లో కనిపించని జన సంచారం

**ఒంగోలు, ప్రభాతవార్త**



కొన్ని రోజులుగా జిల్లాలో నెల కొన్న బిన్న వాతావరణం ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. ఇంట్లో ఉండలేం.. బయట తిరగలేం.. అన్నట్లుగా మారింది. భానుడు వేసవి తలపించేలా భగభగ మండి పోతున్నాడు. జనం బయటకు రావాలంటేనే భయపడుతున్న పరిస్థితి ఏర్పడింది. ఐదు రోజుల నుంచి మరింత దారుణంగా మారిన ఈ పరిస్థితుల్లో చిన్నారులు, వృద్దులు అల్లాడిపోతు న్నారు. దీనికి తోడు గ్రామీణ ప్రాంతాల్లోని కరెంటు కోతలు ఇబ్బంది పెడుతున్నాయి. వేసవి చివరిలో కురిసిన వర్షాలతో ఖరీఫ్‌పై ఆశలు పెంచుకున్న అన్నదాతలు ప్రస్తుత కాలాన్ని చూసి దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వెదలు, నారుమడులు ఎండుముఖం పడుతున్నాయి. వాటిని కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. ఎండలు మండే రోహిణి కార్తెలో జిల్లాలో విస్తారంగా వర్షాలు కురిసి అనంతరం ఎండలు మండిపోతున్నాయి. మే లో 53.0 మి.మీల సాధారణ వర్షపాతానికి ఏకంగా 103 మి.మీ కురిసింది. సాగుకు ఉత్సాహంగా సిద్ధమైన రైతులు భూములను సిద్ధం చేశారు. ఆ తరువాత జూన్‌లో బెట్ట వాతావరణం నెలకొంది. ఈ నెలలో 58మి.మీ సాధారణ వర్షపాతం కాగా దాదాపు 35శాతం లోటుతో కేవలం 37.4 మి.మీల వర్షపాతం మాత్రమే పడింది. అది కూడా పంటల సాగుకు ఉపకరించలేదు. ఇక జులైలో 87.9మి.మీ సాధారణ వర్షపాతానికి 102.2మి.మీల కురిసిన అందులో మూడంతులకు పైగా జులై 20తరువాత మూడు నాలుగు రోజులు పడింది. ఆ లోపు పంటల సాగు ముందుకు సాగకపోగా ఆ వర్షాల అనంతరం రైతులు పంట సాగు కోసం భూములను సిద్ధం చేయడం ప్రారంభించారు. అయితే తిరిగి 15 రోజులుగా జిల్లాలోని అత్యధిక ప్రాంతాల్లో వాన జాడ కరువైంది. ఎండలు మండిపోతున్నాయి. జులై, ఆగష్టు నెలలో ఎన్నడూ లేని విధంగా మారిన భిన్న వాతావరణానికి జనాలు జ్వరాలతో అనేక మంది ఆసుపత్రులకు వరుస కడుతున్నారు. జిల్లాలో సగటు ఉష్ణోగ్రతలు గరిష్టం 35-36 డిగ్రీల పైనే నమోదు అవుతున్నాయి.

# దర్శి అభివృద్ధి వైపు పరుగులు

### - సీఎం చంద్రబాబు హామీల అమలకు కలెక్టర్ తమీమ్ అన్సారియాతో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ భేటీ

**దర్శి, ఆగస్టు 6, ప్రభాతవార్త**

అభివృద్ధి కార్యక్రమాల అమలుకు కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని డాక్టర్ లక్ష్మి విన్నపం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దర్శి పర్యటన సందర్భంగా దర్శి ప్రాంత అభివృద్ధికి వచ్చిన హామీల అమలుకు కార్యచరణ సిద్ధం చేసేందుకు దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జీ పార్టీ లక్ష్మీ జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాతో భేటీ అయ్యారు. ఒంగోలులోని కలెక్టర్



బంగ్లాలో బుధవారం కలెక్టర్‌ను డాక్టర్ లక్ష్మీ మర్యాదపూర్వకంగా కలుసుకుని దర్శిలో సీఎం పర్యటన విజయవంతం చేసినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గంలోని సీఎం చంద్రబాబుకు ఇచ్చిన అభివృద్ధి కార్యక్రమాలు హామీల అమలుపై సుదీర్ఘంగా చర్చించారు. దర్శి పట్టణంలో, దొనకొండ, కురిచేడు మండలాలకు తాగునీరు అందించే నెదర్లాండ్ స్కీం ఫిల్టర్ బెడ్లు తక్షణమే మరమ్మతులు చేసి తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను డాక్టర్ లక్ష్మీ కోరారు. మొత్తం తొమ్మిది ఫిల్టర్ బెడ్లో కేవలం రెండు మాత్రమే పని చేస్తున్నాయని మిగిలిన ఏడు మరమ్మతులు అవసరమని అందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని డాక్టర్ లక్ష్మీ కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా సీఎం ఇచ్చిన హామీల అమలులో భాగంగా 17 కోట్ల నిధులతో చేపట్టనున్నట్లు డిగ్రీ కళాశాల పక్కా భవనాల నిర్మాణానికి కూడా అంచనాల రూపొందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను కోరనున్నట్లు డాక్టర్ లక్ష్మీ ఈ సందర్భంగా వివరించారు. అదే విధంగా ఐదు కోట్లతో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం, ఎస్సీ కాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణం, డ్రైన్ల నిర్మాణం, దర్శి హైస్కూల్ ఫ్లోరింగ్ మరమ్మత్తుల పనులను చేపట్టాలని కలెక్టర్‌ని డాక్టర్ లక్ష్మీ కోరారు. రెండున్నర కిలోమీటర్లు రోడ్లు, 7 కిలోమీటర్ల డ్రైన్లు, 90 మందికి ఇళ్ల పట్టాలు, తూర్పు వీరాయపాలెం నుండి శామంతపూడి వైపు వెళ్లే రోడ్డు నిర్మాణం, కల్వర్టు నిర్మాణం తదితర అభివృద్ధి కార్యక్రమాలను తక్షణమే ప్రారంభిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు వివరించారు. అదే విధంగా దొనకొండ మండలంలోని ఆరవెల్లిపాడు గ్రామంలో 130 మందికి తల్లికి వందనం నిధులు సాంకేతిక కారణాల వల్ల నిలిచిపోవడంతో తక్షణమే ఆ సమస్య పరిష్కారానికి కలెక్టర్‌తో మాట్లాడి పరిష్కరించారు. అదే విధంగా నియోజకవర్గంలో అంగన్‌వాడీ భవనాలు అసంపూర్తిగా ఉన్న పనులు, త్వరలో ప్రారంభించనున్న ఇంటర్ నేషనల్ డ్రైవింగ్ పై సుదీర్ఘంగా చర్చించి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి దర్శిలో అభివృద్ధికి సహకరిస్తున్న జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా కి డాక్టర్ లక్ష్మీ ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. లక్ష్మీ ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో డాక్టర్ లక్ష్మీతో పాటు నియోజకవర్గ టీడీపీ నేతలు నవ్వులూరి విద్యాసాగర్, బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, నాగులపాటి శివకోటేశ్వరరావు ఉన్నారు.




Main tab page 6_Main tab page 6.qxd 8/7/2025 12:57 AM Page 1



## విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి - కదిరి పార్థసారథి

**సీఎస్‌పురం, ఆగష్టు 6, ప్రభాతవార్త**

విద్యార్థులు చెడు అలవాట్లకు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి అన్నారు. బుధవారం కదిరి






బాబురావు వ్యవసాయ కళాశాలలో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## పురిటి పిల్లలకు తల్లిపాలే శ్రేయస్కరం

**సీఎస్‌పురం, ఆగష్టు 6, ప్రభాతవార్త**



పురిటి పిల్లలకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కే.దేవకృపావరం అన్నారు. మండలంలోని పెదరాజుపాలెంలో బుధవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ కృపావరం మాట్లాడుతూ ముర్రుపాలలో వ్యాధి నిరోధకశక్తి అధికంగా ఉంటుందని, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలను బిడ్డకు తాగించడం ద్వారా వ్యాధినిరోధక శక్తి అధికంగా ఉండి చిన్నా చితక వ్యాధులకు పురిటిపిల్లలు దూరంగా ఉంటారన్నారు. గర్భిణులు, బాలింతలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. అదే విధంగా బాల్య వివాహాల వల్ల అనర్థాలు వివరించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం శివప్రసాద్, ఉపాధ్యాయురాలు భార్గవి, సరళాదేవి, అంగన్‌వాడీ కార్యకర్త, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన అవసరం

**తాళ్లూరు, ఆగష్టు 6, ప్రభాతవార్త**



ప్రతి ఒక్కరికి సమాచార హక్కు చట్టంపై అవగాహన అవసరమని జడ్పీటీసీ మారం వెంకటరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సచివాలయం పరిధిలోని ప్రజలందరికి సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎంపీడీఓ దారా హనుమంతరావు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండి అర్జీదారుడు అడిగిన సమాచారాన్ని నిర్ణీత సమయంలో ఇవ్వాలని చెప్పారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బి.ప్రసాదరావు, ఎంఈఓ సుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నాలుగు మండలాల జేవీవీ నూతన కార్యవర్గం ఏర్పాటు

**కొనకనమిట్ల, ఆగష్టు 6, ప్రభాతవార్త**



పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి, దర్శి మండలాల జనవిజ్ఞాన వేదిక నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఏర్పాటైంది. పొదిలి మండలం అధ్యక్షులుగా జే.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా వి.వెంకటేష్, కొనకనమిట్ల మండల అధ్యక్షులుగా పీవీ కొండయ్య, ప్రధాన కార్యదర్శి టి.నరసింహారావు, మర్రిపూడి మండల అధ్యక్షులుగా పి.ఆంజనేయ చౌదరి, ప్రధాన కార్యదర్శిగా సీహెచ్ రామారావు, దర్శి మండల అధ్యక్షులుగా వి.రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బి.విజయభాస్కర్‌లతో పాటు ఆయా మండలాల్లో కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి బి.దేవప్రసాద్ తెలిపారు.

## పంటలకు ఇన్సూరెన్స్ చేసుకునేందుకు 14వరకు గడువు

**రాచర్ల, ఆగష్టు 6 ప్రభాతవార్త**



రైతులు ఫసల్ భీమా యోజన కింద పంటలకు ఇన్సూరెన్స్ చేసుకోవడానికి ఈనెల 14వ తేదీ వరకు గడువు ఉందని మండల వ్యవసాయ శాఖ అధికారి షేక్ మహబూబ్ బాషా అన్నారు. మండలంలోని మేడంవారి పల్లి, సోమిదేవిపల్లి గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన క్షేత్ర పరిశీలనలో భాగంగా గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించారు. అనంతరం రైతులతో సమావేశం నిర్వహించి ఏవో మహబూబ్ బాష మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం కింద మండలం నుండి 5042మంది రైతులకు ప్రభుత్వం మొదటి విడతగా రూ.7వేలను రైతుల ఖాతాలకు జమచేసిందని తెలిపారు. ఎవరికైనా నగదు జమ కానియెడల గ్రామాల్లోని వీఏఏలను సంప్రదించి పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. రైతులు సాగు చేసిన ప్రతి పంటను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ బి శ్రీనివాసరెడ్డి, సిబ్బంది రమేష్, శ్రావణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకవీడు ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**రాచర్ల, ఆగష్టు 6 ప్రభాతవార్త**



మండలంలోని ఆకవీడు ఉన్నత పాఠశాలలో రాచర్ల ఎస్సై పి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై పి కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు ఎక్కువవుతున్నాయని వాటిపట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మొబైల్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనంతరం పాఠశాల సిబ్బంది ఎస్సై పి కోటేశ్వరరావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం విజయభాస్కర్ రెడ్డి, ఏఎస్సై వై ఆదిశేషయ్య, మహిళా పోలీస్ అపర్ణ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైసిపిలో అసమ్మతి పోరు

**- పార్టీ సమావేశంలోనే బయటపడ్డ విభేదాలు**

**పుల్లలచెరువు, ఆగష్టు 6 ప్రభాతవార్త**



పుల్లల చెరువు మండల వైసిపిలో వర్గపోరు బహిర్గతమైంది. మండల కేంద్రంలో బుధవారం జరిగిన బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమం వేదికగా వైసిపిలో దాగి ఉన్న వర్గపోరు బట్టబయలైంది. రైస్‌మిల్లు ప్రాంగణంలో రెండు వర్గాలుగా నేతలు విడిపోయి ఒకరిపై ఒకరు భూతు విమర్శలు చేసుకుంటూ, వేదికను క్షణాల్లో గందరగోళంగా మార్చేశారు. ఒకరికొకరు మాటల దాడులు జరిపిన తీరు చూసి కార్యకర్తలు షాక్‌కు గురయ్యారు. మైక్ పట్టుకున్న కొందరు నేతలు కొందరిని స్టేజి మీదకు పిలవలేదని ఒక వర్గం ఎమ్మెల్యే ముందు తీవ్ర ఆరోపణలు గుప్పించగా, మరికొందరు వారిని నిలదీయడానికి సిద్ధమయ్యారు. సీనియర్ నాయకునిగా గతంలో మంత్రి సురేష్ వద్ద పెత్తనం చెలాయించిన ఒక నాయకుడు తనకు తగిన గౌరవం దక్కలేదని సమావేశం అనంతరం నిప్పులు చెరుగుతూ తన భార్యతో కలిసి వెళ్లిపోయిన ఘటన మండలంలో చర్చనీయాంశంగా మారింది. అతని వర్గం వారు అధిష్టాన వైఖరిని నాయకులపై పరుష పదజాలంతో దూషించి ఆగ్రహం వ్యక్తం చేశారు. మాపై మా నాయకుడిపై చిన్నచూపు చూస్తే ఊరుకునేదే లేదంటూ హెచ్చరించారు. ఈ ఘర్షణతో వైసిపిలో ఇప్పటివరకు దాగివున్న విభేదాలు బట్టబయలయ్యాయని కార్యకర్తలే గుసగుసలాడుకుంటున్నారు. మరోవైపు సభకు ప్రజలు కూడా పెద్దగా హాజరు కాకపోవడంతో కొద్దిసేపట్లోనే ఎమ్మెల్యే చంద్రశేఖర్ ప్రసంగం ముగించడం విశేషం.

## మహిళా ఉద్యమాన్ని మరింత శక్తివంతం చేయడమే ఐద్వా లక్ష్యం

**మార్కాపురంలో ఐద్వా 17వ మహాసభ - జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి**

**మార్కాపురం రూరల్, ఆగష్టు 6 ప్రభాతవార్త**



మార్కాపురం పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయంలో బుధవారం ఐద్వా మార్కాపురం పట్టణ 17వ మహాసభ ఉత్సాహభరితంగా జరిగింది. మొదటి ఐద్వా జెండాను ఐద్వా పట్టణ అధ్యక్షురాలు ఎస్కె రెహానా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవీ మాట్లాడుతూ సమాజంలో మహిళలు తీవ్రమైన వివక్ష, అణచివేత, హింసను ఎదుర్కొంటున్నారని, చట్టాల అమలు కోసం ఉద్యమపంథాలో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహిళలపై పెరుగుతున్న లైంగిక దౌర్జన్యం, గృహహింస, దోపిడి, సామాజిక బహిష్కరణ అంశాలపై వారు తీవ్రంగా విమర్శించారు. మహిళలకు స్వయంకృషి ఆధారంగా ఉద్యోగ అవకాశాలు, భద్రత కల్పించే విధంగా ప్రభుత్వ విధానాలు మారాలన్నారు. సామాజిక న్యాయం కోసం ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. తాగటానికి మంచినీళ్ళు, అందుబాటులో ఉండవు కానీ మద్యం మాత్రం గుడి, బడి అని తేడా లేకుండా ఎక్కడైనా బెల్ట్ షాపు పేరుతో విచ్చలవిడిగా షాపుల్లో మద్యం దొరకుతుందని అన్నారు. మద్యాన్ని నియంత్రణ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర నాయకురాలు ఝాన్సీపాల్ మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళలకు రక్షణ కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, స్కీమ్ వర్కర్స్ అందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని, వివక్షతకు గురవుతున్న మహిళలకు రక్షణ కల్పించి కఠినంగా చట్టాలను అమలు చేయాలని అన్నారు. పని ప్రదేశాల్లో లైంగిక వేదింపు నిరోధక కమిటీలు వేయాలని అన్నారు. మహిళా ఉద్యమాన్ని మరింత శక్తివంతం చేయడమే లక్ష్యంగా ఐద్వా పనిచేయాలని అన్నారు. ఈ మహాసభల్లో ఐద్వా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కె రెహానా, డి శారా, డి శివలక్ష్మి, సిహెచ్ ప్రమీల, గురమ్మ, ఎస్తేరమ్మ, హసీనా, సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం రఫీ, పట్టణ కార్యదర్శి పి రూబేన్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పెండింగ్‌లో ఉన్న జాబితా క్లియర్ చేయాలి

**- తహశిల్దార్ చిరంజీవి**

**మార్కాపురం రూరల్, ఆగష్టు 6 ప్రభాతవార్త**



పట్టణంలోని స్థానిక మండల రెవెన్యూ అధికారి కార్యాలయం నందు గ్రామ రెవెన్యూ అధికారులకు గ్రామ వ్యవసాయ సహాయకులకు అన్నదాత సుఖీభవ పెండింగ్ జాబితాపై బుధవారం సమావేశం నిర్వహించడం జరిగింది. తహశిల్దార్ చిరంజీవి మాట్లాడుతూ చనిపోయిన రైతుల పెండింగ్ డేటా, మిస్ మ్యాచ్ ఆధార్, లిటిగేషన్ ల్యాండ్ రైతుల జాబితాను గ్రామ సభలు నిర్వహించి రైతుల సహకారంతో పెండింగ్‌లో ఉన్న జాబితా క్లియర్ చేయవలసిందిగా ఆదేశించడం జరిగింది. రైతులకు వారి పరిధిలోని సచివాలయాలలోని డిజిటల్ అసిస్టెంట్ దగ్గర అప్లికేషన్ పెట్టుకోవాల్సిందిగా తెలియజేయమని కోరారు. మండల వ్యవసాయాధికారిణి కె బుజ్జిభాయ్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత ఉండి లబ్ధి పొందని వారు రైతు సేవా కేంద్రాలలో గ్రీవెన్స్ రైజ్ చేయించుకోవలసిందిగా కోరారు.

### రాయవరంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

మండలంలోని రాయవరం, గోగులదిన్నె గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నదాత సుఖీభవ పెండింగ్ జాబితాను రైతులకు చదివి వినిపించడం జరిగింది. పట్టాదారు పాస్ పుస్తకంకు ఆధార్ లింకు అవ్వని రైతులు వెంటనే మీ గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి ఆధార్ లింక్ చేయించుకుని, రైతు సేవా కేంద్రాలలో గ్రీవెన్స్ పెట్టుకోవలసిందిగా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## మార్కాపురంలో ఉచిత కంటి శుక్లముల పరీక్షల వైద్య శిబిరం

**మార్కాపురం రూరల్, ఆగష్టు 6 ప్రభాతవార్త**



పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ నందు బుధవారం మార్కాపురం జాతీయ అంధత్వ నివారణ సంస్థ, శంకర కంటి ఆసుపత్రి పెద్దకాకాని వారు వాసవి క్లబ్స్ మార్కాపురం సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి శుక్లముల వైద్య పరీక్ష జరిపినట్లు జోన్ చైర్‌పర్సన్ కందూరి రవికుమార్, వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణలు ఒక ప్రకటనలో తెలిపారు. మార్కాపురం పరిసర గ్రామాల నుంచి దాదాపు 215మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.అందులో 96మందికి శుక్లం ఆపరేషన్ (ఐఒఎల్) అవసరమని శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది నిర్ధారించారు. వీరందరికీ ఉచితంగా బస్సు సదుపాయం, ఆపరేషన్, మందులు, కంటి అద్దాలు, భోజన వసతి సదుపాయాలు ఉచితంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగూరి వెంకటేశ్వర్లు, గుర్రం రామారావు, గాజులపల్లి ఆంజనేయులు, ప్రసాద్, గార్లపాటి రామకృష్ణ, పాదర్తి హరికృష్ణ, దోగిపర్తి బాబు, ఎస్ చలపతి రావు, ఎంపిహెచ్ఈఓ ఏ గురుస్వామి, ఆప్తామాలిక్ ఆఫీసర్ సువర్ణ స్టాఫ్ నర్స్, శంకర కంటి వైద్యశాల సిబ్బంది డి రాంబాబు, ఏ రవికాంత్, టెక్నిషియన్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో టీడీపీలో భారీ చేరికలు

**- వైసీపీ హామీల అమలు మోసమే.. విశ్వాసంతో ఉన్నవారు మోసపోయారు**

**- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**

**మార్టూరు, ఆగష్టు 6, ప్రభాతవార్త**



గత వైసీపీ ప్రభుత్వం ప్రజలను ఆకర్షించడానికి ఇచ్చిన హామీలన్నీ మోసమేనని, చివరికి వైసీపీపై విశ్వాసం ఉంచిన ప్రతి ఒక్కరు మోస పోయారని పేర్కొన్నారని, ఆ పార్టీ కార్యకర్తల విశ్వాసం సైతం కోల్పోయిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం మార్టూరు మండలంలోని ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో వైసీపీ నేతలు భారీగా టీడీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే అన్ని ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్లు కూడా వచ్చే అవకాశం లేదన్నారు. గత ఐదేళ్ల వైసీపీ విధ్వంస అరాచక దౌర్జన్య పాలనతో ప్రజలు పూర్తిగా విసిగిపోయారన్నారు. వైసీపీ పాలనలో సొంత గ్రామాలను కూడా అభివృద్ధి చేసుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. అధికార పార్టీ పదవుల్లో ఉన్న నేతలకే ఈ స్థితి వచ్చిందని ఎద్దేవ చేశారు. శక్తికి మించి కష్టపడిన కార్యకర్తలు, నాయకులను కూడా ఆ పార్టీ పట్టించుకోలేదని విమర్శించారు. టీడీపీ వైపు ఆకర్షితమవుతున్న వైసీపీ నేతలు, పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు గౌరవం ఇస్తామన్నారు. పార్టీల వివక్ష లేకుండా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసే దిశగా చేస్తామన్నారు. అభివృద్దే మా ఏకైక లక్ష్యం అని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో చిమ్మిరిబండ నుండి జంపని వీరయ్యతో పాటు వల్లెపు మణి, కట్టా వీరాంజనేయులు, అంబటి వెంకటరావు, కట్టా శ్రీనివాసరావు, పల్లపు సాంబశివరావు, దుడ్డు జాంబయ్య, దుడ్డు యోహోషువ, కట్టా శ్రీనివాసరావు, వెంకయ్య, బత్తుల శ్రీనివాసరావు, పఠాన్ మక్తార్, షేక్ కరిముల్లా, షేక్ మస్తాన్‌వలి, దర్శి జయబాబు, షేక్ హిమాంబసా, దుడ్డు నాగయ్య, షేక్ నాగూర్ భాష, కట్టమూడి శివయ్య, గన్నవరపు బ్రహ్మానందం, అచ్చి ఆంజనేయులు, షేక్ మౌలాలి, గోరంట్ల సాంబయ్య, అచ్చి ఆంజనేయులు, కట్టా వెంకటేశ్వర్లు, ముక్తిపాటి శ్రీనివాసరావు, బత్తుల రమేష్, కొండమూరి గురవయ్య తదితరులు పార్టీలో చేరారు. లక్కవరం గ్రామం నుంచి గ్రామ సర్పంచ్ అట్లూరి జెస్సిబాబుతో పాటు వెంకటరావు, శేషయ్య, మోషే, మరియబాబు, శ్రీను, ఆత్మ, జకరయ్య, శ్యాంబాబు, మాగయ్య, విజయ్, ఆనందరావు, బాబురావు, రత్నరాజు, రామారావు, శాంసన్, ఏసురత్నం, వెంకటరాజు, పేరయ్య, కమలయ్య, రామ సుబ్బయ్య, గద్దె మరియబాబులు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. నాగరాజుపల్లి గ్రామానికి చెందిన వైసీపీ మండల సీనియర్ నేత కాపు నాయకుడు దాసం హనుమంతరావుతో పాటు వైసీపీకి చెందిన నాగరాజుపల్లి గ్రామానికి చెందిన జడ శ్రీను, దాస శేషయ్య, దాసం సింగయ్య, దాసం ఆంజనేయులు, యమాల శ్రీనివాస్, నాగళ్ళ వెంకట ప్రసన్న, షేక్ మహమ్మద్ బుడే సాహెబ్, తేజ, మిండకంటి గోపి, జడ ప్రసాద్, దాసమ్ అంజయ్యలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంత్రి పర్యటన వివరాలు

**అద్దంకి, ఆగష్టు 6 ప్రభాతవార్త**

రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ గురువారం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఉదయం 10గంటలకు జె.పంగులూరు మండలం ముప్పవరం గ్రామం, 10.30గంటలకు జాగర్లమూడివారిపాలెం, 11గంటలకు కొరిశపాడు మండలం పి.గుడిపాడు, మధ్యాహ్నం 12గంటలకు సంతమాగులూరు మండలం పుట్టావారిపాలెంలోని మంత్రి అతిధి గృహంలో ఏర్పాటు చేసే కార్యక్రమాలలో మంత్రి పాల్గొంటారని ఆయన కార్యాలయం విడదల చేసిన ప్రకటనలో తెలిపారు.

## సేంద్రీయ సాగు పద్ధతుల ద్వారా వ్యవసాయం లాభసాటి- ఎ.ఒ.

**అద్దంకి, ఆగష్టు 6 ప్రభాతవార్త**



సేంద్రీయ సాగు పద్ధతుల ద్వారా వ్యవసాయం లాభసాటిగా ఉంటుంది అని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకట కృష్ణ తెలిపారు. కలవకూరు, సింగరకొండ పాలెం గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ ప్రతి రైతు కనీసం ఒక్క ఎకరా అయిన రసాయన రహిత సేద్యానికి సన్నద్ధం కావాలని సూచించారు. రసాయన రహిత ఉత్పత్తులకు బహిరంగ విపణి లో మంచి ధర లభిస్తున్నది తెలిపారు. రసాయన అవశేషాలు కలిగిన ఆహార పదార్థాలు తినడం వలన చిన్న వయస్సు లోనే దీర్ఘకాలిక వ్యాధులకి గురవుతున్నారని తెలిపారు. అన్నదాత సుఖీభవ అమోంట్ పడని వారు గ్రీవెన్స్ నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి రైతు ఈ పంట నమోదు తప్పనిసరి గా చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు సీత,ప్రత్యూష,వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చుండూరు నరమేధంలో హంతకులు ఎవరు?

**- దళిత నేత నీలం నాగేంద్రం**

**అద్దంకి, ఆగష్టు 6 ప్రభాతవార్త**



చుండూరు దళిత నరమేధంలో అందరూ నిర్దోషులైతే మరి హంతకులు ఎవరని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ప్రశ్నించారు. బుధవారం అద్దంకిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో నీలం నాగేంద్ర మాట్లాడుతూ అంతకముతా నరమేధం జరిపి 34 సంవత్సరములైన నేటికీ న్యాయం జరగలేదన్నారు. అప్పటి గుంటూరు జిల్లా చుండూరులో విద్యావంతులు ఉద్యోగస్తులు అధికంగా నివసించే చుండూరు మాలపల్లి పై చుట్టుపక్కల గ్రామాలకు చెందిన హంతకముట పోలీసుల సాయంతో మారణకాండ సృష్టించి 8 మంది మాలలని ఊచకోత కోశారన్నారు. చుండూరు మాలపల్లె ను చుట్టుముట్టి కత్తిపీటలు గడ్డపారలు సహా ఇళ్లలో లేకుండా తీసుకెళ్లారన్నారు. ఇళ్ళలో ఉన్న మగవారిని పోలీసులు తరుముకుంటే పొలాల వైపు వెళ్లిన నిరాయుధులైన మాలలను హంతక ముఠాలు వెంటాడి వేటాడి చంపారన్నారు. మాలల శవాలను నిర్దాక్షి ణ్యంగా తుంగభద్రా నదిలో పడవేశారన్నారు. హంతకు ముఠాకు కొమ్ము కాశిన వారు మూడు రోజులపాటు శవాలను కూడా తుంగభద్ర కాలవ నుండి తీయలేదన్నారు. చుండూరు మాలల మారణ కాండ పై కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించి న్యాయం కొరకు ఆందోళన కూడా జరగకుండా నిరంకుశ పాలన సాగించిందన్నారు. మాలల శవాలను చుండూరు నడిబొడ్డులో ఖననం చేసి మాలల సమాధులకు రక్త క్షేత్రమని దళిత ఉద్యమ నేత కత్తి పద్మారావు దళిత ఉద్యమ జ్వాల వ్యాపింప చేశారన్నారు. చుండూరు ఉద్యమంలో దళితులతో కలిసి ఆనాటి పీపుల్స్ వార్ పార్టీ చుండూరు అగ్రకులాల ఇల్లు దహనం చేశారాన్నరను. చుండూరు బాధితులకు న్యాయం జరగాలని చుండూరు లోనే నిరాహార దీక్ష చేస్తున్న కొమ్మర్ల అనిల్ కుమార్ ను కాల్చి చంపారన్నారు. విశ్వవిద్యాలయాల్లో దళిత విద్యార్థుల పైన పోలీస్ దాడులు జరిపించారన్నారు. చుండూరు దళితుల రక్తపు ధారలే జాతీయ ఉద్యమంగా మారి దేశవ్యాప్త దళిత ఉద్యమాలకు చుండూరు దిక్సూచిగా నిలిచిందని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్ర చుండూరు మృత వీరులకు నివాళులు అర్పించారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాల మహానాడు అద్దంకి నియోజకవర్గ అధ్యక్షులు అంకం కిరణ్ కుమార్, యానాది సంఘం అద్దంకి నియోజకవర్గం అధ్యక్షులు ఆదినారాయణ, శ్రీనివాసరావు, బద్రి వెంకట్రావు మాల మహానాడు జిల్లా కార్యదర్శి కాకుమాను, హనుమంతరావు సురేష్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## సంతమాగులూరులో ఘనంగా తల్లి పాల వారోత్సవాలు

**- ప్రాథమిక వైద్యశాలలో తల్లీ బిడ్డల గదిని ప్రారంభించి, మొక్కలు నాటిన ఏఎంసీ చైర్మన్ టీ.రమేష్**

**సంతమాగులూరు, ఆగష్టు 6, ప్రభాతవార్త**



సంతమాగులూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు,మరియు ట్రీ ప్లాంటేషన్ ప్రోగ్రాము ఘనంగ జరిగాయి.ఈ కార్యక్రమానికి సీడీపీఓ సుధ అధ్యక్షత వహించగా ముఖ్య అతిధులుగా సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ మిటి చైర్మన్ తేలప్రోలు రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీడీపీఓ సుధ మట్లాడుతూ కొత్తగ గర్భము ధరించిన మహిళలకు ముందుగానే తల్లి పాల ప్రముఖ్యాను తెలియజేయలని మరియు బిడ్డ పుట్టిన తర్వాత గంట లోపు ముర్రుపాలు తాగేలా అంగన్వాడి కార్యకర్తలు తెలియజేయాలని చెప్పారు. బ్రెస్ట్ ఫీడింగ్ గురించిప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ నిర్మల్ కుమార్ మట్లాడుతూ తల్లిపాలు ఇవ్వడం వలన తల్లికి మరియు బిడ్డకు ఇద్దరికీ ఆరోగ్యమని, రొమ్ము క్యాన్సర్, సర్వేటికల్ క్యాన్సర్ వంటివి రావు తల్లి పాలు ఇవ్వడం వల్ల పిల్లలకు తెలివితేటలు బాగుంటాయి అని చెప్పారు. అలాగే బిడ్డకు పాలు ఇచ్చేటప్పుడు తల్లి పరిసుబ్రత పాటించటం వలన బిడ్డలు వ్యాధి బారిన పడకుండా ఉంటారు అని తెలియజేశారు.సంతమాగులూరు మండల ఏఎంసి చైర్మన్ టి రమేష్ గారు తల్లిపాల వారోత్సవాల గురించి మాట్లాడుతూ పుట్కొటన బిడ్డలకుతల్లిపాలు జన్మాంతం వ్యాదులు సోకకుండా సంజీవనిగా పనిచేస్తాయన్నారు. తదుపరి సంతమాగులూరు ప్రాజెక్టు ప్రాంగణంలో తల్లిపాలవారోత్సవములు సందర్భంగా మొక్కలు నాటడం జరిగింది..ఈ సందర్భంగా పి రమేష్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. సి.డి.పి.ఓ సుధా సూపర్వైజర్స్ మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంతమాగులూరులో తల్లిపాలు ఇచ్చు గది ప్రారంభం



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంతమాగులూరులో తల్లిపాలు ఇచ్చు గదిని ఏఎంసీ చైర్మన్ టి రమేష్ , ప్రాజెక్టు డైరెక్టర్ బాపట్ల రాధా మాధవి లు ప్రారంభించారు. అనంతరం ప్రాజెక్టు డైరెక్టర్ రాధా మాధవి ప్రాజెక్ట్ సమావేశంలో మాట్లాడుతూ అంగనవాడి సెంటర్స్ పరిశుభ్రంగా ఉండాలని, అన్ని రిజిస్టర్లు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని చెప్పారు. పుర్వాప్రాథమిక విద్య సక్రమంగా నిర్వహించాలని తెలియజేశారు. అదేవిధంగా అంగన్వాడీ సెంటర్లకు వేసే కోడిగుడ్లకు కలర్ కోడ్ ఇవ్వడం లేదని దిని గురించి సి.డి.పి.ఓ తగిన చర్యలు తీసుకోవాలని సూచించారను. ప్రాజెక్ట్ మీటింగ్లో సి.డి.పి.ఓ సుధా మట్లాడుతూ లోపపోషణ పిల్లల గురించి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో చక్కగా వివరించారు. ఈ మీటింగ్ లో సెక్టార్ సూపర్ వైజార్లు మరియు ప్రాజెక్ట్ పరిధిలోని సంతమాగులూరు, బల్లికురవ మండలాలల నుండి అంగన్వాడి కార్యకర్తలు అందరు పాల్గొన్నారు.

## అధికారం కోసం అబద్దపు హామీలు

**- ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్**

**పుల్లలచెరువు, ఆగష్టు 6 ప్రభాతవార్త**



అధికారం చేజిక్కించుకోవడం కోసం అమలు సాధ్యం కానీ అబద్దపు హామీలతో రాష్ట్ర ప్రజలను చంద్రబాబు మోసం చేశాడని నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని పుల్లలచెరువులో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంద్రశేఖర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఎస్సీ, ఎస్టీ బీసీలకు మైనార్టీలకు 50 సంవత్సరాలకే పెన్షన్, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి లాంటి ఎన్నో పథకాలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం పరిపాలన కంటే వైసీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులకు పాల్పడుతూ తప్పుడు కేసులు బనాయించేందుకు ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారని విమర్శించారు. 20 లక్షల ఉద్యోగాలు, వాలంటీర్లకు 10 జీతం ఇస్తానని చెప్పి..చివరికి వారికి కనీసం ఉద్యోగం లేకుండా పీకేసారన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలకు కూటమి ప్రభుత్వానికి బుద్ధిచెబుతారన్నారు. ఈ సందర్భంగా నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రజలకు వివరించి క్యూ ఆర్ కోడ్లతో కూడిన కరపత్రాలను గ్రామస్తులకు పంచారు.కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## ఈ పంట నమోదు చేయించుకోవాలి

**ముండ్లమూరు, ఆగష్టు 6, ప్రభాతవార్త**

ముండ్లమూరు మండలంలోని నూజిళ్ళపల్లి, శంకరాపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఏ.తిరుమలరావు మాట్లాడుతూ రైతులందరూ వేసి ప్రతి పంటకు ఈ పంట ద్వారా పంట నమోదు చేయించుకోవాలన్నారు. అలాగే పంట భీమా నమోదు చేయించుకోవాలని కోరారు. ప్రతి రైతు పొలం పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ నెంబరుతో పాటు పంట సాగు ధృవీకరణ పత్రం దగ్గర్లోని మీ సేవ కేంద్రం లేదా సీఎస్‌సీ సెంటర్లో నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ

Main tab page 5_23_Main tab page 5_23.qxd 8/7/2025 12:57 AM Page 1



## చుండూరు మృతవీరులకు ఘన నివాళి

**టంగుటూరు, ప్రభాతవార్త**



టంగుటూరు బొమ్మల సెంటర్ నందు రాష్ట్ర మాల ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో జరిగినటువంటి ప్రత్యేక సమావేశంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద చుండూరు మృత వీరులకి, అదే విధంగా ప్రజా యుద్ధ నౌక గద్దర్ కి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తుల్లిబిల్లి అశోక్‌బాబు మాట్లాడుతూ చుండూరులో దళితులు చదువుకొని, ఒకరి కింద పనికి పోకుండా ఆత్మగౌరవంతో బ్రతకడం ఇష్టం లేని, చూడలేని దుర్మార్గపు అగ్రవర్ణ భావజలం కలిగినటువంటి చుండూరు రెడ్లు, ఆ రోజు ఎనిమిది మంది మాలలని అత్యంత కిరాతకంగా పైశాచికంగా చంపటం సభ్య మానవ సమాజమే తలదించుకునేలా చేసిందని, అలాంటి చుండూరులోనే దళిత ఉద్యమం పోరాటంతోనే ఈ దేశ చరిత్రలో ఎక్కడా జరగని విధంగా, ఎక్కడైతే అన్యాయం జరిగిందో.. అదే ఊర్లో కోర్టు పెట్టించి న్యాయం కోసం పోరాడిన చరిత్ర మాలలదని అశోక్‌బాబు గుర్తు చేశారు. చుండూరు కేసులో మొత్తం పదిమంది చంపడితే ముక్కలుగా నరికి తుంగభద్రా నదిలో వేస్తే జస్ట్ నరసింహారెడ్డి చనిపోయిన మృతుల్ని ఎవరు చంపలేదంటూ దుర్మార్గమైనటువంటి తన యొక్క వైఖరికి న్యాయవ్యవస్థ మీద ప్రజలకు సందేహం కలిగేలాగా చేసిందని, అలాంటి వ్యక్తులు న్యాయ వ్యవస్థలో ఉండటానికి తావు లేదు అని గద్గస్వరంతో హెచ్చరించారు. ఎవరు చంపకపోతే ఆ యొక్క శవాలు ముక్కలు, ముక్కలుగా ఎలా అయ్యాయని కనుకనే నేటికి న్యాయం కోసం ప్రజలు ఉద్యమాల బాట పడుతున్నారని గుర్తు చేశారు. ఇదే సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ ఆగస్టు 6న ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్న యొక్క వర్ధంతిని జరుపుకోవడం చిరస్మరణీయమని గద్దర్ విద్యావంతుడైనప్పటికి మంచి ప్రతిభావంతుడైనప్పటికి ఈ యొక్క సమాజంలో ఉన్నటువంటి అసమానతను పొగ్గేట్టే వరకు తన కాలి గట్టిన గజ్జిని గాని తన యొక్క దిక్కార పతాక స్వరాన్ని గాని చనిపోయేదాకా ఆపకుండా ప్రజల కోసమే తన గల విప్పిన గొప్ప పోరాట వీరుడు గద్దర్ అన్నా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రిపబ్లిక్ అని పార్టీ అధ్యక్షులు దాసరి చెన్నకేశవులు ఈ క్రాంతి రాజు గౌతం బ్రహ్మయ్య ఆర్తి, దళిత ప్రజా సంఘాల నాయకులు పాల్గొని చుండూరు మృతవీరులకు గద్దర్ అన్నకు ఘన నివాళులర్పించారు.

## కూటమి పాలనలో పేదల కుటుంబాలకు ఆర్థిక భరోసా

**సీఎస్‌పురం, ఆగస్టు 6, ప్రభాతవార్త**



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదల కుటుబాల్లో ఆర్థిక భరోసానిస్తున్నాయని టీడీపీ మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో సుపరిపాలన- తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవ్వాతాతలకు రూ.4వేలు పెన్షన్, రైతులకు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేద విద్యార్థులకు బాసటగా తల్లికి వందనం పథకం ద్వారా పిల్లలందరికి ఒక్కొక్కరికి రూ.13వేలు నగదు అందజేసి భరోసా నిచ్చిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ఈ సందర్భంగా పథకాల పత్రాలను ఇంటింటికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, విశ్రాంత స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు, సింగిల్ విండో అధ్యక్షులు సీహెచ్ వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు ఎన్.సీ మాలకొండయ్య, అట్లూరి రామకృష్ణమరాజు, మాజీ ఎంపీటీసీ ఆలా తిరుపతయ్య, పోకల మాల్యాద్రి, క్లస్టర్ ఇన్‌ఛార్జీ కోనంకి వెంకటరామయ్య, టీడీపీ ఒంగోలు పార్లమెంటు అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్ భాషా, పలపర్తి వెంకటేశ్వర్లు, కామనబోయిన వెంకటస్వామి, చావా చంద్రశేఖర్, బండారు వెంకటరామయ్య, బత్తుల శ్రీనివాసులు, మామిడాల మధు, షేక్ ఖలీల్, చందలూరి బాలకాశయ్య, కోటగిరి ప్రసాద్, కామనబోయిన సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం - ఇన్‌ఛార్జీ దద్దాల

**కనిగిరి, ఆగస్టు 6, ప్రభాతవార్త**



పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక ముంగిట ఓటమి భయంతో బరితెగించి నల్లగొండువారిపల్లెలో బీసీ నేత, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వైఎస్సార్‌సీపీ నేత వేల్పుల రాముతో పాటు పలువురు పార్టీ నాయకుల మీద టీడీపీ వారు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ఓడిపోతారనే భయంతో మా నాయకుల మీద దాడి చేస్తున్నారని, కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే ఖూనీ చేస్తోందని ఆయన ధ్వజమెత్తారు. ప్రజలకు ఏమి చేయాలి, రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే ఆలోచన పక్కన పెట్టి రెడ్ బుక్ పాలన నడిపిస్తున్నారు, కూటమి ప్రభుత్వంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ వర్గానికి చెందిన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై దాడికి దిగడం దారుణమని, ఒక శాసనమండలి సభ్యుడికి పోలీసులు కనీస భద్రత కల్పించలేదా..? అని ఆయన ప్రశ్నించారు. వాహనాలు ధ్వంసం చేసి, పెట్రోల్ పోసి నిప్పంటిస్తామంటూ అరాచకం సృష్టించారంటూ ఆయన మండిపడ్డారు. పులి వెందులలో శాంతి భద్రతలను కాపాడేందుకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ తక్షణ చర్యలు తీసుకోవాలని ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణ యాదవ్‌డిమాండ్ చేశారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

**పామూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త**




పుట్టిన బిడ్డకు తల్లిపాలు తాగించడం శ్రేయస్కరమని ఇన్‌ఛార్జీ సీడీపీఓ పి.లావణ్య అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ పి.లావణ్య , తహసీల్దార్ వాసుదేవరావు, ఎంపీడీఓ ఎల్.బ్రహ్మయ్య, డాక్టర్ రూబిన లు మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలు తప్పనిసరి ఇవ్వాలన్నారు. తల్లిపాలు శిశువుకు సులభంగా జీర్ణం అవుతాయని, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లుల్లో ఉన్న అపోహతో కొందరు మాతృమూర్తులు వారి బిడ్డలకు శ్రేష్ఠమైన తల్లిపాలను దూరం చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయని తెలిపారు. అందుకే ప్రపంచ ఆరోగ్య సంస్థ యూనియన్ తదితర అంతర్జాతీయ సంస్థలతో పాటు జాతీయ సంస్థలు తల్లిపాలు వారోత్సవాలు తెలియజేసేందుకు ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. తల్లిపాలు బిడ్డకు ఎంత వయస్సు వచ్చే వరకు ఇవ్వాలి, రోజుకు ఎన్ని సార్లు ఇవ్వాలి, తల్లి బిడ్డకు పాలు పుష్కలంగా ఇవ్వాలంటే తల్లులు ఎలాంటి ఆహారం తీసుకోవాలి వంటి వాటిపై అవగాహన కల్పించడం జరిగింది.

## బెల్టు షాపులు అరికట్టడంలో కూటమి ప్రభుత్వం విఫలం

**పామూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త**



బెల్టు షాపులను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ షమి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఐద్వా 8వ మండల మహాసభ పాత శారద విద్యాలయంలో కే.భానుమతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా షమీ మాట్లాడుతూ వైసీపీ సీసాలో కూటమి మద్యం ఏరులైపారుతుందన్నారు. రాజకీయ నాయకులు అండతో గ్రామాల్లో బెల్టు షాపులు జోరుగా కొనసాగిస్తున్నారన్నారు. నిత్యవసర వస్తువులు ధరలు ఆకాశన్నంటాయని వాటిని అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆమె అన్నారు. ఐద్వా జిల్లా నాయకురాలు ఉసా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ మహిళలు ఐక్యమైతే దేనినైనా సాధించగలమని అన్నారు. ఉపాధి హామీ పనులు ఆపడం వలన మహిళలకు కుటుంబాన్ని నడపటం కష్టంగా ఉందని ఆమె అన్నారు. ఉపాధి లేక యువత ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారన్నారు. మహాసభ కార్యక్రమంలో మదారమ్మ, ఖాదర్ ఉనేషా తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో తల్లిపాల వారోత్సవాలు

**పామూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త**



పామూరు మండలంలో పలుచోట తల్లిపాల వారోత్సవాలు ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ యారవ రమా శ్రీనివాస్ మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలు తాగించడం శ్రేయస్కరమని తల్లిపాలు శిశువుకు సులభంగా జీర్ణం అవుతాయని వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## ప్రపంచ తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ

**త్రిపురాంతకం, ఆగస్టు 6 ప్రభాతవార్త :**



మండలంలోని రాజుపాలెం బిసి అంగన్ వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బుధవారం ఐసిడిఎస్ సూపర్ వైజర్ హైమావతి ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృపావతి మాట్లాడుతూ తల్లిపాల యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలను అందించడం శ్రేయస్కరం అన్నారు. దీని ద్వారా పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రామసుబ్బయ్య, సిహెచ్ఓ జయంతి, ఏఎన్ఎం సంపూర్ణ లక్ష్మీ, మహిళా పోలీసు జయశ్రీ, అంగన్ వాడీ కార్యకర్తలు కొండమ్మ, సరస్వతి, సువర్ణ కుమారి, బాలమణి, ఆశా, సలోమి, తల్లులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 8న కంభం చెరువుకట్టపై తేరా తేజీ (గరిక తొక్కుడు)

**కంభం, ఆగస్టు 6 ప్రభాతవార్త**



చారిత్రాత్మక కంభం చెరువుకట్టపై ఈనెల 8వ తేదీ శుక్రవారం ముస్లీం సోదరులు తేరా తేజీ (గరిక తొక్కుడు) పండుగను జరుపుకోనున్నారు. కంభం పట్టణంతోపాటు రెండు రాష్ట్రాల నలుమూలల నుండి ముస్లీంలు కుటుంబ సమేతంగా కంభం చెరువుకట్టకు వచ్చి సాయంత్రం వరకు సరదాగా గడుపుతారు. నూతన వధువరులు పెళ్లినాటి దండలు చెరువు నీళ్లలో వదిలి తమ మొక్కులు తీర్చుకుంటారు. అలాగే పెళ్లికాని వారు చెరువు కట్టపై గరికని తొక్కుతారు. సందర్శకుల తాకిడితో శుక్రవారం కంభం చెరువు కట్టపై కోలాహలం నెలకొననుంది.

## బేస్తవారిపేట ఎంఈఓగా మధుసూధన్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

**బేస్తవారిపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త :**



బేస్తవారిపేట మండలానికి నూతన ఎంఈఓ-1గా మధుసూధన్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు బేస్తవారిపేట మండల ఎంఈఓ-1గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఈఓ మధుసూధన్ రెడ్డికి కంభం ఎంఈఓ సత్తార్‌తో పాటు పలువురు విద్యావేత్తలు శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంఈఓ మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగాౄషిచేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలి


**గిద్దలూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త :**



స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలని కోరుతూ బుధవారం గిద్దలూరు డివిజన్ విద్యుత్ డిఈ శేషగిరిరావుకు ప్రజా సంఘాల ఐక్య వేదికగా వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు టి ఆవులయ్య మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు వలన ప్రజలపై అదనపు భారాలు పడతాయన్నారు. ఈ పాటికి ట్రూ అప్ చార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపై చార్జీల బాదుడు వేస్తున్నారని విమర్శించారు. అదాని కంపెనీతో జరిగిన సెకి ఒప్పంధాలను రద్దు చేయాలని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు చేసిన వాగ్ధానం మేరకు విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రమాదకర విద్యుత్ సంస్కరణలు, చట్ట సవరణలు నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు జి రాజు, నరేంద్ర, డి రమణారెడ్డి, ఎస్‌కె బాష, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

## కాశినాయన ప్రసాద వితరణలో బిజేపి నాయకులు

**గిద్దలూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త :**



గిద్దలూరు పట్టణంలోని కాశినాయన దేవాలయములో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త నారాయణ రెడ్డి ప్రతి వారము నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో బిజేపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాశినాయన దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అప్పిశెట్టి ఉదయ్ శంకర్ మాట్లాడుతూ నారాయణ రెడ్డి కాశీనాయన ఆశ్రమంలో ప్రతి బుధవారం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతోమంది ఆకలి తీరుస్తూ మరికొంత మందికి స్ఫూర్తిగా నిలవడం మంచి శుభపరిణామమని తెలిపారు. కాశినాయన ఆశ్రమంలో ప్రతి వారం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న బిఎస్ నారాయణ రెడ్డిని బిజేపి నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, మాజీ ఎస్సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టేమల్ల పుల్లయ్య, పట్టణ బిజేవైఎం ఉపాధ్యక్షులు సంతోష్ కుమార్, మారుతీ ప్రసాద్, డి మహేష్, మునుగనూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రామాంజనేయపురంలో చోరీ


**బల్లికురవ, ఆగష్టు 6, ప్రభాతవార్త**



మండలంలోని రామాంజనేయపురం గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి సమయంలో గుంటుపల్లి గురుమూర్తి నివాస గృహంలో గుర్తు తెలియని దొంగలు ఇంటిలోనికి ప్రవేశించి బీరువా పగులగొట్టి, అందులోని 3 సవర్ల బరువు గల బంగారు ఆభరణాలు, 30 తులాల బరువు గల వెండి ఆభరణములు, రూ.1500 రూపాయలు నగదు దొంగిలించారు. చోరీ సమాచారం అందుకున్న సంతమాగులూరు సీఐ వెంకటరావు, ఎస్సై వై.నాగరాజు, రామాంజనేయపురంలోని గృహాన్ని సందర్శించారు. చోరీ సంఘటనపై ఎస్సై నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రానైట్ క్వారీ ప్రమాదంపై కరపత్రం ఆవిష్కరణ

**బల్లికురవ, ఆగష్టు 6, ప్రభాతవార్త**



గత ఆదివారం సత్య కృష్ణ గ్రానైట్ క్వారీలో ప్రమాదానికి గురై మరణించిన వారి కుటుంబాలకి రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు 50 లక్షలు, గాయపడిన వారికి రూ.20లక్షలు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నేత తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఏటా గ్రానైట్ క్వారీలలో పొట్ట చేత పట్టుకొని వలస వచ్చిన పొరుగు రాష్ట్రం కూలీలు దుర్మరణం పాలవుతున్నారన్నారు. ఒకరిద్దరు చనిపోతే ఆ విషయం బయటకు కూడా రాకుండా అధికారులు చేతులు తడుపుతూ క్వారీ యాజమాన్యాలు అమాయకుల ఉసురుతీస్తున్నారని ఆరోపించారు. ఆదివారం జరిగిన ప్రమాదంలో అసలు ఎంత మంది చనిపోయింది అధికారులకైనా తెలుసా అని ప్రశ్నించారు. సంఘటనా స్థలానికి మీడియాను సైతం అనుమతించకుండా పోలీసు అధికారులు నియంత్రించడం అనేక సందేహాలను కలిగిస్తుందన్నారు. ఎంవీ ఫౌండేషన్, హరిహరరెడ్డి మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. గ్రానైట్ క్వారీలలో కార్మికుల పట్ల కనీస ప్రమాణాలు పాటించకపోవడం అమానవీయ ఘటనగా పేర్కొన్నారు. పలువురు సీఐటీయు నేతలు మాట్లాడుతూ బల్లికురవ, గురిజేపల్లి గ్రానైట్ క్వారీలలో ప్రతి ఏటా 20 మందికి పైగా అభాగ్యులు క్వారీ దుమ్ము, ధూళిలో కలిసిపోతున్నారన్నారు. ప్రభుత్వాలు అధికారులు ఇదే విధంగా యాజమాన్యాలకు కొమ్ముకాస్తుంటే గ్రానైట్ గనుల పరిసర ప్రాంతాలు మరో ధర్మస్థలిని తలపింప చేస్తాయనటంలో సందేహం లేదన్నారు. కార్మికులకు జరుగుతున్న అన్యాయాలను అభాగ్యుల మరణాలకు అడ్డుకట్ట వేసేందుకు గురువారం సీఐటీయు ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సమావేశంలో కార్మిక సంఘాల నేతలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన

**దర్శి, ఆగష్టు 6, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమీషనర్ చావలి సునీల్ సమాచార హక్కు చట్టం 2005పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయమని ఆదేశించారు. సదరు ఆదేశాల మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ అవగాహన సదస్సును ఏర్పాటు చేసి ప్రజలకు సమాచార హక్కు చట్టం-2005పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎంపీడీఓ వసంతరావు నాయక్, డిప్యూటీ ఎంపీడీఓ సుధాకరరావు, రాజకీయ నాయకులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం

**వేటపాలెం, ఆగష్టు 6, ప్రభాతవార్త**




వేటపాలెం ఐసీడీఎస్ ప్రాజెక్టులోని పందిళ్ళపల్లి నెంబరు 4 అంగన్‌వాడీ కేంద్రం నందు తల్లిపాలు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 15 మంది గర్భవతులకు సామూహిక శ్రీమంతం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఏవీ శేషమ్మ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా లాంటిదని ప్రతి ఒక్కరూ కూడా బిడ్డకు ముర్రుపాలు పట్టాలని సూచించారు. పందిళ్ళపల్లి పీహెచ్‌సీ వైద్యులు మాట్లాడుతూ తల్లిపాలు ఇచ్చేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. మాజీ ఉప సర్పంచ్ తెలుగుదేశం నాయకులు పోలకం చంద్రశేఖర్ మాట్లాడుతూ తల్లులు నిండు గర్భిణీలుగా ఉన్నప్పుడు మొబైల్ ఫోను ఎక్కువగా వాడవద్దని పిల్లలు పుట్టిన తర్వాత వారి ముందు కూడా ఫోన్ వినియోగం లేకుండా చూడాలని ఇప్పుడు సమాజంలో చిన్న పిల్లలను ఈ సమస్య తీవ్రంగా వేధిస్తున్నదని దీనిపై పసిబిడ్డల తల్లులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమానికి సహకరించిన పోలకం చంద్రశేఖర్‌కి, గుత్తి రామాంజనేయులుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలిమెంటరీ స్కూల్ హెచ్‌ఎం పి.శ్రీను, అంగన్‌వాడీ కార్యకర్తలు పి.పద్మావతి, కే.సుజాత, జి.పద్మావతి, ఎస్.రాజేశ్వరి, కే.ఉష, జి.షకీలా, సీయోను కుమారి, ఎమ్మెస్‌కేలు భవాని నీలిమ, సీహెచ్ఓలు ఇతర గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## గోవుల పోషణకు మాజీ కౌన్సిలర్ వెంకట సుబ్బారావు నగదు వితరణ

**చీరాల, ఆగష్టు 6, ప్రభాతవార్త**



ఎన్ఆర్అండ్‌పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకింగ్ సభ్యుడు, మాజీ కౌన్సిలర్ మద్దు వెంకట సుబ్బారావు ఎంఎస్ గ్రౌండ్ నందు మహాదేవ వేద గోశాల వారికి గోవుల పోషణ నిమిత్తం రూ.5,005లు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురు ప్రసాద్, నారాయణ మూర్తి, వీరాంజనేయులు, చెక్కా నారాయణ, నారాయణరావు, శ్రీనివాసరావు, సత్యనారాయణ, సుబ్బారావు, కృష్ణమూర్తి, కాటమరాజు, వాకింగ్ సభ్యులు, గోశాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పందిళ్ళపల్లి హైస్కూల్లో విద్యార్థులకు ఆటల పోటీలు

**వేటపాలెం, ఆగష్టు 6, ప్రభాతవార్త**



బుధవారం పందిళ్లపల్లి హైస్కూల్లో జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు తలమల దీప్తి ఆధ్వర్యంలో అథ్లెటిక్స్, గేమ్స్ నిర్వహించారు. 100 మీ, 200 మీ పరుగుల పందెం, షాట్ ఫుట్, హైజంప్, లాంగ్ జంప్, వాలీబాల్, ఖోఖో పోటీల్లో బాల, బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయా పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన వారికి బహుమతులను ఆగష్టు 15న అందజేస్తామని వ్యాయామ ఉపాధ్యాయులు కర్ణ నాగేశ్వరరావు, తోట వెంకటేశ్వర్లు తెలియజేశారు.

## ఎస్సీ కమీషన్‌కు పెన్షన్ బాధితులు

**- ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు**

**మార్టూరు, చీరాల, ఆగష్టు 6, ప్రభాతవార్త**



మార్టూరు ఎంపీడీఓ, కోనంకి పంచాయతీ కార్యదర్శి ఇరువురు కుట్రపూరితంగా వ్యవహరించి తమకు పెన్షన్ ఇవ్వని విషయమై బాధితులు బుధవారం రాష్ట్ర ఎస్సీ కమీషనర్ కేఎస్ జవహర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. జిల్లాలోని మార్టూరు మండలం కోనంకి గ్రామానికి చెందిన చర్మ, డప్పు కళాకారులైన తాళ్లూరి అచ్చయ్య, అమరయ్యలకు గత ప్రభుత్వ హయాంలో మంజూరైన పెన్షన్‌ను ఎంపీడీఓ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి నక్కా సుధాకర్‌లు ఉద్దేశపూర్వకంగా నిలిపివేసిన విషయమై బాధితులు గత సోమవారం బాపట్లలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ వెంకట మురళికి ఫిర్యాదు చేయగా ఆయన ఎంపీడీఓకు ఫోన్ చేసి పెన్షన్ ఇవ్వాలని ఆదేశించినా, కలెక్టర్ ఆదేశాలను పట్టించుకోకుండా బాధితులను వేదిస్తున్న నేపథ్యంలో వారు ఎస్సీ కమీషనర్ జవహర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. బాధితుల సమస్య వివరాలు తెలుసుకున్న జవహర్ తాళ్లూరు అచ్చయ్య, అమరయ్యలకు తక్షణమే పెన్షన్ ఇప్పించేలా తగు చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని కమీషనర్ హామీ ఇచ్చినట్లు బాధితులు తెలిపారు. ఎస్సీ కమీషనర్‌ను కలిసిన వారిలో బాధితులు అచ్చయ్య, అమరయ్యలతో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు బుజ్జి ఉన్నారు.

### సరైన పత్రాలు లేకుండా ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు


**అర్ధవీడు, ఆగష్టు 6 ప్రభాతవార్త**



సరైన పత్రాలు లేకుండా ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎరువులు పురుగుమందుల తనిఖీ అధికారి షేక్ అబ్దుల్ రఫిక్ తెలిపారు. అర్ధవీడు మండలంలోని అర్ధవీడు, పాపినేనిపల్లి గ్రామాలలో ఎరువులు మరియు పురుగుమందుల దుకాణాలపై బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన దుకాణాలలోని నిల్వల రిజిస్టరు, బిల్ పుస్తకాలు, ఇన్‌వాయిస్ మరియు లైసెన్స్‌లను పరిశీలించారు. ఎరువులు, పురుగుమందులు సరైన పత్రాలు లేనటువంటి వాటికి రూ.2,50,707ల అమ్మకాలు నిలుపుదల చేయడం జరిగింది. ఎరువులు, పురుగు మందులు కొన్న రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని డీలర్లకు తెలియజేశారు. విత్తనాలు, పురుగు మందులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని బయో మందులకు తప్పనిసరిగా జి1, జి2 మరియు జి3 అనుమతి ఉన్నవి మాత్రమే విక్రయించాలని తెలిపారు.

## వాడివేడీగా సామాజిక తనిఖీ ప్రజా వేదిక

**బల్లికురవ, ఆగష్టు 6, ప్రభాతవార్త**




స్థానిక మండల ప్రజా పరిషత్, కార్యాలయ ఆవరణలో బుధవారం జరుగుతున్న సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం వాడివేడీగా కొనసాగుతుంది. మండలంలోని ఇరవై ఒక్క గ్రామ పంచాయతీలలో రూ.12 కోట్ల వ్యయంతో 645 ఉపాధి హామీ పనులను పూర్తి చేశారు. అడుగుకోరకంగా అవినీతి ఎలా చేయాలో తెలియని వారికి సైతం తెలియజేస్తూ ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు, సాంకేతిక సిబ్బంది, తమదైన శైలిలో తిలాపాపం తలా పిడికెడు అంటూ గ్రామ స్థాయి నేతలకు తాయిలాలు రుచి చూపిస్తూ నిర్లజ్జగా ఉపాధి హామీ సొమ్మును స్వాహా చేశారు. తొలి రోజున ప్రారంభమైన సామాజిక తనిఖీ గ్రామ సభలో పీడీ విజయలక్ష్మి సిబ్బంది అవకతవకలపై నిలదీశారు. ఒకరి పనులు ఒకరికి ఎలా ఇస్తారు, ఒకరు పని చేస్తే ఇంకొకరికి ఎలా మస్టర్లు వేస్తారు, గ్రామాలలో లేని వారు పనులకు ఎలా వస్తారంటూ సిబ్బందిపై ప్రశ్నల పరంపర కొనసాగించారు. 10 గంటలకు ప్రారంభమైన గ్రామసభలో సాయంత్రం 7గంటల వరకు కూడా మూడు గ్రామాలకు సంబంధించిన తనిఖీ నివేదికలు పూర్తి కాలేదంటే అవినీతి అక్షరాల లక్షలలో ఎలా జరిగిందో ఊహించుకోవచ్చు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఉపాధి పనులలో వెలుగు చూసిన అవినీతిని నిగ్గు తేల్చి, బాధ్యులపై చర్యలు తీసుకునేందుకు జిల్లా కలెక్టర్ వెంట మరళి ప్రత్యేక కమిటీని సైతం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగానే సంయుక్త కలెక్టర్ నాగిరెడ్డి మండలంలోని పలు గ్రామాలలో ఉపాధి హామీ పనులను పరిశీలించి అవినీతిని నిర్ధారించారు. పెద్ద ఎత్తున జరిగిన అవినీతిని ఈసారైనా గ్రామాల వారీగా ఉపాధి హామీ పనుల్లో జరిగిన అవినీతిని వెలికి తీస్తారని మండల ప్రజానీకం భావిస్తున్నారు.

**గ్రామాల వారీగా అవినీతిని వెల్లడించాలిః సీపీఎం**

బల్లికురవ మండలంలోని 21 గ్రామ పంచాయతీలో జరిగిన ఉపాధి హామీ పనులలో సామాజిక తనిఖీల ద్వారా వెలుగు చూసిన అవినీతిని గ్రామాల వారీగా బహిర్గతం చేయాలని సీపీఎం అద్దంకి డివిజన్ కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు బుధవారం సామాజిక తనిఖీ వేదికలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. అవినీతిని బహిర్గతం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అలా కాకుండా యధావిధిగా కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని మమా అనిపించేస్తే ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ చంద్రశేఖర్, ఎంపీడీవో కుసుమకుమారి, జేకేసీ సతీష్, ఎస్ఆర్‌కే తులసి నాయక్, పంచాయతీ రాజ్ ఏఈ మాధవరెడ్డి, సోషల్ ఆడిట్ ప్రోగ్రాం మేనేజర్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

Main tab page 8_Main tab page 8.qxd 8/7/2025 12:58 AM Page 1



## రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం
# హత్య రాజకీయాలకు తెరలేపుతుంది..
### - మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



పోలీసు వ్యవస్థను అడ్డంపెట్టుకొని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం హత్య రాజకీయాలకు తెరలేపుతున్నారు అని మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ ఆరోపించారు. కొండపిలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో భాగంగా అధికార పార్టీకి చెందిన నేతలు అనుసరించిన తీరుపై ఒంగోలు లోని వైసిపి జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మండిపడ్డారు, ఈ నెలా 10వ తేదీన ఎన్నికలు జరగాల్సి ఉండగా అధికారాన్ని అధికారులను పోలీసులను అడ్డుపెట్టుకొని నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి తోపాటు క్యాబినెట్ హోదా కలిగిన మారిటైమ్ బోర్డు చైర్మన్ ఇరువురు వైసిపి అభ్యర్థులను భయబ్రాంతులకు గురి చేస్తున్నారు అని విమర్శించారు, రాజ్యాంగాన్ని విస్మరించి ఎన్నికలు అధికారులు వ్యవహరించారు అని అన్నారు, తమ పార్టీ నుంచి యానమర్తి కళ్యాణి, అడగబొట్టు విమలమ్మ, పల్లె మేరమ్మ లను సర్పంచ్ అభ్యర్థులుగా పెట్టగా అధికార పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులను బెదిరించి దొంగ సంతకాలు పెట్టి పోటీ నుంచి తొలగించారని ఆరోపించారు, కూటమి ప్రభుత్వ తప్పిదాలపై ఎన్నికల రిటర్నింగ్ అధికారులపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి పిర్యాదు చేస్తామని తెలిపారు, 10వ తేదీన జరిగే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులకు పోటీలో ఉండే అవకాశాన్ని కల్పించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరారు, ఈ సమావేశంలో ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జి బత్తుల బ్రహ్మానంద రెడ్డి, వెంకటాద్రి రెడ్డి, సర్పంచ్ అభ్యర్థి పల్లె మేరమ్మ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ఉండాలి

**కొత్తపట్నం ఆగస్ట్ 6. ప్రభాతవార్త**



సమాజంలో ప్రతి ఒక్కరూ సేవ దుఃఖంతో ఉండాలని మండల విద్యాశాఖ అధికారిని టి పద్మావతి అన్నారు. బుధవారం అల్లూరు గ్రామంలోని ఎస్సీ కాలనీ మోడల్ స్కూల్ ముందు విద్యార్థిని విద్యార్థులకు పలకలు రాత పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న చెక్క కోటేశ్వరరావు తమ సొంత నిధులతో విద్యార్థిని విద్యార్థులకు పలకలు రాత పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. గతంలో కూడా పదవ తరగతి పరీక్షల సమయంలో కొత్తపట్నం హై స్కూల్ విద్యార్థులకు అట్టలు పెన్నులు జామెంట్రీ బాక్సులు ఉచితంగా పంపిణీ చేశారని ఎం ఈ ఓ తెలిపారు. ఈయన గీసిన అంబేద్కర్ పొట్టి శ్రీరాములు బొమ్మలు ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయి. ఈ సందర్భంగా చెక్కా కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ పాఠశాలలో పనిచేస్తున్న కొప్పోలు హనుమంతరావు మాస్టారు కోరిక మేరకు పిల్లలకు పలకలు పంపిణీ చేశామన్నారు. నవోదయ స్కూల్ నందు సీటు సంపాదించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి 1116 రూపాయలుపంపిణీ చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముర్రుపాలు బిడ్డకు శ్రేష్టం

**నాగులుప్పలపాడు, ఆగష్టు 6, ప్రభాతవార్త**



పుట్టిన బిడ్డలకు ముర్రుపాలు తాపించడం శ్రేష్టమని సూపర్‌వైజర్ ఎం.అన్నపూర్ణ, మహిళా పోలీసు హైమావతిలు మండలంలోని మద్దిరాలపాడు అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ అన్నపూర్ణ, మహిళా పోలీసు హైమావతిలు మాట్లాడుతూ బిడ్డకు మొదటి టీకా తల్లి ముర్రుపాలు అని అన్నారు. పుట్టిన గంట లోపు తల్లిపాలు తప్పకుండా పట్టాలని, అపోహలను వీడి ప్రతి ఒక్కరు తల్లిపాలను 6 నెలలు నిండేదాక ఇవ్వాలని, 7 నెల నుండి తల్లిపాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వాలని, బిడ్డను రోగాల భారినపడకుండా కాపాడే ఒకే ఒక సంజీవిని తల్లిపాలని వివరించారు. తల్లి పాలు ఇవ్వడం వల్ల రొమ్ము క్యాన్సర్ రాదని, తల్లిపాలు ఇచ్చే తల్లికి కలిగే ప్రయోజనాలను గురించి వివరించారు. అనంతరం 'తల్లిపాలు ముద్దు.. డబ్బా పాలు వద్దు' అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## 100శాతం రికవరిలు చేపట్టాలి

**నాగులుప్పలపాడు, ఆగష్టు 6, ప్రభాతవార్త**



నాగులుప్పలపాడులోని డీఆర్‌డీఏ- వెలుగు కార్యాలయంను డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరక్టర్ టి.నారాయణ ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా అకౌంటెంట్ కోటేశ్వరిని మండల సమాఖ్య బుక్స్ ఏ విధంగా రాస్తుంది అని బుక్స్ పరిశీలించారు. డిమాండ్ ప్రకారం అన్ని రకాల అప్పులు వసూళ్లను సీసీ వారీగా పరిశీలించి తక్కువగా ఉన్న సిబ్బంది రికవరీ 100శాతం కు ఈ నెలలో తీసుకుని రావాలని ఆదేశించారు. స్త్రీ నిధి, ఉన్నతి, సీఐఎఫ్ రుణాలు బకాయి పడిన సభ్యులకు మూడు నోటీసులు పంపించారా లేదా అని ఏపీఎం, సీసీలను అడిగారు. రెండు నోటీసులు ఇచ్చాం, మూడో నోటీసు పంపిస్తున్నాం అని పీడీకి వివరణ ఇచ్చారు. తదుపరి సీసీ, ఏపీఎంతో మండలంలో జరుగుతున్న జీవనోపాధులు ఏర్పాటును త్వరగా టార్గెట్ ప్రకారం పూర్తి చేయాలని లేదంటే చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. త్వరలో అధిక సంఖ్యలో జీవనోపాధులు ఏర్పాటుకు సబ్సిడీ రుణాలు అందజేసే అంశంలో వెనుకపడకుండా లబ్దిదారులను గుర్తించి యూనిట్లు గ్రౌండింగ్ చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా మండల సమాఖ్య అధ్యక్షురాలు సీహెచ్ శైలజకు మండల సమాఖ్య పటిష్టంగా ఉండాలి అందుకు సంబంధించిన సంఘం సమావేశాలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవా ల్సింది గా సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం బి.నరేంద్రకుమార్, సీసీ రామకృష్ణ, కవిత, అరుణ, మేరీ కుమారి, అకౌంటెంట్ కోటేశ్వరి, రైతు ఉత్పత్తిదారులు సమాఖ్య ఫార్మర్ మిత్ర కే.బైరెగి పాల్గొన్నారు.

## బీసీ బాలికల వసతి గృహ సమస్యల పరిష్కారానికి చర్యలు
### - మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ హామీ

**కనిగిరి, ఆగష్టు 6, ప్రభాతవార్త**

కనిగిరి పట్టణంలోని శివనగర్ కాలనీలో ఉన్న వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహాన్ని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మమేకమై వసతి, భోజన సదుపాయాలు, మెనూ అమలు పరిస్థితులను తెలుసుకున్నారు. బాలికలతో కలిసి భోజనం చేసి నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. శానిటరి ప్యాడ్స్ సరఫరా ఆగిపోయిందని



విద్యార్థులు తెలియజేయగా, పై అధికారులతో మాట్లాడి సరఫరా పునరుద్దరించేందుకు లేదా దాతల ద్వారా అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వసతి గృహ భవనం పాతదై మరమ్మత్తులకు నోచుకోలేదని, గోడలకు రంగులు వేయక చాలా కాలమైనందున పాచిపట్టాయని గుర్తించారు. వెంటనే మరమ్మత్తులు, రంగులు వేయించేలా అధికారులను కోరుతామని తెలిపారు. పరిశీలనలో ఉపయోగంలో లేని నాలుగు పాత గదులు దుర్వాసనతో ఉండి దోమలు, కీటకాలు పెరుగుతున్నాయని గుర్తించి, వాటిని మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తేవాలని సూచించారు. ఈ అంశంపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో చర్చించి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ సుజాత పాల్గొన్నారు.

## హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి : ఎస్సై మాధవరావు

**హనుమంతునిపాడు, ఆగష్టు 6, ప్రభాతవార్త**



ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై కే.మాధవరావు అన్నారు. కనిగిరి- వేములపాడు అడ్డరోడ్డు వద్ద పోలీసింగ్ వాహన తనిఖీలో భాగంగా బుధవారం ఎస్సై మాధవరావు వాహనాలను తనిఖీ చేశారు. వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించడంవల్ల ప్రాణహాని నుంచి భయటపడవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరూ ధృవీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ కార్యాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు

**సంతనూతలపాడు, ఆగష్టు 6, ప్రభాతవార్త**



సంతనూతలపాడులోని రెవెన్యూ కార్యాలయంలో బుధవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం అందించిన సీసీ కెమెరాలను సంతనూతలపాడు తహసీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డి ప్రారంభించారు. తహసీల్దార్, రూములో, రెవెన్యూ కార్యాలయం ఎంట్రన్స్, రికార్డు రూము, రెవెన్యూ కార్యాలయం లోపల వరండా నందు బుధవారం నాడు ఈ సీసీ కెమెరాలను బిగించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి వచ్చిన ఈ సీసీ కెమెరాలను తహసీల్దార్ నారాయణరెడ్డి ప్రారంభించారు.

## వేములపాడులో తల్లిపాల వారోత్సవ వేడుకలు

**సంతనూతలపాడు, ఆగష్టు 6, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలం ఎం.వేములపాడు ఎస్సీ కాలనీ అంగన్‌వాడీ సెంటర్ నందు వేములపాడు సెక్టార్ ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల వారోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేములపాడు సెక్టార్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆర్.పార్వతి బాయి అధ్యక్షత వహించారు. తల్లిపాలు బిడ్డకు టీకా లాంటిదని పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లులు ముర్రుపాలు తాపించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వేములపాడు సర్పంచ్ ఈర్ల విజయలక్ష్మి, వైస్ ఎంపీపీ మండవ సులోచన, అంగన్‌వాడీ టీచర్లు ఇందిర, కల్పన, సుశీల, సుజాత, రమ, జీఎంఎస్‌కే రాధా మాధవి, వైద్య ఆరోగ్య సిబ్బంది, తల్లులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలపై గర్భవతులు, బాలింతలకు అవగాహన

**సంతనూతలపాడు, ఆగష్టు 6, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలం వేములపాడు సెక్టార్ పరిధిలోని చిలకపాడు ఎస్సీ కాలనీ అంగన్ వాడీ కేంద్రం నందు బుధవారం నాడు తల్లిపాల వారోత్సవాలపై గర్భవతులు, బాలింతలకు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆర్.పార్వతి బాయి ఆధ్వర్యంలో అంగాహన కల్పించారు. తల్లిపాలు బిడ్డలకు ఎంతో శ్రేష్టమని ముఖ్యంగా వ్యాధి నిరోధక శక్తి వారిలో పెరుగునని సూపర్‌వైజర్ పార్వతి బాయి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది, తల్లులు, బాలింతలు, గర్భవతులు పాల్గొన్నారు.

## గర్భవతులకు సామూహిక శ్రీమంత వేడుకలు

**సంతనూతలపాడు, ఆగష్టు 6, ప్రభాతవార్త**




సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట పరిధిలోని క్రిస్టియన్ పాలెం అంగన్‌వాడీ కేంద్రం పర్యవేక్షణలో స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా గర్భవతులకు సామూహిక శ్రీమంతాల వేడుకలు నిర్వహించారు. తల్లిపాలు బిడ్డలకు రోగ నిరోధక శక్తి అని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరక్టర్ సువర్ పేర్కొన్నారు. పుట్టిన బిడ్డలకు ఆరు నెలల వరకు తల్లులు ముర్రుపాలు తాపించాలని పీడీ సుమన్ కోరారు. తల్లిపాలు విశిష్టతపై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ అంజమ్మ, సూపర్‌వైజర్ రమ, ప్రథమ కోఆర్డినేటర్ వెంకటలక్ష్మి, పాఠశాల హెచ్ఎం విజయభానుశ్రీ, అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు, గర్భవతులు పాల్గొన్నారు.

## ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలి

**వెలిగండ్ల, ఆగష్టు 6, ప్రభాతవార్త**



వెలిగండ్ల మండలంలోని రామగోపాలపురం, ఇమ్మడిచెరువు గ్రామాలలో వ్యవసాయశాఖ వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి తమ్మినేని శిల్ప పాల్గొన్నారు. వ్యవసాయాధికారిణి మాట్లాడుతూ ప్రతి రైతు పంట వేసిన తర్వాత ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని అలానే ఈ పంట యొక్క ప్రాముఖ్యత గురించి తెలిపారు. అలాగే క్రాప్ ఇన్సూరెన్స్ (ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన)లో ఆరు పంటలకు మన జిల్లాలో నోటిఫైడ్ క్రాప్స్ కింద ఇచ్చారు. కంది, సజ్జ, మినుము, వరి, ఎర్ర మిరప పంటలకు నోటిఫైడ్ క్రాప్స్ కు ప్రీమియం కట్టుకోవచ్చని రైతులకు తెలిపారు. రైతు కట్టవలసిన ప్రీమియం ఈ 5 పంటలకి ఈ నెల 14వ తేదీ వరకు గడువు పొడిగించారు అని వరి పంటకి ఆగష్టు 15వ తేదీ వరకు అవకాశం ఉందని తెలిపారు. అదే విధంగా పెసర, సజ్జ పైరులను పరిశీలించారు. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకానికి అర్హత పొందాలంటే ప్రతి రైతు ఆధార్ భూమికి అనుసంధానం చేసుకోవాలని తెలిపారు. అదే విధంగా డబ్బులు పడని రైతులు ఎవరైనా ఉంటే రైతు సేవా కేంద్రం సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది, పశుసంవర్ధకశాఖ సిబ్బంది, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ముర్రుపాలు బిడ్డకు శ్రేష్టం

**కురిచేడు, ఆగష్టు 6, ప్రభాతవార్త**




పుట్టిన బిడ్డలకు ముర్రుపాలు తాపించడం శ్రేష్టమని సూపర్‌వైజర్ బి.సునీత అన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత అధ్యక్షతన మండలంలోని బోధంనపాడు అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ సునీత మాట్లాడుతూ బిడ్డకు మొదటి టీకా తల్లి ముర్రుపాలు అని అన్నారు. పుట్టిన గంట లోపు తల్లిపాలు తప్పకుండా పట్టాలని, అపోహలను వీడి ప్రతి ఒక్కరు తల్లిపాలను 6 నెలలు నిండేదాక ఇవ్వాలని, 7 నెల నుండి తల్లిపాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వాలని, బిడ్డను రోగాల భారినపడకుండా కాపాడే ఒకే ఒక సంజీవిని తల్లిపాలని వివరించారు. తల్లి పాలు ఇవ్వడం వల్ల రొమ్ము క్యాన్సర్ రాదని, తల్లిపాలు ఇచ్చే తల్లికి కలిగే ప్రయోజనాలను గురించి వివరించారు. అనంతరం 'తల్లిపాలు ముద్దు.. డబ్బా పాలు వద్దు' అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్‌వాడీ కార్యకర్తలు చెన్నారత్నం, లక్ష్మి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

## పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న బూచేపల్లి వెంకాయమ్మ

**ముండ్లమూరు, ఆగష్టు 6, ప్రభాతవార్త**



మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో పోలేరమ్మ విగ్రహప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని దేవుని ఆశీర్వాదాలు అందుకున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ. ఈ సందర్భంగా ముందుగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మకి గ్రామంలోని ప్రజలు నాయకులు అంగరంగ వైభవంగా స్వాగతం పలికారు. అనంతరం దర్శి మండలంలోని దేవవరం గ్రామంలో తానంచింతల రమేష్ కుమార్తె ఫంక్షన్‌కి హాజరైన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ. కార్యక్రమంలో వైసీపీ నాయ కులు ఇత్తడి దేవదానం, చింతా శ్రీనివాసులురెడ్డి, సూదిదేవర అంజయ్య, వెన్నపూస వెంకటరెడ్డి, బంక నాగిరెడ్డి, ఎనుముల శ్రీనివాసులురెడ్డి, గొర్రె రాముడు, పుచ్చా రవీంద్రారెడ్డి, కోరే సుబ్బారావు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన

**కనిగిరి, ఆగష్టు 6, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ సమాచార హక్కు చట్టం-2005 అమలు, ప్రయోజనాలపై అవగాహన కల్పించేందుకు కనిగిరి మండలంలో ప్రత్యేక సదస్సు



నిర్వహించారు. సమాచార హక్కు చట్టం కమీషనర్ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో చట్టం యొక్క లక్ష్యం, కీలక నిబంధనలు, పౌరులకు అందించాల్సిన సమాచారం పాటించాల్సిన విధి విధానాలపై వివరించారు. డివిజనల్ డవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, కనిగిరి ఎంపీడీఓ ప్రభాకర్‌శర్మ, ప్రధాన అతిధులుగా హాజరై పంచాయతీ కార్యదర్శులకు మార్గదర్శనం చేశారు. మండలంలోని వివిధ సచివాలయాల కార్యదర్శులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

## శ్రీరామాలయంలో ప్రత్యేక పూజలు చేసిన దేవకి, రాచపూటి

**కనిగిరి, ఆగష్టు 6, ప్రభాతవార్త**



కనిగిరి మండలం చాకిరాల గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ రామచంద్ర స్వామి వారి ఆలయంలో ప్రతిష్ఠ మహోత్సవాల భాగంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు, ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు రాచపూటి వెంకటేశ్వర్లు దేవస్థానాన్ని సందర్శించి స్వామివారి దర్శనం చేసుకుని ఆశీస్సులు పొందారు. దేవస్థాన కమిటీ సభ్యులు కుందురు తిరుపతిరెడ్డి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజల నీటి, విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి- మున్సిపల్ కమీషనర్

**కనిగిరి, ఆగష్టు 6, ప్రభాతవార్త**



కనిగిరి పట్టణంలోని మౌలిక వసతులైన తాగునీటి, విద్యుత్ సరఫరాలో నెలకొన్న సమస్యలను గుర్తించి సత్వరమే పరిష్కరించాలని మున్సిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో విద్యుత్, ఇంజనీరింగ్ విభాగ సిబ్బందితో సమావేశం నిర్వహిస్తూ కమీషనర్ మాట్లాడుతూ వార్డుల వారీగా నీటి సరఫరా లైన్లను పరిశీలించి, లీకేజీలు నివారించి, శుద్ధమైన తాగునీరు అందించాలన్నారు. పట్టణ ప్రజలకు నీటి సమస్యలు రాకుండా చూడడం ఏమిటని సెక్రటరీల బాధ్యత అని తెలిపారు. వీధి దీపాల నిర్వహణపై లైన్మెన్లు, ఎనర్జీ సెక్రటరీలతో సమీక్ష నిర్వహించిన ఆయన ప్రజల ఫిర్యాదులకు మున్సిపల్, సచివాలయ సిబ్బంది తక్షణ స్పందన ఇవ్వాలని సూచించారు. బాధ్యతారాహిత్యం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. తదుపరి మెప్మా సిబ్బందితో సమావేశంలో వయోజన నిరక్షరాస్యులను గుర్తించి త్వరితగతిన సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో 100 శాతం అక్షరాస్యత సాధించేందుకు అక్షర- ఆంధ్ర - ఉల్లాస్ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక, సామాజిక, డిజిటల్ అక్షరాస్యతపై ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ఇంజనీర్లు మాధవరావు, కోటేశ్వరరావు, లైన్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, సూపర్‌వైజర్ గాయం వెంకటరెడ్డి, మెప్మా సీఎంఎం ఎలీషా, మున్సిపల్ సిబ్బంది వెంకటేష్, శ్రీనివాసులు, సచివాలయ ఎమినిటి, ఎనర్జీ సెక్రటరీలు, ఇంజనీరింగ్, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు, బాలికల భద్రతపై పోలీసుల అవగాహన

**కనిగిరి, ఆగష్టు 6, ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు కనిగిరి డీఎస్పీ పి.సాయిఈశ్వర్ యశ్వంత్ ఆధ్వర్యంలో మహిళలు, బాలికల భద్రతపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. కనిగిరి సీఐ ఖాజావలి.. ఎస్సై టి.శ్రీరామ్ ,సిబ్బందితో కలిసి టౌన్‌లోని ఆక్స్‌ఫర్డ్ జూనియర్ కాలేజీ విద్యార్థులు, విద్యార్థినులు, అలాగే జనని కుట్టు మిషన్ మహిళా కేంద్రంలోని మహిళలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లైంగిక నేరాలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గుడ్ టచ్- బ్యాడ్ టచ్ వంటి అంశాలపై వివరించారు. విద్యార్థులు ఈ విషయాలను తమ తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు.

## భూసార పరీక్షల ఫలితాల ద్వారా పంటలు సాగు చేస్తే అధిక దిగుబడులు
### - కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ రమేష్‌బాబు

**కొనకనమిట్ల, ఆగష్టు 6, ప్రభాతవార్త**



భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా పంటలు సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని దర్శి కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ రమేష్‌బాబు సూచించారు. మండలంలోని వాగుమడుగు రైతు సేవ కేంద్రంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా భూసార పరీక్ష ఫలితాల ద్వారా పంటల సాగుపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి పంటలో వచ్చే పురుగులు తెగుళ్ల గురించి వివరించారు. గులాబి రంగు పురుగు గురించి వివరించారు. ఈ పురుగు రాకుండా గట్ల చుట్టూ అంతర పంటలు వేసుకోవాలని, లింగాకర్షణ బుట్టలు పెట్టుకోవాలని విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. గులాబి రంగు పురుగు నివారణకు ప్రొఫినోఫాస్ లేదా లార్విన్ మందును పిచికారి చేయాలని దీని వల్ల గులాబీ పురుగులు నివారించవచ్చునని తెలియజేశారు. అదే విధంగా రసం పీల్చే పురుగులు వచ్చినప్పుడు తలమాడు తెగులు ప్రైడ్ గానీ రీసెంట్ గాని మందును పిచికారి చేస్తే నివారించవచ్చు అన్నారు. వేరు కుళ్ళు వచ్చినట్లయితే బ్లైడ్ ఆక్షన్ మందులు మొదల దగ్గర పిచికారి చేసుకుంటే నివారించవచ్చు అన్నారు. పత్తి వేపుగా, కాయలు లావు రావాలన్నా, నాణ్యత రావాలన్నా కాయ దశలో మూడు పదిహేను గాని 19.19.19లు గాని మల్టికే గాని ఎకరానికి 2 కేజీలు చొప్పున పిచికారి చేయాలని పేర్కొన్నారు. వ్యవసాయాధికారి మాట్లాడుతూ ఫసల్ భీమా ప్రీమియం చెల్లించేందుకు ఈనెల 14వ తేదీ వరకు గడువు పొడిగించారన్నారు. అన్నదాత సుఖీభవ కింద నిధులు జమ కాని వారు ఉన్నట్లయితే తగిన డాక్యుమెంట్ తీసుకొని దగ్గర్లో ఉన్న రైతు సేవా కేంద్రంని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీటీఎం నాగభూషణం, వీఏఏ, ఏఈఓలు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం

**తాళ్లూరు, ఆగష్టు 6, ప్రభాతవార్త**



శిశువు పుట్టిన వెంటనే తల్లిపాలు త్రాగించడం శ్రేయస్కరమని తూర్పు గంగవరం పీహెచ్‌సీ డాక్టర్ సీహెచ్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. మండలంలోని నాగంబొట్లపాలెంలో గ్రామ ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి పాలు శిశువుకు సులభంగా జీర్ణం అవుతుందన్నారు. వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. బిడ్డకు తల్లిపాల ఆవశ్యకతను వివరించారు. ఈనెల 7వరకు తల్లిపాలు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈఓ చంద్రశేఖర్‌బాబు, ఏఎన్ఎం అనిత, సిబ్బంది గోపి నాయక్, శ్రీలత, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది వాణి, విజయలక్ష్మి, బాలింతలు పాల్గొన్నారు.


**గ్రామపంచాయితీ - మోటుమాల**
**బహిరంగ వేలం ప్రకటన**

ఆర్‌ఓసి నెంబర్ :02/2025 తేదీ: 78 2025

ప్రకాశం జిల్లా, కొత్తపట్నం మండలం, మోటు మాల గ్రామ పంచాయితీ పరిధిలో గల పుల్లయ్య చెరువు యందు చేపలను వేసి, పెంచి పట్టుకొనుటకు గాను 202526 సం.మునకు బహిరంగ వేలం పాట తే.13082025న ఉదయం 11.00 గంటలకు మోటు మాల గ్రామ పంచాయతీ కార్యాలయము నందు జరుగును. వేలం పాట యందు పాల్గొనువారు. ఈ దిగువ తెలిపిన విధముగా ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవచ్చును.

| వ.నెం | చెరువు, పేరు | చెరువుచెల్లించవలసిన ధరావత్తు | సర్వే నెం. | విస్తీర్ణము: |
|---|---|---|---|---|
| 1. | పుల్లయ్య | 25000/- | 632 | 21.60 |

టెండరు షరతులు మరియు ఇతర నియమ నిబంధనలను గ్రామ పంచాయతీ కార్యాలయము పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

సం//
కోడూరి గోపి సర్పంచ్
గ్రామపంచాయతీ, మోటుమాల

సం//
కె.వి.సుధాకర్ రావు పంచాయతీ
కార్యదర్శి, గ్రామపంచాయతీ, మోటుమాల .
సెల్ :98488 92737

7-8Pg5 9th page_7-8Pg5.qxd 8/6/2025 11:34 PM Page 1



# పిల్లల్ని కనండి..రూ.44వేలు పట్టుకోండి!



## చైనాలో యువ దంపతులకు జిన్‌పింగ్ సర్కార్ ఆఫర్

**బీజింగ్, ఆగస్టు 6:** ఒకప్పుడు ఒక బిడ్డకంటే ఎక్కువ ఉంటే 12 లక్షల రూపాయలు జరిమానాలు చెల్లించే చైనా పౌరులు ఇపుడు పిల్లల్ని కనాలని సంతానం పెంచుకోవాలంటూ ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తోంది. గతంలో చైనా ప్రభుత్వం ఇంటికి ఒకే బిడ్డ ఉండాలంటూ హుకుం జారీచేయడంతో ఎవ్వరూ ముందుకు రాలేదు. దీనివల్ల చైనాలో వృద్ధ జనాభా పెరుగుతోంది. వారి సంక్షేమభారం కూడా ప్రభుత్వం పైనే ఉంది. ఇందుకోసం శ్రామికశక్తిని అనివార్యంగా పెంచేందుకు చైనా ఇపుడు యువ జనాభాను ఎక్కువ కోరుతోంది. ఇప్పుడు చైనా ప్రభుత్వం యువకులు ఎక్కువ మంది పిల్లలను కనాలని కోరుకుంటోంది. దీనిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం మూడు సంవత్సరాల లోపు వయసున్న ప్రతి బిడ్డకు 3,600యువాన్లు (రూ. 44,000) ఇవ్వనుంది. ఈ పథకం జనవరి 1 నుంచే వర్తిస్తుంది. ఈ ఏడాది 20 మిలియన్ల కుటుంబాలకు సహాయం చేయడానికి బీజింగ్ 90 బిలియన్ యువాన్లు (లక్ష కోట్ల కంటే ఎక్కువ) ఖర్చు చేయాలని యోచిస్తోంది. గతంలో ఇలాంటి సహాయాన్ని కేవలం స్థానిక ప్రభుత్వాలు మాత్రమే అందించేవి. అయితే, దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ఇలాంటి సబ్సిడీ ఇవ్వడం ఇదే మొదటిసారి. ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తున్నప్పటికీ ఇవి జనన రేటును పెద్దగా పెంచకపోవచ్చని నిపుణులు చెబుతున్నారు. జపాన్, దక్షిణ కొరియాలో ఇలాంటి పథకాలు విఫలమయ్యాయి. చైనాలో చాలామంది యువత ఎక్కువ పనిగంటలు, ఖరీదైన ఇల్లు, ఉద్యోగ భద్రత లేకపోవడం వంటి సమస్యల కారణంగా ఒత్తిడికి గురవుతున్నారు. ఈ చిన్న ఆర్థిక సహాయం వారి పెద్ద సమస్యలను పరిష్కరించదు. కొంతమంది తల్లిదండ్రులు ఈ డబ్బును స్వాగతించినా, మరి కొందరు పిల్లలను కనడం గురించి ఇంకా సందేహంలోనే ఉన్నారు. ఒక బిడ్డను పెంచే ఖర్చు చాలాఎక్కువ, సంవత్సరానికి3,600 యువాన్లు కేవలం ఒక చిన్న సహాయం మాత్రమేనని జేన్ లీ చెప్పారు. జేన్‌కు 9 సంవత్సరాలు ఉన్నపుడు, ఆమె తల్లిదండ్రులు రెండోబిడ్డను కన్నందుకు భారీ జరిమానా చెల్లించారు. ఇప్పుడు 25 సంవత్సరాల వయసున్న జేన్ పిల్లలను కనాలని ఆలోచించడం లేదని చెప్పారు. పిల్లలను కనడం నాకు మరిన్ని కష్టాలను తెస్తుంది. నేను ఒక పెట్టుబడిదారుడిని కాదు, నా బిడ్డకు మంచి జీవితం ఉండకపోవచ్చుఅని జేన్ అన్నారు. చైనా సోషల్ మీడియాలో యువకులు ఒక బిడ్డ పాలసీ సమయంలో వారి తల్లిదండ్రులు కట్టిన జరిమానాల పాత రసీదులను షేర్ చేస్తున్నారు. కష్టపడి చదువుకుంటే జీవితం మెరుగుపడుతుందని చాలా మంది అనుకున్నారు. కానీ ఇప్పుడు వారిలో ఆశలు సన్నగిల్లుతున్నాయని సీఎన్ఎన్ తెలిపింది. ఆస్తుల ధరలు చాలా ఎక్కువగా ఉన్నాయి. మంచి ఉద్యోగాలు బలమైన కుటుంబ పరిచయాలు ఉన్నవారికి మాత్రమే లభిస్తున్నాయి. చైనా ఒక బిడ్డ పాలసీని రద్దు చేసి ఇప్పుడు ముగ్గురు పిల్లల వరకు కనడానికి అనుమతిచినప్పటికీ, జనన రేటు పడిపోతూనే ఉంది. గత మూడు సంవత్సరాలుగా చైనా జనాభా తగ్గుతూ వస్తోంది. పీటర్సన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇంటర్నేషనల్ ఎకనామిక్స్ ప్రకారం 2023లో చైనాలో 9 మిలియన్ల జననాలు, 11.1 మిలియన్ల మరణాలు నమోదయ్యాయి. జనాభా తగ్గుదల తిరిగి మార్చలేని స్థాయికి చేరుకుంటోందని ఇన్‌స్టిట్యూట్ పేర్కొంది. చైనాలో ఒక బిడ్డను పెంచడానికి సగటున 5,38,000 యువాన్లు (రూ. 65 లక్షలు) ఖర్చవుతుంది. ఇది దేశ సగటు ఆదాయానికి ఆరు రెట్లు ఎక్కువ. షాంఘై, బీజింగ్ వంటి నగరాల్లో ఈ ఖర్చు కోటిని దాటిపోతుంది. ఇలాంటి అధిక ఖర్చుల కారణంగా చాలా మంది జంటలు పిల్లలను కనడానికి ఆసక్తి చూపడం లేదు.




### తొలగించిన 65 లక్షల

# ఓట్ల వివరాలు వెల్లడించాలి

### ఎన్నికల సంఘానికి సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ తర్వాత సుమారు 65 లక్షల మంది ఓటర్లను లిస్టు నుంచి తొలగించిన విషయం తెలిసిందే. అయితే తొలగించిన ఆ 65 లక్షల ఓటర్ల వివరాలను వెల్లడించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఇవాళ సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆగస్టు 12 లేదా 13వ తేదీల్లో బీహార్ 'సర్' ప్రక్రియపై సుప్రీంకోర్టులో మళ్లీ విచారణ జరగనున్నది. ఈ నేపథ్యంలో తొలగించిన ఓటర్ల వివరాలను బహిర్గతం చేయాలని సుప్రీంకోర్టు చెప్పింది. జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ ఉజ్వల్ భూయాన్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. డిలీట్ చేసిన ఓటర్ల వివరాలను ఇప్పటికే రాజకీయ పార్టీలకు సమర్పించారని, అయితే ఆ వివరాలను బహిరంగంగా వెల్లడించాలని, ఈ కేసులో పిటీషన్ వేసిన అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్‌కు కూడా ఒకకాపీని ఇవ్వాలని ధర్మాసనం ఆదేశించింది. శనివారంలోగా రిప్లై దాఖలు చేయాలని, ఎడిఆర్‌కు చెందిన ప్రశాంత్ భూషణ్ దాన్ని పరిశీలిస్తారని, అప్పుడు ఏవిషయాన్ని వెల్లడించాలి, వెల్లడించకూడదో తెలుస్తుందని బెంచ్ తెలిపింది. తొలగించిన 65 లక్షల ఓటర్లు మరణించడానా లేక శాశ్వతంగా ఇళ్లు మారారా అన్న కారణాలు వెల్లడిస్తూ జాబితాను రిలీజ్ చేయాలని ఏడీఆర్ తన అప్లికేషన్‌లో కోరింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తాజా ఆదేశాలిచ్చింది. డిలీట్‌చేసిన లిస్టులో ఉన్న కనీసం 15 మంది బ్రతికే ఉన్నట్లు నిరూపిస్తే, ఈకేసును తీవ్రంగా పరిగణిస్తామని కోర్టు చెప్పింది.



### రష్యా అధినేత పుతిన్‌తో ట్రంప్ ప్రత్యేక రాయబారి

# స్టీవ్ విట్కాఫ్ సమావేశం

### వెల్లడించిన క్రెమ్లిన్

**మాస్కో, ఆగస్టు 6:** ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపుపై ఓ ఒప్పందానికి రావాలంటూ రష్యాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడి తీసుకొస్తున్నారు. దీనిపై నిర్ణయం తీసుకోకపోతే పెద్ద ఎత్తున సుంకాలతో శిక్షిస్తానని హెచ్చరిస్తున్నారు. ఈ పరిణామాల మధ్య ట్రంప్ ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్ నేడు మాస్కో వేదికగా రష్యా అధినేత పుతిన్‌తో సమావేశమయ్యారు. ఈ విషయాన్ని క్రెమ్లిన్ వెల్లడించింది. ఒప్పందం విషయంలో పుతిన్‌కు ట్రంప్ విధించిన గడువు ముగియనున్న నేపథ్యంలో ఈ భేటీ కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ప్రారంభించిన విషయం తెలిసిందే. ఉక్రెయిన్ సైతం ఎదురు దాడులు కొనసాగిస్తుండటంతో ఇటీవల కాలంలో యుద్ధం తీవ్రత మరింత ముదిరింది. యుద్ధం ముగింపు విషయంలో ఇస్తాంబుల్ వేదికగా ఇరుదేశాల మధ్య జరిగిన మూడు రౌండ్ల చర్చలు విఫలమయ్యాయి. తాను అధికారంలోకివస్తే యుద్ధానికి తెరదించుతానని పేర్కొన్న డొనాల్డ్ ట్రంప్ ఈ మేరకు ప్రయత్నాలు చేస్తున్నారు. యుద్ధంముగింపుపై తొలుత 50 రోజుల్లోపు ఓ ఒప్పందానికి రావాలని రష్యాను హెచ్చరించిన ఆయన ఇటీవల ఆ గడువును మరింత తగ్గించారు. మరోవైపు అమెరికా కాలమానం ప్రకారం బుధవారం సాయంత్రం 4:30 గంటలకు ట్రంప్ ఓవల్ ఆఫీసులో కీలక ప్రకటన చేయనున్నట్లు సమాచారం. ఒకవేళ రష్యా కాల్పుల విరమణకు అంగీకరించకపోతే ఆ దేశంపై ఆంక్షలువిధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. భారత్‌పైనా సుంకాలు పెంచుతానంటూ ట్రంప్ పేర్కొన్న విషయం తెలిసిందే.



# పరువునష్టం కేసులో రాహుల్‌కు బెయిల్!

**రాంచి,ఆగస్టు 6:** కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో దాఖలైన పరువునష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి బుధవారం ఝార్ఖండ్ లోని చాయ్‌బాసా ఎంపీఎమ్మెల్యే కోర్టుకు ఆయన హాజరయ్యారు. రాహుల్ గాంధీ హాజరు అనంతరం న్యాయస్థానం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. 2018లో చాయ్‌బాసాలో జరిగిన ఓ బహిరంగ సభలో అప్పటి బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ప్రతిష్ఠకు భంగం కలిగించేలా రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ ప్రతాప్ కుమార్ అనే వ్యక్తి ఈ కేసు దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ప్రత్యేక న్యాయస్థానం, రాహుల్ గాంధీ వ్యక్తిగతంగా హాజరు కావాలని గతంలో ఆదేశాలు జారీ చేసింది. వాస్తవానికి జూన్ 26న హాజరు కావాల్సి ఉండగా, ఇతర కార్యక్రమాల కారణంగా తేదీని మార్చాలని రాహుల్ తరఫు న్యాయవాది ఝార్ఖండ్ హైకోర్టులో పిటిషన్ వేశారు. దాంతో ఆగస్టు 6న హాజరుకావాలని హైకోర్టు స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాల మేరకు రాహుల్ గాంధీ ఈరోజు విచారణకు హాజరయ్యారు.

## తండ్రీకొడుకుల ఘర్షణ ఆపేందుకువెళ్లిన ఎస్‌ఐ దారుణ హత్య

**తిరుప్పూరు, ఆగస్టు 6:** తమిళనాడులోని తిరుప్పూర్ జిల్లాలో దారుణం జరిగింది. తండ్రీ కుమారుల మధ్య గొడవను ఆపేందుకు వెళ్లిన సబ్ ఇన్‌స్పెక్టర్‌ను దారుణంగా నరికి చంపారు. ఉడుమల్‌పేట సమీపంలోని కుడిమంగళం గ్రామంలో సోమవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. రాత్రి గస్తీలోఉన్న ప్రత్యేక సబ్ ఇన్‌స్పెక్టర్ షణ్ముగవేల్‌కు అత్యవసర కాల్ ఒకటి వచ్చింది. దీంతో వెంటనే ఆయన ఘటనా స్థలానికి వెళ్లారు. స్థానిక అన్నాడిఎంకె ఎమ్మెల్యేకు చెందిన ఒక ప్రైవేట్ ఎస్టేట్‌లో పనిచేసే మూర్తి, ఆయన ఇద్దరు కుమారులు తంగపాండియన్, మణికందన్ మధ్య తీవ్ర వాగ్వివాదం జరుగుతోంది. కొడుకులిద్దరూ కలిసి తండ్రిపై దాడి చేయడంతో షణ్ముగవేల్ జోక్యం చేసుకుని, గాయపడిన మూర్తిని ఆసుపత్రికి తరలించడానికి అంబులెన్స్‌ను పిలిపించారు. ఈ క్రమంలో పెద్ద కొడుకు తంగపాండియన్‌తో షణ్ముగవేల్ మాట్లాడుతుండగా, చిన్న కొడుకు మణికందన్ కొడవలితో ఆయనపై దాడి చేశాడు. ఆ తర్వాత తండ్రి, పెద్ద కొడుకు కూడా ఆ దాడిలో పాల్గొన్నారు. పోలీస్ అధికారిని వెంబడించి నరికి చంపారు. షణ్ముగవేల్ డ్రైవర్ తప్పించుకుని అధికారులకు సమాచారం అందించాడు. ఈ ఘటనలో నిందితులైన ముగ్గురూ ప్రస్తుతం పరారీలో ఉన్నారు. వారికోసం ఐదు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు.

## భారత్‌లాంటి బలమైన మిత్రుడి బంధం తెంచుకోవద్దు

### ట్రంప్‌కు రిపబ్లికన్‌నేత నిక్కీ హేలీ హితవు



**వాషింగ్టన్, ఆగస్టు 6:** భారత్ లాంటి బలమైన మిత్రుడితో బంధాన్ని తెంచుకోవద్దంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు నిక్కీ హేలీ హితవు పలికారు. భారత సంతతికి చెందిన నిక్కీ హేలీ సౌత్ కరోలినారాష్ట్రానికి గవర్నర్‌గా సేవలందించారు. రిపబ్లికన్ నేత అయిన హేలీ గతేడాది జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో పోటీ కోసం ప్రయత్నించారు. అయితే, చివరకు బరిలో నుంచి తప్పుకొని ట్రంప్‌కు మద్దతిచ్చారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ యుద్ధానికి పరోక్షంగా సాయపడుతోందంటూ భారత్‌పై ట్రంప్ అక్కసు వెళ్లగక్కుతున్నారు. చమురు కొనుగోళ్లు ఆపకుంటే భారీ మొత్తంలో టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో నిక్కి హేలీ స్పందిస్తూ.. భారత్ లాంటి బలమైన మిత్రుడితో విభేదాలు వద్దని ట్రంప్‌కు హితవు పలికారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలలో భారత్‌కంటే చైనానే ముందు ఉంటుందని గుర్తుచేశారు. అలాంటి చైనాపై విధించిన టారిఫ్‌లకు 90 రోజుల విరామం ప్రకటించిన ట్రంప్ భారత్‌పై మాత్రం టారిఫ్‌ల మీద టారిఫ్‌లు విధిస్తాననడం సరికాదని హేలీ అభిప్రాయపడ్డారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయకూడదు కానీ, చైనా చేయొచ్చా అంటూ హేలీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

# కర్తవ్యభవన్ ప్రారంభించిన ప్రధానిమోడీ




**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** సెంట్రల్ విస్టాలో భాగంగా కొత్తపార్లమెంటు భవనంలోని కేంద్ర ఉమ్మడి సచివాలయ ప్రాజెక్టులోని భాగం అయిన కర్తవ్యభవన్‌ను ప్రధానిమోడీ బుధవారం ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుకింద మొత్తం 10 కార్యాలయ భవనాలు నిర్మించనున్నట్లు కేంద్ర గృహనిర్మాణ పట్టణ ప్రజాపనులశాఖ తెలిపింది. సిసిఎస్–3గా పరిగణిస్తున్న కర్తవ్యభవన్‌లోకి కేంద్ర హోంశాఖ, విదేశీ వ్యవహారాలు,పెట్రోలియంశాఖ, ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వయిజర్ కార్యాలయాలు తరలించనున్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న సిసిఎస్–2, సిసిఎస్–3 భవనాలు వచ్చేనెలకి పూర్తికానున్నాయి. సిసిఎస్–10వ భవనం వచ్చే ఏడాది ఏప్రిల్ చివరినాటికి, ఆరు, ఏడుభవనాలు వచ్చే ఏడాది అక్టోబరునాటికి పూర్తవుతాయని సంబంధిత మంత్రిత్వ శాఖ ప్రకటించింది. 2019లో ప్రారంభించిన సెంట్రల్ విస్టాప్రాజెక్టులో సిద్ధమైన మొట్టమొదటిభవనం కర్తవ్యభవన్. 1950–1970మధ్య నిర్మించిన శాస్త్రిభవన్; కృషిభవన్, నిర్మాణ్ భవన్, ఉద్యోగ్‌భవన్‌లలో ఉన్న కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలన్నీ సిసిఎస్ ప్రాజెక్టుకింద నిర్మిస్తున్న కొత్తభవనాల్లోకి వచ్చేస్తాయి. నిర్మాణం పూర్తయ్యేవరకూ నాలుగుభవనాలనుంచి పనిచేస్తున్న కార్యాలయాలు రెండేళ్లపాటు కస్తూర్బాగాంధీ మార్గ్, మింట్‌రోడ్, నేతాజీ ప్యాలెస్‌లోని నాలుగు కొత్తభవనాల్లోకి వెళతాయని మంత్రి మనోహర్‌లాల్‌ఖట్టర్ తెలిపారు. కొత్తభవనాల్లో నేషనల్ మ్యూజియం, నేషనల్ ఆర్కైవ్స్, జవహర్ నెహ్రూభవన్, డాక్టర్ అంబేద్కర్ ఆడిటోరియంలున్నాయి. సెంట్రల్ విస్టా పునర్నిర్మాణప్రణాళిక కింద కేంద్రం ఇప్పటికే కొత్తపార్లమెంటుభవనం, ఉపరాష్ట్రపతి ఎన్‌క్లేవ్‌నునిర్మించింది. విజయ్‌చౌక్‌నుంచి ఇండియా గేట్‌వరకూ విస్తరించి ఉన్న కర్తవ్య మార్గాన్ని తిరిగి అభివృద్ధిచేసింది. కామన్ సెంట్రల్ సెక్రటేరియట్‌తోపాటు ప్రభుత్వం ఒక ఎగ్జిక్యూటివ్ ఎంక్లేవ్‌ను కూడా నిర్మిస్తోంది. దీనితో ప్రధానమంత్రి కొత్తకార్యాలయం, కేబినెట్ సెక్రటేరియట్, ఇండియా హౌస్, జాతీయ భద్రతా మండలి సెక్రేటేరియట్‌లున్నాయి. ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్ రెండోదశలో ప్రధాన మంత్రి కొత్తనివాసాన్ని సైతం నిర్మించనున్నారు.

# ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యాకోసం పాక్, చైనా కిరాయి సైనికులు: జెలెన్‌స్కీ

**క్యీవ్, ఆగస్టు 6:** ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరఫున చైనా, పాకిస్థాన్‌తో పాటు మరికొన్ని దేశాలకు చెందిన కిరాయి సైనికులు పోరాడుతున్నారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ సంచలన ఆరోపణలు చేశారు. రష్యా పక్షాన పోరాడుతున్న ఈ విదేశీ కిరాయి మూకలకు తగిన విధంగా బదులిస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

జెలెన్‌స్కీ కీలకమైన వోవ్‌చాన్స్క్ యుద్ధ క్షేత్రంలో పర్యటించి, అక్కడి సైనికులతో సమావేశమయ్యారు. ఈ పర్యటన అనంతరం జెలెన్‌స్కీ సోషల్ మీడియా వేదికగా ఈ వివరాలు వెల్లడించారు. వోవ్‌చాన్స్క్ ప్రాంతంలో దేశాన్ని రక్షిస్తున్న మన సైనికులను కలిశాను. యుద్ధ క్షేత్రంలోని పరిస్థితులు, రక్షణ వ్యూహాలపై కమాండర్లతో చర్చించాను. ఈ సందర్భంగా, రష్యా పక్షాన చైనా, పాకిస్థాన్, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్‌తో పాటు కొన్ని ఆఫ్రికా దేశాలకు చెందిన కిరాయి సైనికులు యుద్ధంలో పాల్గొంటున్నట్లు మా సైనికులు నివేదించారు. దీనిపై మేము తప్పకుండా స్పందిస్తామని ఆయన పేర్కొన్నారు. దేశం కోసం పోరాడుతున్న సైనికులకు జెలెన్‌స్కీ కృతజ్ఞతలు తెలిపి, వారికి ప్రభుత్వ అవార్డులను ప్రదానం చేశారు. ఇదిలా ఉండగా, ఉక్రెయిన్ యుద్ధ భూమిలో పోరు తీవ్రంగా కొనసాగుతోంది. ఆగస్టు 5న ఒక్కరోజే రష్యా, ఉక్రెయిన్ దళాల మధ్య 143 సార్లు భీకర ఘర్షణలు జరిగినట్లు



ఉక్రెయిన్ సాయుధదళాల జనరల్ తెలిపారు. ముఖ్యంగా పోక్రోవ్స్క్ సెక్టార్‌లో అత్యంత తీవ్రమైన దాడులు జరిగినట్లు ఆగస్టు 6న ఉదయం విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. గత 24 గంటల్లో రష్యాదళాలు రెండు క్షిపణిదాడులు,107 వైమానిక దాడులు చేశాయని, ఉక్రెయిన్ సైనిక స్థావరాలు, జనావాసాలపై 147 గైడెడ్ బాంబులను ప్రయోగించాయని ఆ నివేదిక వివరించింది. రష్యా దాడులకు ప్రతిగా, తమ వైమానిక, క్షిపణి దళాలు రష్యాకు చెందిన 14 లక్ష్యాలను ధ్వంసం చేశాయని ఉక్రెయిన్ సైన్యం తెలిపింది. వీటిలో శత్రువుల కమాండ్ పోస్టులు, సైనిక స్థావరాలు, ఆయుధాగారాలు ఉన్నట్లు స్పష్టం చేసింది.

# మొహాలి ఆక్సిజన్ సిలిండర్ ప్లాంట్‌లో భారీ పేలుడు

## ఇద్దరు కార్మికులు మృతి, మరో ముగ్గురికి తీవ్రగాయాలు

**మొహాలి, ఆగస్టు 6:** మొహాలి పారిశ్రామిక ప్రాంతంలో బుధవారం ఉదయం ఆక్సిజన్ సిలిండర్ ఫిల్లింగ్‌కేంద్రాలో భారీ పేలుడు సంభవించింది ఇద్దరు కార్మికులు చనిపోగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఉద్యోగులు సిలిండర్ ఫిల్లింగ్, లోడింగ్‌లో మునిగి ఉండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ సిలిండర్లు వైద్య రంగంలో ఆక్సిజన్ సిలిండర్లుగా వినియోగిస్తారు. ఒక సిలిండర్ హటాత్తుగా పేలిపోవడంతోనే ఈదుర్ఘటన జరిగింది. దీనితో భారీ ఎత్తున మంటలు చెలరేగి ఇతర సిలిండర్లను తాకడంతో ఫ్యాక్టరీలో భారీపేలుడు సంభవించింది. సమీపంలోని కట్టడాలకు కూడా భారీ నష్టం వాటిల్లింది. అత్యవసర స్పందన దళాలు అగ్నిమాపక యూనిట్లు పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది హుటాహుటిన స్పాట్‌కువెళ్లారు. గాయాలపాలయిన వారిని వెంటనే ఫేజ్6లోని సివిల్ ఆసుపత్రికి తరలించారు. సిటీఎస్పీ సిరివెన్నెల మాట్లాడుతూ ప్రాథమిక దర్యాప్తులో పేలుడుకు గల కారణాలు నిర్ధారిస్తామన్నారు. బహుశా గ్యాస్ లీకేజి కారణంగా ఈప్రమాదం జరిగిఉంటుందని చెప్పారు. ఆప్రాంతంలోని కంబాలి గ్రామ సరిహద్దులవరకూ కూడా సిలిండర్ శకలాలు గాలిలోకి ఎగిరి పడినట్లు ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. బాధితుల శరీరాలుకూడా ముక్కలుగా తెగిపడ్డాయి.

మృతదేహం విడి భాగాలు పేలుడుస్థలంలో చెల్లాచెదురుగా పడిఉన్నాయి. సమీపం లోని పారిశ్రామిక యూనిట్లలోకూడా ఈ పేలుడుధాటికి స్వల్ప నష్టం జరిగిందని చెపుతున్నారు. ప్రమాదంతో ఈప్రాంతం మొత్తం ఎలాంటి కార్యకలాపాలు లేకుండా నిలిపివేసారు. ఫోరెన్సిక్ బృందాలు, ఫైర్‌సేఫ్టీ అధికారులు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ నిపుణులు సంఘటన ప్రాంతంలో క్లూలకోసం కృషిచేస్తున్నారు. ఈప్రాంతంలో పేలుడు సంభవించే ప్రమాదకర సామగ్రి ఏదీ లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశాలు జారీచేసారు.

# డోజ్ మాజీ ఉద్యోగిపై ఇద్దరు యువకుల దాడి!

**వాషింగ్టన్, ఆగస్టు 6:** అమెరికా రాజధాని వాషింగ్టన్ డిసిలో జరిగిన ఒక ఘటన ఇప్పుడు దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపుతోంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్) మాజీ ఉద్యోగి ఎడ్వర్డ్ కోరిస్టీన్‌పై జరిగిన దాడి కలకల రేపింది. ఈ ఘటనకు సంబంధించి 15 ఏళ్ల వయసున్న ఇద్దరు బాలురను పోలీసులు అరెస్ట్ చేశారు. కోరిస్టీన్ అలియాస్ బిగ్ బాల్స్ డోజ్‌లో గుర్తింపు పొందారు. నగరంలోని లోగాన్ సర్కిల్ పరిసరాల్లో కోరిస్టీన్, ఆయన సహచరిపై దాడిజరిగింది. కొందరు టీనేజర్లు వారి కారును దొంగిలించడానికి ప్రయత్నించారు. ఆ సమయంలో కోరిస్టీన్ తన సహచరిని కారులోకి నెట్టి వారిని ఎదుర్కొన్నారు. దీంతో వారు ఆయనపై దాడికి పాల్పడ్డారు. సమీపంలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు జోక్యం చేసుకోవడంతో దుండగులు పారిపోయారు. మెట్రోపాలిటన్ పోలీస్ డిపార్ట్‌మెంట్ మేరీల్యాండ్‌కు చెందిన ఇద్దరు 15 యేళ్ల టీనేజర్లను కార్‌జాకింగ్ ఆరోపణలపై అరెస్టు చేసింది. దీనిపై ట్రంప్ మాట్లాడుతూ డిసి దీనిని త్వరగా సరిదిద్దుకోకపోతే నగరాలను ఫెడరల్ నియంత్రణలోకి తీసుకోవాల్సి వస్తుందని పోస్ట్ చేశారు.

వాషింగ్టన్‌లో నేరాలు నియంత్రణలో లేవని ట్రంప్ ఆవేదన వ్యక్తంచేశారు. వాషింగ్టన్ డిసికి రాష్ట్ర హోదా లేకపోవడంతో ఫెడరల్ పర్యవేక్షణ కొరవడుతోంది. ఫలితంగా నేరాలు పెచ్చుమీరుతున్నాయని చెబుతున్నారు. గతేడాది కూడా 14 ఏళ్ల కుర్రాడు కార్‌జాకింగ్‌లో ఒక లిఫ్ట్ డ్రైవర్‌ను చంపినట్టు ఆరోపణలు ఎదుర్కొన్నాడు. ఈ దాడిపై దర్యాప్తు కొనసాగుతోందని, మరికొంతమంది నిందితుల కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# సంక్షిప్తంగా..

## కాలిఫోర్నియాలో వేగంగా వ్యాపిస్తున్న భారీ కార్చిచ్చు!



**వాషింగ్టన్, ఆగస్టు 6:** అమెరికాలోని సెంట్రల్ కాలిఫోర్నియాలో ఈ నెల 1న అంటుకున్న భారీ కార్చిచ్చు వేగంగా వ్యాపిస్తోంది. 'గిఫోర్డ్'గా పేర్కొన్న ఈ కార్చిచ్చు ప్రస్తుతం 65 వేల ఎకరాలకు పైగా విస్తరించింది. భారీగా మంటలు ఎగసిపడుతుండటంతో చుట్టుపక్కల దట్టమైన పొగ వ్యాపించింది. లాస్‌ఏంజెలెస్, వెంచురా, కార్న్ వంటి దక్షిణ కాలిఫోర్నియా కౌంటీల్లోని నివాసితులతో పాటు పొరుగున ఉన్న లాస్‌వేగాస్‌లోని ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. గాలి నాణ్యత క్షీణిస్తుండటంతో పలు సూచనలు చేశారు. ప్రభావం ఎక్కువగా ఉండే శాంటామారియా వంటి ప్రాంతాల్లోని వారిని తరలిస్తున్నారు. మరోవైపు మంటలను అదుపు చేసేందుకు అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. సోమవారం నాటికి 3 శాతం మాత్రమే అదుపులోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు.

## తమిళనాడు మత్స్యకారులను విడిపించండి: స్టాలిన్



**చెన్నై, ఆగస్టు 6:** శ్రీలంక నౌకాదళం అరెస్టుచేసిన తమిళనాడు మత్స్యకారులను విడిపించేందుకు దౌత్యపరంగా కృషిచేయాలని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కేంద్ర విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్‌కు లేఖరాసారు. శ్రీలంక నావికాదళం 13 మంది తమిళనాడు మత్స్యకారులను తమ జలాల్లోకి ప్రవేశించారని అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం శ్రీలంక అధికారులు మొత్తం 173 ఫిషింగ్ పడవలతోపాటు 80 మంది మత్స్యకారులను అరెస్టుచేసారు. ఈ అరెస్టులవల్ల వారి కుటుంబాల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతిన్నదని చెపుతున్నారు. అంతేకాకుండా కుటుంబాల్లో ఆందోళన కూడాపఎరిగిందని తక్షణమే దౌత్యపరమైన చర్చలు, సంప్రదింపులతో వారి పడవలు, మత్స్యకారులందరినీ విడుదలచేయించాలని కోరారు. అంతకుముందు గతనెలలో కూడా స్టాలిన్ జైశంకర్‌కు ఇదే సమస్యపై మూడు లేఖలు రాసారు.

## సింహంతో చెలగాటమాడితే అంతే!

**భావ్‌నగర్, ఆగస్టు 6:** ఆహారం తింటున్న సింహానికి అత్యంత సమీపంగా వెళ్లి వీడియో తీసుకునేందుకు ప్రయత్నించి ప్రాణాల మీదకు తెచ్చుకున్న యువకుడి సంఘటన వెలుగులోకి వచ్చింది. ఈ వివరాల్లోకి వెళితే గుజరాత్‌లోని భావనగర్ జిల్లాలో ఈ సంఘటన చోటుచేసుకుంది. అడవిలో ఒక సింహం తాను వేటాడిన జంతువును తింటోంది. ఆ సమయంలో ఓ యువకుడు తన ఫోన్ చేతిలో పట్టుకుని నెమ్మదిగా దాని దగ్గరికి వెళ్లాడు. ఆ మృగరాజుతో ఓ క్లోజప్ వీడియో తీయాలన్నది అతని ఉద్దేశం. మొదట తన ఆహారంలో నిమగ్నమైన సింహం, కాసేపటికి తన దగ్గరికి వస్తున్న వ్యక్తిని గమనించింది. వెంటనే తీవ్ర ఆగ్రహానికిలోనైన సింహం, పెద్దగా గర్జిస్తూ ఆ యువకుడి వైపు దూసుకొచ్చింది. దీంతో భయపడిపోయిన ఆ యువకుడు, నెమ్మదిగా వెనక్కి అడుగులు వేస్తూ అక్కడి నుంచి తప్పుకున్నాడు. అదృష్టవశాత్తూ సింహం తన ఆహారం వద్దకు తిరిగి వెళ్లిపోవడంతో అతను సురక్షితంగా బయటపడ్డాడు. ఆ సమయంలో చుట్టుపక్కల ఉన్నవారు భయంతో కేకలు వేయడం వీడియోలో వినిపించింది.

## పక్షి ఢీకొట్టడంతో విమానం క్యాబిన్ మొత్తం పొగలు

**ప్యారిస్, ఆగస్టు 6:** పారిస్ వెళ్తున్న ఒక విమానం ముక్కు భాగాన్ని పక్షిఢీకొనడంతో క్యాబిన్ మొత్తం పొగతో నిండిపోయింది. దీంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. అనంతరం విమానం బయలుదేరిన 20 నిమిషాలకే వెనక్కి వచ్చింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను ఆర్‌టిడాట్‌కామ్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. అందులో ఒక ప్రయాణికుడు ఆక్సిజన్ మాస్క్ పట్టుకుని భయపడుతుండటం కనిపిస్తుంది. ఐబేరియా విమానం ఐబి579 మాడ్రిడ్‌లోని అడోల్ఫో సువారెజ్ మాడ్రిడ్‌బారాజాస్ విమానాశ్రయం నుంచి బయలుదేరింది. గాల్లోకి ఎగిరిన 20 నిమిషాలకే ఒక పెద్ద పక్షి విమానం ముక్కు భాగాన్ని బలంగా ఢీకొంది. దీంతో విమానాన్ని వెనక్కి మళ్లించి అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సి వచ్చింది. విమానంలో ఉన్న ప్రయాణికుడు జియాన్‌కార్లో సాండోవల్ ఈ భయానక దృశ్యాన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మొదట అది సాధారణ గాలి దుమారం అనుకున్నాం, కానీ తర్వాత భయానక శబ్దాలు వినిపించడం మొదలైంది. ఏదో జరిగిందని మాకు అర్థమైందని ఆయన పేర్కొన్నారు.


7-8Pg6exHMNWJQE_7-8Pg6exHMNWJQE.qxd 8/7/2025 12:26 AM Page 1



# ఎంపి లాడ్స్ నిధులను ఏడాదికి 5 నుంచి 10 కోట్లకు పెంచండి

## - ఎంపి లాడ్స్ పనులకు పూర్తిగా జిఎస్‌టి మినహాయింపు ఇవ్వండి
## - లోక్ సభలో అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ

**అనంతపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త బ్యూరో** ఎంపి లాడ్స్ నిధులను ప్రతి ఏటా ఒక్కొక్క ఎంపికి కేటాయించే రూ.5 కోట్లను కేంద్ర ప్రభుత్వం 10 కోట్లకు పెంచాలని అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ బుధవారం లోక్ సభలో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎంపి లాడ్స్ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులపై జిఎస్‌టి మినహాయింపును కూడా ఇవ్వాలని ఆయన కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్‌లో నిబంధన 377 కింద ఎంపి లాడ్స్ పథకంలో తక్షణ మార్పులు చేపట్టాలని బుధవారం పార్లమెంట్ సమావేశాల్లో విజ్ఞప్తి చేశారు. 2011 నుంచి ప్రతి ఎంపికి ఎంపి లాడ్స్ కింద ఏడాదికి 5 కోట్లు నిధులను కేటాయిస్తున్నారన్నారు. పెరిగిన ద్రవ్యోల్బనం, నిర్మాణ వ్యయాల పెరుగుదల, ప్రజా అవసరాలు పెరుగుదలతో నిధులు తక్కువ వస్తున్నాయని అనంతపురం లోక్ సభ వంటి గ్రామీణ నియోజకవర్గాల్లో తాగునీటి కొరత, రహదారుల నిర్మాణం, ఇతర అభివృద్ధి పథకాలు చేపట్టేందుకు ప్రస్తుతం ప్రాథమిక అవసరాలకే ఎంపి లాడ్స్ నిధులు సరిపోవడం లేదని, అందులో భాగంగా రూ.5 కోట్ల నుంచి 10 కోట్లకు పెంచాల్సిన అవసరం ఉందని ఆయన విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ఎంపి లాడ్స్ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులపై జిఎస్‌టి మినహాయింపు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.



కేంద్రం అమలు చేస్తున్న ఇతర సంక్షేమ పథకాల మాదిరే ఎంపి లాడ్స్ పనులకు జిఎస్‌టి మినహాయింపు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

ఇలాంటి చర్యల ద్వారా వెనుకబడిన రాయలసీమ లాంటి ప్రాంతాల్లో గ్రామీణ అభివృద్ధి చర్యలకు గ్రామీణాభివృద్ధి చర్యలను విస్తృతంగా చేపట్టేందుకు కేంద్రం ఆదుకున్నట్లు అవుతుందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ఇతర మంత్రిత్వ శాఖలను ఎంపి అంబికా లక్ష్మినారాయణ ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

ఈ విషయం లోక్ సభలో చర్చనీయాంశంగా మారింది.





కోనసీమ యూత్ సమ్మిట్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి నారా లోకేష్

# యూత్ సమ్మిట్‌ల ద్వారా యువత నైపుణ్యాలను మరింత మెరుగు పరుచుకోవాలి : మంత్రి లోకేష్

**విజయవాడ,ఆగస్టు 6, ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆగస్టు 12న రాష్ట్ర కార్మిక శాఖామాత్యులు వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో రామచంద్రాపురంలో జరుగనున్న ..కోనసీమ యూత్ సమ్మిట్.. పోస్టర్ ను బుధవారం ఉదయం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో రాష్ట్ర ఐటీ మరియు విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ., యువత లో దాగి ఉన్న టాలెంట్ ను, స్కిల్స్ ను రాష్ట్ర భవిష్యత్ అవసరాల కోసం వినియోగించుకునేందుకు కోన సీమ యూత్ సమ్మిట్ వంటి కార్యక్రమాలు దోహద పడతాయన్నారు. యువత తమ ఆలోచనలు వ్యక్తపరచడానికి యూత్ సమ్మిట్ సరి అయిన వేదికగా ఉపయోగపడుతుందని మంత్రి లోకేష్ అభిప్రాయం వ్యక్తం చేశారు. అభివృద్ధి అజండాగా భవిష్యత్ ప్రణాళికలు చర్చించడంతో పాటు, యువత లోని నాయకత్వ లక్షణాలు, పరిస్థితులకు తగినట్లు వేగంగా నిర్ణయాలు తీసుకునే ఆలోచన విధానాలను యూత్ సమ్మిట్ వంటి కార్యక్రమాల ద్వారా యువత అలవర్చు కోవాలని ఆయన సూచించారు. యువతకు ఎంతో ఉపయోగపడే ఇటువంటి కార్యక్రమ నిర్వహణ కు నడుబిగించిన మంత్రి సుభాష్ ను ఈ సందర్భంగా ఐటీ, విద్యా శాఖ మంత్రి లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు. కేబినేట్ సమావేశానికి ముందు జరిగిన ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులైన నిమ్మల రామానాయుడు, ఆనం రాం నారాయణ రెడ్డి, కొలుసు పార్థసారథి, సవిత, గుమ్మడి సంధ్యారాణి, అనగాని సత్య ప్రసాద్, రాం ప్రసాద్ రెడ్డి, కొండపల్లి శ్రీనివాస్, జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# బాలాజీనగర్‌వాసులకు చిరుతల భయం !



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** అనాదికాలం నుండి ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి పలు రకాలుగా సేవలందించిన కుటుంబాలు, ఉద్యోగులు ,వ్యాపారులు, స్థానికులు ఇలా సుమారు ఐదువేల వరకు కుటుంబాలు నివాసముంటున్న తిరుమల బాలాజీనగర్ వాసులకు చిరుతల భయం వెంటాడుతోంది. ఇంకా ఏనుగులు, విషసర్పాలు, ఎలుగుబంట్లు,జింకలు కూడా ఈ పరిసరాల్లో ఆహారం కోసం వస్తుంటాయి. ఇలా వచ్చినపుడు ఇతర జంతువులు దాడిచేయడం అరుదుగా జరుగుతుంది. శేషాచలం అటవీప్రాంతం మధ్యలో ఏర్పాటైన బాలాజీనగర్‌లో గత దశాబ్దకాలంగా చిరుతలు, జింకలతో సావాసం చేయాల్సిన దుస్థితి ఉందని స్థానికులు వాపోతున్నారు. పైగా చీకటిపడితే ఎటువైపు నుండి చిరుతలు, పాములు ,ఎలుగుబంట్లు వస్తాయని భయాందోళన చెందుతున్నారు. రెండురోజుల క్రిందట ఏకంగా బాలాజీనగర్ సమీపంలోని గంగమ్మ ఆలయంవద్దకు చిరుతపులి రావడం, ఆ పరిసరాల్లో సంచరించడం సిసికెమెరాల్లో రికార్డయ్యింది. అంతేగాక పిల్లిని వేటాడేందుకు ప్రయత్నించి చివరకు అడవిబాట పట్టింది. బాలాజీనగర్ వాసుల భద్రతకు అటవీసరిహద్దుచుట్టూ కంచే వేస్తామని టిటిడి అధికారులు, తిరుపతి ఎమ్మెల్యే హామీ కూడా కలగానే మిగిలిపోయింది. బాలాజీనగర్‌లో అధికులు పలు రకాల వ్యాపారాలు చేసుకుని, టిటిడిలో విధులు ముగించుకుని అర్ధరాత్రి వేళ కూడా ఇళ్ళకు చేరుకుంటారు. ఈ సమయంలో చిరుతపులులు దాడిచేస్తే పరిస్థితి ఏంటనే భయం ఉంది. కొన్ని వీధుల్లో వీధిదీపాలు కూడా సరిగా వెలగడంలేదని ఆవేదన చెందుతున్నారు. గతంలో ఈ ప్రాంతవాసులు కోళ్ళు,కుక్కలను పెంచుకోవడం నిషేధించారు. అయినా ఇళ్ళల్లో వదలిపెట్టిన చెత్తాచెదారం, ఆహారపదార్థాలు కూడా చిరుతలు రావడానికి కారణమని అటవీఅధికారుల వాదన. అటవీప్రాంతానికి సమీపంలోనే ఉన్న బాలాజీనగర్‌వాసులకు రక్షణగా కంచే ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# కృష్ణమ్మ హారతుల్లో పాల్గొన్న ఇఒ దంపతులు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 6, ప్రభాతవార్త** పవిత్ర కృష్ణవేణి నదీమతల్లికి సమర్పించే హారతుల కార్యక్రమంలో ఇఒ వికె శీనా నాయక్ దంపతులు బుధవారం పాల్గొన్నారు. అనంతరం ఆయన దుర్గమ్మవారి ఆలయ బస్సులో ప్రయాణించి భక్తులతో సౌకర్యాలపై ముచ్చటించారు.

-శాశ్వత అన్నదాన పథకానికి విరాళం: దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1,01,116ల విరాళాన్ని మరియు బంగారు తాపడం పనులకు రు.1,01,116ల విరాళాన్ని బీమవరంకు చెందిన ఎం రాఘవమ్మ, కుటుంబీకులు బుధవారం అందించారు. అలాగే విజయవాడకు చెందిన మానేపల్లి వేంకట పద్మావతి, వేంకటలక్ష్మి రాజా పేరిట ప్రతిరోజు ఇద్దరికి అన్నదానం జరపడానికి రు.1లక్ష విరాళాన్ని బుధవారం ఆలయాధికారులకు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# స్వయం సహాయక సంఘాలకు లోకోస్ యాప్

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** స్వయం సహాయక సంఘాలకు చెందిన పూర్తి లావాదేవీలు, సమావేశాలు తదితర వివరాలు అన్నీ ఒకేచోట ఉంచేందుకు కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన లోకోస్ యాప్ త్వరలో అందుబాటులోకి రానుంది. అవకతవకలను అరికట్టేందుకు, మహిళలకు పూర్తిస్థాయిలో సమాచారం అందించేందుకు 2023లో దీనిని పోర్టల్ రూపంలో తీసుకొచ్చింది. అయితే రాష్ట్రంలో ఇది పూర్తి స్థాయిలో అమలులోకి రాలేదు.. కూటమి అధికారంలోకి రావడంతో దీంతో క్షేత్రస్థాయి నుంచి దీని నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే జిల్లా, క్లస్టర్, మండల, గ్రామస్థాయిలో శిక్షణ మొదలు పెట్టారు. వీవోల నుంచి అధికారుల వరకు అందరికీ అవగాహన కల్పిస్తున్నారు. పొదుపు సంఘాలకు మంజూరవుతున్న రుణాల్లో కేంద్ర ప్రభుత్వం వాటా 60 శాతం. ఎన్‌ఆర్‌ఎల్‌ఎం(జాతీయ గ్రామీణ లైవ్లీహుడ్ మిషన్) పథకం కింద నిధులు ఇస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో దీనికి అనుబంధంగా ఎస్ ఎన్‌ఆర్‌ఎల్‌ఎం అమలవుతోంది. దీనిని సెర్ప్ శాఖ పర్యవేక్షిస్తోంది. ఇతర రాష్ట్రాల్లోనూ వివిధ విభాగాలు చూస్తున్నాయి. ఈ సందర్భంగా దేశం మొత్తం వివరాలు ఒకేచోట ఉండేలా ప్రణాళికలు చేపట్టారు. ఇందులో భాగంగా ఈ యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు.సిబ్బందికి శిక్షణ పూర్తయ్యాక అన్ని వివరాలు ఈ యాప్‌లో కనిపించనున్నాయి. ఆండ్రాయిడ్ ఫోన్ లలో ప్లేస్టోర్ ద్వారా దీనిని డౌన్‌లోడ్ చేసుకోవాలి. అనంతరం ప్రత్యేక లాగిన్ ఐడీల ద్వారా ఎక్కడినుంచైనా వివరాలు చూడొచ్చు. సంఘాలతో పాటు జీవనోపాధుల ఫొటోలు, ఇతర వివరాలన్నీ ఇందులో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని, దీంతో ఆర్థికస్థితిగతులు తెలుస్తాయని డీఆర్డీఏ అధికారులు తెలిపారు,

# చట్టసభల్లో ఒబిసి రిజర్వేషన్లిచ్చే వరకు పోరాడతాం

## ఎంపిలు ఆర్ కృష్ణయ్య, బీద మస్తాన్

**అమరావతి, ఆగస్టు 6, ప్రభాతవార్త :** చట్టసభల్లో స్థానిక సంస్థల్లో జనాభా దామాషా ప్రకారం ఒబిసి రిజర్వేషన్లు సాధించడమే తమ అంతిమ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వంపై అన్ని వైపుల నుండి ఒత్తిడి తెచ్చి సాధిస్తామని రాజ్యసభ సభ్యులు , బిసి జాతీయ నేతలు ఆర్ కృష్ణయ్య, బీద మస్తాన్‌రావులు అన్నారు.





విజయవాడలోని ఏపి కాన్ఫరెన్స్ భవన్లో బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఓబిసి జాతీయ సెమినార్‌లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ ఓబిసి హక్కుల సాధనకు దేశవ్యాప్తంగా పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌లు మహోన్నత కార్యక్రమం ముందుకు తెచ్చారన్నారు. ఓబిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖకోసం కేంద్రంలో కృషిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సుజాన్ సింగ్, రాష్ట్ర నేతలు ఉన్నవ సుబ్బారావు, చాటపర్తి పోసి బా గిడ్డ నాయుడు పరుశురాం, సుధాకర్ సింగ్ ఉన్నారు.

# యుద్ధప్రాతిపదికన పద్మావతి కళాశాల విద్యార్థినుల సమస్యలు పరిష్కారం

## - టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు

**తిరుపతి,ఆగస్ట్ 6ప్రభాతవార్తప్రతినిధి:** విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న తిరుమల తిరుపతిదేవస్థానం పరిధిలోని పద్మావతి మహిళ జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు వెల్లడించారు.



విద్యార్థినులకు హాస్టల్స్ లో, గదుల్లో ప్రాథమిక అవసరాలను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని అక్కడికక్కడే జెఇఒ వీరబ్రహ్మాంను ఆదేశించారు. విద్యార్థినులకు సౌకర్యంగా హాస్టల్స్‌సామర్థ్యాన్ని పెంపొందించాలని, వసతి సౌకర్యం పెంచాలని, వైద్యసౌకర్యాలు కల్పించాలని ఆదేశాలిచ్చారు. వేడినీటికోసం సోలార్ వాటర్ హీటర్స్, ఇ-లెర్నింగ్ సెమినార్ హాల్ ఏర్పాటుచేయాలని సూచించారు. పద్మావతి మహిళ జూనియర్ కళాశాల విద్యార్థినులు పలు సమస్యలను తనవరకు తీసుకువచ్చారని, ఆ సమస్యలు స్వయంగా తెలుసుకుని పరిష్కారానికి బుధవారం ఉదయం టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, టిటిడి జెఇఒ వీరబ్రహ్మాం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఛైర్మన్ బిఆర్‌నాయుడు పద్మావతి మహిళ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ విద్యార్థినులతో పలకరించి వారినుండి సౌకర్యాలు కల్పనపై ఆరాతీశారు. టిటిడి విద్యాసంస్థల్లో విద్యార్థినులు చక్కగా చదువుకునే అవకాశం ఉందని, నాణ్యమైన విద్యాబోధన, హాస్టల్ వసతి కల్పిస్తున్నామన్నారు. హాస్టల్స్ లో మరమ్మతులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ సౌకర్యం తదితర అంశాలపై ఆయన టిటిడి డిఇఒ వెంకటసునీల్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.భువనేశ్వరి,ఎస్ఇ మనోహరంతో చర్చించారు. అధికారులు అభివృద్ధికి సంబంధించి నివేదిక తయారుచేసి కార్యాచరణ సిద్ధంచేయాలని ఛైర్మన్ నాయుడు సూచించారు. విద్యార్థినులు చదువుకునేందుకు చక్కటి వాతావరణం, సౌకర్యాలు ఉండటం ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా కళాశాలలో ఉత్తీర్ణతశాతం బావుందన్నారు.

# బెల్టు షాపు కోసం టిడిపి నేతల మధ్య ఘర్షణ

## - మారణాయుధాలతో పరస్పరం దాడికి యత్నం

**కళ్యాణదుర్గం, ఆగస్టు 6 ప్రభాతవార్త :** కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని కుందుర్పి మండలం ఎళ్లచింత గ్రామంలో బుధవారం బెల్ట్ షాప్ నిర్వహణపై తెలుగుదేశం నేతల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. గ్రామస్తుల కథనం మేరకు తెలుగుదేశం పార్టీకి చెందిన వద్దే తిమ్మప్ప గత సంవత్సర కాలంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నారు. అయితే అదే గ్రామానికి చెందిన మరో టిడిపి నేత వీరారెడ్డి మరో బెల్ట్ షాపుని తెరవడంతో ఘర్షణకు కారణమైంది. ఈ నేపథ్యంలో ఇద్దరు టిడిపి నేతల మధ్య బెల్ట్ షాపు నిర్వహణపై మారణాయుధాలు కొడవళ్ళు,ఇనుప రాడ్లు తీసుకొని ఘర్షణకు దిగారు. బెల్ట్ షాపు కోసం గ్రామంలో టిడిపిలో రెండు వర్గాలు ఏర్పడినట్లు అయింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

# సీమ మీదుగా సికింద్రాబాద్-మైసూర్ మధ్య బై వీక్లీ రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 6,ప్రభాతవార్త** రాయలసీమ మీదుగా సికింద్రాబాద్-మైసూర్-సికింద్రాబాద్‌ల మధ్య బై వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్ల సర్వీసులు నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ నుంచి మైసూర్ వెళ్లేనెంబర్ 07033ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 8నుంచి 29వరకు ప్రతి సోమ,శుక్రవారాల్లో సికింద్రాబాద్ నుంచి రాత్రి 10.10గంటలకు బయలుదేరి మంగళ,శనివారాల్లో సాయంత్రం 4గంటలకు మైసూరు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మైసూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07034ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 5.20గంటలకు మైసూరులో బయలుదేరి బుధ,ఆదివారాల్లో ఉదయం 11గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైలు సర్వీసులు మార్గమధ్యలో బేగంపేట, లింగంపల్లి, వికారాబాద్,తాండూరు ,సేడం,యాద్గీర్,క్రిష్ణా, రాయచూరు, మంత్రాలయం, ఆదోని,గుంతకల్లు, అనంతపురం,ధర్మవరం, హిందూపురం, యలహంక,బెంగళూరు కంటోన్మెంట్, బెంగళూరు సిటీ,కెన్‌గేరి,మాండ్య స్టేషన్లలో నిలుస్తాయి.

# విశాఖ రైల్వే జోన్ పిసిఇఇగా ఎపి శర్మ

## - ఆదేశాలు జారీ చేసిన రైల్వే బోర్డు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 6,ప్రభాతవార్త** భారతీయ రైల్వేలో విశాఖపట్నం కేంద్రంగా కొత్తగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ విద్యుత్ విభాగం ప్రిన్సిపల్ సిఇఇగా ఏపి శర్మను నియమిస్తూ రైల్వే బోర్డు ప్రత్యేక సంచాలకులు రవీందర్ పాండే బుధవారం ఆదేశాలు జారీచేశరు. ప్రస్తుతం నైరుతి రైల్వేజోన్‌లో పిసిఇఇగా(ప్లానింగ్)గా పనిచేస్తున్న శర్మ 1987వ బ్యాచ్‌కు చెందిన భారతీయ రైల్వే డైరెక్ట్ ఐఆర్‌ఎస్ అధికారి, రైల్వేలోని వివిధ డివిజన్‌లు, జోన్‌లలో ఆయన వివిధ హోదాల్లో పనిచేశారు.

# కనిమొళిని కలిసిన మంత్రి సీతక్క, మేయర్ సుధారాణి

## ఇరు రాష్ట్రాల్లో అమలవుతున్న



## పథకాల అమలు పురోగతిపై చర్చ

**వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త :** డి ఎం కే కు చెందిన లోక్ సభ సభ్యురాలు కనిమొళిని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, గ్రేటర్ వరం గల్ మేయర్ గుండు సుధారాణి ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో అమలవు తున్న వివిధ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలను ఇరు వురు నేతలు పంచుకున్నారు. అనం తరం కనిమొళి సీతక్కను తమిళ నాడు రావాలని ఆహ్వానించారు. ఈ ఆహ్వానంపట్ల సీతక్క ఎంపికి కృతజ్ఞ తలు తెలియజేశారు.

# కాళేశ్వరంపై అసెంబ్లీలో చర్చ జరగాలి

## కెసిఆర్ ప్రజలకు వాస్తవాలను తెలియజెప్పాలి
## నత్తనడకన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు
## సిపిఐ జాతీయ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో/జడ్చర్ల,ఆగస్టు 6 ప్రభాత వార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై జస్టిస్ పిసి గోష్ కమిషన్ రిపోర్ట్‌పై బయట చర్చలు చేయడం కాదు అసెంబ్లీలో చర్చలు జరగాలని సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలోని గౌడ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సిపిఐ జిల్లా మహాసభల్లో చాడ వెం





కటరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మీడియాతో మాట్లాడుతూ. కాళేశ్వరంపై గోష్ కమిషన్ రిపోర్ట్ పై మంత్రి వర్గం సమావేశమై చర్చించి ఈ అంశంపై అసెంబ్లీలో చర్చించాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. అసెంబ్లీలో కాళేశ్వరంపై తీర్మానం చర్చల్లో అప్పటి ముఖ్యమంత్రి ప్రస్తుత ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ తప్పనిసరిగా పాల్గొని వాస్తవాలను ప్రజలకు తెలపాలని అన్న మంత్రివర్గం ఆమోదం లేకుండా కాళేశ్వరం నిర్మాణం జరిగిందని కాళేశ్వరం కాదు కూలేశ్వరం అయిందా అని, కాళేశ్వరం కమిషన్ కాదు కాంగ్రెస్ కమిషన్ అని బయట రకరకాల చర్చలు జరుగుతున్నాయని బయట చర్చలు కాదు, అసెంబ్లీలో చర్చలు చేస్తే ప్రజలు ఎవరు ఏంటి అనేది గుర్తిస్తారని అన్నారు. బీసీలకు 42 రిజర్వేషన్ పై కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో చేస్తుంది ధర్నాకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని కేంద్ర ప్రభుత్వంకూడా ఈ అంశంపై నాన్చకుండా త్వరగా ఆమోదం తెలపాలన్నారు. సినీ కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని ఖండిస్తు న్నామని మొండిగా వ్యవహరిస్తున్న నిర్మాతల మండలిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారి సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్క రించాలని ఆయన డిమాండ్‌చేశారు. సినీ కార్మికుల సమ్మెకు సీపీఐ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.

# నటుడు విజయ్ దేవరకొండను నాలుగు గంటలు ప్రశ్నించిన ఇడి

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన బెట్టింగ్ యాప్‌కు సంబంధించి దక్షిణాది సినీతారలను కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ (ఈడీ) విచారించడం కొనసాగుతూనే వుంది. గత నెల 30వ తేదీన ప్రకాష్ రాజ్‌ను ఐదు గంటల పాటు విచారించిన హైదరాబాద్ ఈడీ విభాగం అధికారులు బుధవారం విజయ్ దేవరకొండను నాలుగున్నర గంట లపాటు విచారించారు. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ తన బ్యాంకుల లావాదేవీలను, తాను ఏ యాప్‌తో ఒప్పందం కుదుర్చు కున్నానో? దాని వివరాలు, ఆ సంస్థ నుంచి తీసుకున్న నగదు వివరాలను ఈడీ అధికారులకు అందజేశారు. కాగా విచారణ అనంతరం విజయ్ దేవరకొండ మీడియాతో మాట్లాడుతూ బెట్టింగ్ యాప్‌లో తన పేరు రావడంతో విచారణకు హాజరైనట్లు తెలిపారు. అయితే భారత్‌లో బెట్టింగ్ యాప్ ఒక్కటే లేదని గేమింగ్ యాప్ కూడా వుందని ఆయన తెలిపారు. తాను బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేయ లేదని, ఎ23అనే గేమింగ్ యాప్ కోసం పనిచేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ రెండుయాప్‌లకు ఒకదానితో మరొకదానికి సంబంధంలేదని ఆయన తెలిపారు. దేశంలో చాలా రాష్ట్రాల్లో గేమింగ్ యాప్స్‌కు చట్టబద్ధత వుందని, ఈ యాప్స్‌నుంచి జీఎస్‌టితో పాటు ఆయా రాష్ట్రాలు స్థానిక పన్నులను కూడా వసూలు చేస్తున్నారని, వీటికి ఆయా రాష్ట్రాలు రిజిస్ట్రేషన్ లైసెన్స్ ఇస్తున్నా యని విజయ్ దేవరకొండ తెలిపారు. కాగా ఇదే కేసులో రానాతో పాటు మంచు లక్ష్మీలను కూడా ఈడీ అధికారులు విచారించనున్నారు.

# నేడు గోవాలో జాతీయ ఓబిసి మహాసభ

## హాజరుకానున్న గోవా,మహారాష్ట్ర సిఎంలు: జాజుల వెల్లడి

**హైదరాబాద్, ఆగస్టు 6,ప్రభాతవార్త:** గోవా రాష్ట్రంలోని డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆడిటోరియంలో గురువారం పదవ జాతీయ ఓబీసీ మహాసభను నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. మహాసభకు ముఖ్య అతిథులుగా గోవా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర పడ్నవిస్, మహారాష్ట్ర పిసిసి అధ్యక్షులు నాన్న పటేలే,మాజీమంత్రి,ఎంపీ ఈటల రాజేందర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తోపాటు దేశంలోని అఖిల పక్ష పార్టీల నాయకులు, దేశవ్యాప్తంగా ఉన్న సామాజిక ఉద్యమకారులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ నుండి వెయ్యి మంది ఓబీసీ ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు.

# రాష్ట్ర వ్యాప్తంగా సైబర్ జాగృతా దివస్

## సైబర్ నేరాల కట్టడికి ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని టిజిసిఎస్‌బి డైరక్టర్ శిఖా గోయల్ వెల్లడి



బంజారాహిల్స్‌లోని టిజిసిఎస్‌బి కార్యాలయంలో సైబర్ జాగృతా దివస్ కార్యక్రమంలో ఎన్‌సిసి విద్యార్థులతో కలిసి పాల్గొన్న పోలీసు అధికారులు.

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సైబర్ నేరాలను నివారించేందుకు, దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిజిసిఎస్‌బి) బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా సైబర్ జాగృతా దివస్ పేరిట ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని అన్ని పోలీసు విభాగాల్లో గల పాఠశాలలు, కాలేజిలలో 577 సైబర్ అవగాహన కార్యక్రమాలను ఒకేసారి నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలలో వేలాది మంది విద్యార్థులతో పాటు విద్యావేత్తలు, సైబర్ నేరాలపై అవగాహన కలిగిన నిపుణులు పాల్గొన్ని సైబర్ నేరాలను ఎలా నివారించాలనే దానిపై చర్చాగోష్టి నిర్వహించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. దీంతో పాటు ప్రతీ పోలీసు యూనిట్ తమ పరిధిలోని విద్యా సంస్థలతో కలిపి ముఖ్యమైన అంశాలపై విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించింది. ఇందులో బిజినెస్ ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు, ఐటెంటిటి థెఫ్ట్, లోన్ మోసాలు, ప్రకటనల మోసాలు, ఆన్‌లైన్ భద్రతా మోసాలకు సంబంధించి వాటిపై నిపుణులు విపులంగా వివరించారు. దీంతో పాటు విద్యార్థులకు సైబర్ సేఫ్టీ క్విజ్‌లు, సైబర్ క్రైం అంశాలపై చిన్నపాటి నాటకాలు, రెండు నిమిషాల అవగాహన రీల్స్, పోస్టల్ మరియు వకృత్వ పోటీలు నిర్వహించి వీటిలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ తరహా కార్యక్రమాల వల్ల రేపటి పౌరులైన విద్యార్థుల్లో సైబర్ నేరాలపై మరింత అవగాహన కలుగుతుందని, దీంతో పాటు నేరాల నివారణకు ఎలా వ్యవహరించాలనే దానిపై వారికి మంచి ఆలోచన వస్తుందని టిజిసిఎస్‌బి డైరక్టర్ శిఖా గోయల్ తెలిపారు. ఈ సందర్భంగా అవగాహన కార్యక్రమాల్లో జిల్లా పోలీసు అధికారుల, ఎస్ హెచ్‌ఓలు గెస్ట్ స్పీకర్లుగా వ్యవహరించడంతో పాటు జడ్జిలుగా వుండి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో గెలిచిన పోస్టర్లు, నినాదాలు, ముఖ్యమైన సైబర్ భద్రతా సందేశాలు విద్యాసంస్థల సైబర్ ఫ్రీ వాల్ లో ప్రదర్శించేందుకు ఆదేశాలు జారీ చేశారు. కాగా బుధవారం రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సైబర్ జాగృతా దివస్‌ను పురస్కరించుకుని జరిగిన కార్యక్రమాల్లో ముఖ్యాంశాలను సోషల్ మీడియాలో షేర్ చేయనున్నారు. కాగా రాష్ట్రంలో ఒకేరోజు సైబర్ నేరాల నివారణకు సంబంధించి 577 కారక్రమాలు జరగడం ఇదే తొలిసారిగా టిజిసిఎస్‌బి డైరక్టర్ శిఖా గోయల్ తెలిపారు. ప్రజలతో మమేకం అయ్యేందుకు దోహదం చేస్తుందని ఆమె తెలిపారు.

# గొలుసు చోరీ కేసులో నేరగాడి అరెస్టు

## నిందితుడిపై 26 క్రిమినల్ కేసులున్నట్లు వెల్లడించిన పోలీసులు

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** దేశ రాజధాని ఢిల్లీలో విఐపి జోన్‌లో కాంగ్రెస్ ఎంపి ఆర్.సుధ గత సోమవారం ఉదయం ఆరున్నర గంటల సమయంలో వాకింగ్ చేస్తుండగా ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కుని రెప్పపాటులో ఉడాయించిన నేరగాడిని పోలీసులు అరెస్టు చేయడంతో పాటు అతని వద్ద నుంచి బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. ఎంపి మెడలో గొలుసును స్నాచింగ్‌కు పాల్పడ్డ నేరగాడిని సోహన్ రావత్ (24)గా గుర్తించారు. నిందితుడు దక్షిణ, తూర్పు ఢిల్లీలోని ఒక్లాకు చెందిన వాడుగా తేలింది. ఢిల్లీలోని చెక్ రిపబ్లిక్ కార్యాలయం సమీ పంలో గల చాణక్యపూరి వద్ద ఫుల్‌ఫేస్ హెల్మెట్ ధరించి స్కూటర్‌పై వచ్చిన రావత్ స్నాచింగ్‌కు పాల్పడగా

ఈ సందర్భంగా ఎంపి సుధ మెడకు గాయం అయ్యింది. ఈ ఘటనపై ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి రంగంలో దిగిన ఢిల్లీ పోలీసులు, సౌత్ ఢిల్లీ పోలీసులు నేరగాడిని పట్టుకునేందుకు సంయుక్తంగా ఆపరేషన్ చేబట్టారు.

7-8P g7exHMNWJQE_7-8P g7exHMNWJQE.qxd 8/7/2025 12:25 AM Page 1





బుధవారం యూరియ కోసం బారులు తీరిన రైతులు

## దుబ్బాకలో యూరియా తిప్పలు

దుబ్బాక, ఆగస్టు 6, ప్రభాతవార్త: యూరియ కోసం రైతులు గత మూడురోజులుగా పడిగాపు కాస్తున్న యూరియ అందడంలో జాప్యం జరుగుతోంది. వర్ష కాలంలో రైతులు అధిక మొత్తంలో వరి, అలాగే మొక్కజొన్న, పత్తిసాగు కోసం యూరియ అధికంగా అవసరం ఉండగా తగినంతగా యూరి య రైతులకు అందుబాటులో లేకపోయింది. దుబ్బాక మండల పరిధిలోని వ్యవసాయ సహకార సంఘంకార్యాలయం ఎదుట బుధవా రం రైతులు యూరియ కోసం ఉదయం నుండి రాత్రి వరకు బారులు తీరారు. ప్రతి రోజు కేవలం 556 బస్తాల యూరియ మాత్రమే దుబ్బాకకు దిగుమతి అవుతోంది కాని ఇది రైతులకు సరిపో వడం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతు లకు యూరియా అందించడంలో ప్రభుత్వం, అధికారులు పూర్తిగా విఫలమయ్యారు.

# జాతీయ చేనేత దినోత్సవం నిర్వహణకు ప్రభుత్వం ఏర్పాట్లు

## 33మంది నేత కార్మికులు,డిజైనర్లు కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డులకు ఎంపిక

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు6: రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో గురువారం జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 33 మంది నేత కార్మికులు, డిజై నర్లకు కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డులు ప్రదానం చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత, పవర్‌లూమ్ కార్మికుల సంక్షేమం, అభివృద్ధికి పలు కార్యక్రమాలను అమలు చేసింది. అన్ని శాఖలు, కార్పొరేషన్లు, సంస్థలు టిజిఎస్‌సిఓ ద్వారా వస్త్రాలు కొనుగోలు చేయాలనే ఆదేశాలు జారీ చేసింది. 2025–26లో ఇప్పటివరకు రూ.587.26 కోట్ల విలువైన ఆర్డర్లు ఇచ్చింది. ఇందిరా మహిళా శక్తి స్వయం సహాయక బృందాలకు ఏడాదికి రెండు సార్లు ఉచితంగా చీరల పంపిణీ. 65 లక్షల మంది మహిళలకు పంపిణీ చేసేందుకు 131 మ్యాక్స్, 56 చిన్నతరహా పరిశ్రమలలో చీరలు తయారు చేయిస్తున్నారు. రూ.50 కోట్ల కార్పస్ ఫండ్‌తో గత ఏడాది టిజిఎస్‌సీఓ నోడల్ ఏజెన్సీగా వేముల వాడలో యార్న్ డిపోను ఏర్పాటు చేసింది. కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ని హైదరా బాద్‌లో నెలకొల్పింది. చేనేత కార్మికులకు రూ.లక్ష వరకు రుణ మాఫీ పథకాన్ని ప్రభుత్వం అమలు చేసింది. ఈ పథకానికి రూ.33 కోట్లు మంజూరు చేసింది. తెలంగాణ చేనేత అభయహస్తం (నేతన్న పొదుపు- (థ్రిఫ్ట్ ఫండ్)లో భాగంగా కార్మికులు తమ జీతం నుండి 8శాతం పొదుపు చేస్తే, ప్రభుత్వం వారి జీతానికి డబుల్ మద్దతుగా ఇస్తుంది. ఈ పథకంతో దాదాపు 36,133 మంది కార్మికులు లబ్ధి పొందుతున్నారు. పవర్‌లూమ్ కార్మికుల థ్రిఫ్ట్ ఫండ్ పథకంలో దాదాపు 15 వేల మంది లబ్ధిపొందుతున్నారు. ఈ ఏడాది బడ్జెట్లో ఈ పథకానికి రూ.30 కోట్లు కేటాయించారు. తెలంగాణ నేతన్న భద్రత పథకం కింద చనిపోయిన చేనేత, అనుబంధ కార్మికుల కుటుంబాలకు రూ.5లక్షల ఆర్థిక సాయం అందజేస్తుంది. తెలంగాణ నేతన్నకు భరోసా పథకాన్ని కూడా ప్రభుత్వం అమలు చేస్తోంది. కార్మికులకు ప్రోత్సాహకంగా సంవత్సరానికి రూ.18 వేలు, అనుబంధ కార్మికులకు రూ.6వేలు అందిస్తుంది. ఈ ఏడాది రూ.12.20 కోట్ల పరిపాలనా అనుమతి కూడా ఇచ్చింది. **కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డుకు ఎంపికైన వారి జాబితా:** కరీంనగర్– తుమ్మ రామస్వామి,కరీంనగర్– గుర్రం కొండయ్య, మంచిర్యాల–లిక్కి శంకరయ్య, వరంగల్–కంటె నర్సింగరావు,జనగాం–న్యాలపల్లి విజయ ప్రకాశ్, రాజన్న సిరిసిల్ల– ఎల్లిరేఖ, రంగారెడ్డి–గంజం శ్రీనివాస్, రంగారెడ్డి– గుర్రం చంద్రమౌళి,హైదరాబాద్–కర్నాటి రమేశ్,సిద్దిపేట–జిందం రాజేశం, సిద్దిపేట–బైరి శ్రీనివాస్,సిద్దిపేట–మంతారి వెంకటేశం,యాదాద్రి భువనగిరి–గూడ పవన్,యాదాద్రి భువనగిరి–కొలను శంకర్,యాదాద్రి భువనగిరి–సామల భాస్కర్, యాదాద్రి భువనగిరి–మంగళపల్లి శ్రీహరి,యాదాద్రి భువనగిరి–చెలిమల కృష్ణ, నల్గొండ–కర్నాటి సదుర్సు,నల్గొండ– చింతకింది శ్రీనివాసులు,నల్గొండ–చిట్టిపోలు ధనుంజయ,నల్గొండ–గూటాల అనిల్,నల్గొండ–గుర్రం యాదయ్య,నల్గొండ–మునగోటి శ్రీనివాస్, నల్గొండ కర్నాటి కృష్ణయ్య, నల్గొండ–అవర రవీంద్ర, నారా యణపేట– జన్ను ఆంజనేయులు, నారాయణపేట–యంగల్ ఆంజనేయులు,జోగులాంబ గద్వాల్–సూర్య వెంకటేష్,జోగులాంబ గద్వాల్–లక్ష్మీ,వనపర్తి–దేవరకొండ సీతన్న,వనపర్తి–శీలబద్దన్న, వన పర్తి–మహాంకాళి సులోచన,వనపర్తి–సారంగి రాములు ఉన్నారు.



## వైఆర్‌పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 40 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

హైదరాబాద్,ఆగస్టు 6 ప్రభాతవార్త:వైఆర్‌పి ఫౌం డేషన్ వ్యవస్థాపకుడు,ఛైర్మన్ ఎలిశాల రవిప్రసాద్ బుధవారం మాదాపూర్‌లోని వైష్ణవి (గ్రూప్ కార్పొరేట్ కార్యాలయంలో)జరిగిన ఒక కార్యక్ర మంలో రూ.9లక్షల విలువైన స్కాలర్‌షిప్‌ను 40మంది విద్యార్థులకు అందించారు.ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ స్కాలర్ షిప్‌ను పొందిన వారిలో ఎంబిబిఎస్, ఇంజనీరింగ్, న్యూర్స్, ప్రాథమిక విద్యను అభ్య సించేవారు ఉన్నారు. విద్యా, ప్రతిభ,ఆర్థికస్థితి ఆధారంగా చేసుకుని ఎంపిక చేసి విద్యార్థులకు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఇంత వరకు వైఆర్‌పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాల్లో 350 విద్యార్థులకు ఈ స్కాలర్ షిప్‌లను అందచేసినట్లు తెలిపారు. తమ సంస్థద్వారా ఆర్థిక సాయం అందుకున్నవారిలో డాక్టర్లు, ఇంజనీర్లు, పోలీసు అధికారులు,ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నట్లు తెలిపారు. విద్యే సమాజాన్ని మార్చగల శక్తివంతమైన సాధనమని, మీకు మేకు ఇచ్చే సహాయాన్ని మీరు భవిష్యత్తులో మరొకరికి అందించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానవ హక్కుల సంఘం ఛైర్మన్,జస్టిస్ షమీమ్ అక్తర్, రిటైర్డ్ ఐఎఎస్ ఎం. జగదీశ్వర్లు సంస్థ చేస్తున్న కార్యక్రమాలను ప్రశంసించారు.





బుధవారం జయశంకర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఛైర్మన్ సుఖేందర్‌రెడ్డి తదితరులు

## జయశంకర్ చిత్రపటానికి స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఛైర్మన్ సుఖేందర్‌రెడ్డి నివాళి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు6: తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జయశంకర్ చిత్రపటానికి పూలమా లవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధే ఆశయంగా, శ్వాసగా యావజ్జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి జయశంకర్ అని పేర్కొన్నారు. మండలి ఛైర్మన్ మాట్లాడుతూ " తెలంగాణ రాష్ట్ర సాధనే శ్వాసగా జీవించిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే త్యాగం చేసారని వివరించారు. మన నీళ్లు మనకు, మన ఉద్యోగాలు మనకు అని గర్జించిన ధీశాలి ఆయన అని తెలిపారు. తెలంగాణ ఆవశ్యకతను యువ తకు అర్థం అయ్యేలారచనలు చేసి, రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరిగా నిలిచారని చెప్పారు. జయశంకర్ జీవితం నేటి యువతకు ఆదర్శమని గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వారి సేవలను గుర్తించి, వారి పేరుని భూపాల పల్లి జిల్లాకు, వ్యవసాయ యూనివ ర్సిటికీ పెట్టి గౌరవించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా. నరసిం హాచార్యులు, శాసనసభ అధికారులు, ఉద్యోగు లు, ఛైర్మన్‌పేషీ అధికారులు పాల్గొన్నారు.

## దోస్త్‌లో స్పెషల్ ఫేజ్ సీట్ల కేటాయింపు పూర్తి

హైదరాబాద్,ఆగస్టు 6 ప్రభాతవార్త: తెలంగాణలో డిగ్రీ ప్రవేశాలకు సంబంధించి దోస్త్ 2025–26 స్పెషల్ కేటాయింపు పూర్తయ్యిందని, మొత్తం 54,048 మంది విద్యార్థులలు సీట్లు పొందినట్లు తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైరనమన్, కాలే జ్ విద్యాశాఖ కమిషనర్ ఒక ప్రకటనలో తెలి పారు. ఇందులో మొత్తం సీట్లు పొందిన అభ్య ర్థుల సంఖ్య 54,048కాగా మొదటి ప్రాధాన్య తలతో సీట్లు పొందిన వారు44,889 మంది సీట్లు పొందినట్లు చెప్పారు.రెండో ప్రాధాన్యత లేదా ఇతర ప్రాధాన్యలతో సీట్లు పొందిన వారు 9159 మంది, తక్కువ వెబ్ ఆప్షన్ ఇవ్వడంతో సీట్లు లభించని అభ్యర్థులు 3290 మంది ఉన్నట్లు తెలిపారు. స్పెషల్ ఫేజ్‌లో వెబ్ ఆప్షన్లు ఇచ్చిన అభ్యర్థుల సంఖ్య మొత్తం 57,338 మంది ఉన్నట్లు తెలిపారు. సీట్లు పొందిన అభ్యర్థులు ఈ నెల 8న ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలన్నారు. ప్రభుత్వం లేదా విశ్వవిద్యాలయ కళాశాలల్లో సీట్లుపొందిన వారు ఈ పాస్ ఫీజు రీయంబర్స్ మెంట్ అర్హత ఉన్నవారు రూ,500 లేదా 1000చెల్లించాల్సిన అవసరం లేదన్నారు.

సెల్ఫ్ రిపోర్టింగ్ చేసిన వారికి ఓటీపీ ఆధారంగా పూర్తి స్థాయి ధృవీకరణ జరుగుతుందని ఈ నెల 8లోగా తప్పనిసరిగా రిపోర్టు చేయక పోతే వారికి కేటాయించిన సీట్లు రద్దు అవుతాయన్నారు. కామర్స్‌లో 22,328, ఫిజికల్ సైన్సెస్‌లో 12,211,లైఫ్ సెన్సెస్‌లో 10,435, ఆర్ట్స్‌లో 8979, ఇతర కోర్సుల్లో 95 మంది సీట్లు పొందినట్లు చెప్పారు.

## బీహార్‌లో ఓట్లను తొలగించే కుట్రపన్నుతోన్న బిజెపి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

హైదరాబాద్,ఆగస్టు 6,ప్రభాతవార్త: బీహార్ రాష్ట్రంలో జరుగబోతున్న ఎన్నికల్లో తనకు వ్యతిరే కంగా వున్న ఓట్లను తొలగించి, అక్రమ పద్ధతుల్లో అధికారంలోకి రావాలని బిజెపి కుట్రపన్నుతోందని సీపిఐ(ఎం) రాష్ట్రకార్యదర్శి జాన్ వెస్లీ ఆరోపించారు.బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీహార్‌లో సుమారు 64 లక్షల ఓట్లను ఎన్నికల కమిషన్ తొలగించిందని,. ఇం దులో అత్యధికంగా మైనారిటీలు, ప్రతిపక్షాలకు సంబంధించిన ఓట్లే ఉన్నాయని, బీజెపికి వ్యతిరేకంగా ఓట్లేస్తారని భావించి తొలగిం చిందన్నారు.ఎస్సీ నియోజకవర్గాలలో 40నుండి 60 శాతం ఓట్లను తీసేసిందన్న ఆయన ఎన్నికల కమిషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం అండదండలతో బిజెపి ఆ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని కుట్రపన్నుతోందని ఆయన ఆరోపించారు.దీన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ(ఎం) పార్టీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఆగస్టు 8న తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని సిపిఐ(ఎం) పార్టీ పిలుపునిస్తోందని,ఈ కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.

## రెండు చోట్ల 14.4కేజీల గంజాయి స్వాధీనం

హైదరాబాద్,ఆగస్టు6 ప్రభాతవార్త :ఇంటర్ మీడియట్ చదువుతూ హోటల్లో వెయిటర్‌గా పనిచేస్తూ గంజాయి సరఫరా చేస్తున్న సునీల్ నాయక్(20) ఎక్సైజ్ సిబ్బంది పట్టుకుని అతని వద్ద నుంచి 14 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. ఒరిస్సా నుంచి కోణా ర్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి సరఫరా జరుగు తుందన్న సమాచారం మేరకు నిఘాపెట్టిన అధికా రులు సికింద్రాబాద్ వేస్ట్ మెట్రో స్టేషన్ సమీపంలో సునీల్‌ను తనిఖీ చేయగా అతని వద్ద గంజాయి లభించింది. దాని విలువ రూ.7 లక్షల ఉంటుందని అధికారులు అంచనా వేశారు.

మరో కేసులో సికింద్రాబాద్ క్లాక్‌టవర్‌వద్ద జుర్రు ప్రవీణ్ అనే వ్యక్తి వద్ద నుంచి 400 గ్రాముల గంజాయిని డిటిఎఫ్ సీఐ సౌజన్య టీం పట్టుకున్నారు.

### రాజీవ్‌స్వగృహ ప్లాట్లకు భారీ స్పందన

## ప్రభుత్వానికి రూ.100కోట్ల ఆదాయం

హైదరాబాద్,ఆగస్టు 6 ప్రభాతవార్త:సొంత ఇల్లు అనేది ప్రతీ ఒక్కరి కల. దీనిని నెరవేర్చుకోవడానికి చాలా మంది తమ సంపాదనలో సేవింగ్స్ చేసుకొని ఫ్లాట్ లేదా ఇండిపెండెంట్ హౌస్‌లను కొనుగోలు చేస్తుంటారు. అయితే ప్రభుత్వం కొన్ని ప్లాట్లను తక్కువ ధరలకు వేలం వేసి విక్రయిస్తున్నారు. దీనిలో భాగంగా మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలోని రాజీవ్ స్వగృహ ప్లాట్లకు వేలం వేయగా దాదాపు రూ.100 కోట్ల వరకు ఆదాయం వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని బహదూర్‌పల్లిలో ఉన్న రాజీవ్ స్వగృహ ప్లాట్ల వేలానికి అనూహ్యమైన స్పందన లభించింది. ఈ విషయాన్ని రాజీవ్ స్వగృహ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతం వెల్లడించారు. మంగళవారం జరిగిన బహిరంగ వేలంపాటలో మొత్తం 68 ప్లాట్లకు గాను.. తొలి రోజు 50 ప్లాట్లకు వేలం నిర్వహించారు. రాత్రి 8 గంటల వరకు జరిగిన ఈ వేలంపాటలో గరిష్టంగా చదరపు గజం ధర రూ. 46,500 పలికినట్లు గౌతం తెలిపారు. వేలం నిర్వహించిన 50 ప్లాట్ల విక్రయం ద్వారా సుమారు రూ. 100 కోట్ల మేర ఆదాయం వచ్చిందని మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతం తెలిపారు.సుమారు 119 మంది ఈ ప్లాట్లను కొనుగోలు చేయడానికి పోటీ పడ్డారు. సగటున ప్రతీ ఒక్క ప్లాట్‌కు 30 మందికి పైగా పోటీ పడ్డారంటే.. వీటికి ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు. అంతే కాకుండా.. ఈ ప్లాట్లు ఔటర్ రింగ్ రోడ్డుకు(ఓఆర్ఆర్) అతి సమీపంలో ఉండటం కూడా ఈ భారీ డిమాండ్‌కు ఒక కారణంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న నిపుణులు చెబుతున్నారు. వేలంలో విక్రయించబడని ఈ ప్లాట్లు 200 నుంచి 1000 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్నాయి.వీటిలో కార్నర్ ఫ్లాట్‌కు రూ. 30,000.. మిడిల్, ఇతర ఫ్లాట్లకు రూ. 27,000 కనీస ధరగా నిర్ణయించారు.ఈ వేలంలో కార్నర్ ప్లాట్లకు అత్యధిక ధర పలకడం విశేషం.



## ఎసిబికి చిక్కిన జగిత్యాల జిల్లా ఆర్టీఓ

### రూ.22వేల లంచం తీసుకుంటుండగా పట్టివేత

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త:జగిత్యాల మండలం రూరల్ తాటిపల్లి లో గల ఆర్టిఓ కార్యాలయంలో బుధవారం రోజున ఆర్టీఏ అధికారి బద్రు నాయక్ తన వ్యక్తిగత డ్రైవర్ ద్వారా ఒక వ్యక్తి నుంచి రూ. 22,000 రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుపడ్డాడు వివరాలు ఇలా ఉన్నాయి కోరుట్లకు చెందిన శశిధర్ అనే వ్యక్తి జెసిబి కి సరైన పత్రాలు లేవని డిటిఓ వెహికల్ ని సీజ్ చేయడంతో పాటు బాధితుడు ఫోన్ కూడా తీసుకున్నారు వెహికల్ పై ఎలాంటి కేసు కాకుండా ఫోన్ తిరిగి ఇవ్వడానికి 40,000 లంచం డిమాండ్ చేయగా 35వేల రూపాయలకు బేరం కుదుర్చు కున్నారు ఇందుకుగాను 2025 ఆగష్టు 4వ తేదీన 13 వేల రూపా యలను చెల్లించగా మిగతా 22వేల రూపాయలను బాధితుడు ఆగష్టు 6వ తేదీ బుధవారం రోజున ఆర్టీఏ అధికారి తన వ్యక్తిగత డ్రైవర్ ద్వారా లంచం తీసుకుంటుండగా పక్క సమాచారంతో అవి నీతి నిరోధకశాఖ ఏసీబీ అధికారులు కార్యాలయం ముట్టడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా సాక్షాదారాలతో బద్రు నాయక్‌ను డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని బద్రునాయక్ పై కేసు నమోదు చేసి కోర్టుకు తరలిం చినట్లు ఏసీబీ డి.ఎస్.పి విజయ్ కుమార్ తెలిపారు ఈ సంఘట నతో జిల్లా ఆర్టీఏ కార్యాలయంలో ఉద్రిక్తత నెలకొంది.

## ముస్లిం రిజర్వేషన్లను తీసేసి స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

### కాంగ్రెస్ వైఫల్యాలన్నీ బిజెపిపై నెట్టే ప్రయత్నం: ఎన్.రాంచందర్ రావు



బుధవారం గోదావరిఖనిలో మీడియాతో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

గోదావరిఖని, ప్రభాతవార్త: బీసీలపై కాంగ్రెస్ పార్టీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, 42శాతం బీసీ రిజర్వేషన్లలో 10 శాతం ముస్లిం రిజర్వే షన్లను తీసేసి, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు అన్నారు. గోదావరిఖనిలోని బల్మూరి అమరేందర్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో బీసీ రిజర్వేషన్ల విషయంలో ధర్నా చేపట్టారని, కామారెడ్డిలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు ప్రకటించిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఢిల్లీకి ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకటించిన సమయంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యని పిలిచారని, మరి కర్ణాటక రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల పరిస్థితి గురించి రేవంత్ రెడ్డి సిద్ధరామయ్యని అడగాలని అన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ నాయకులు పదేపదే బీజేపీపై అభాండాలు వేస్తూ, తమ వైఫల్యాలన్నీ బీజేపీపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు 42 శాతం బీసీ రిజర్వేషన్లపై బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టినప్పుడు బీజేపీకి చెందిన 8 మంది ఎమ్మెల్యేలు భేషరతుగా మద్దతు తెలిపారని, ఆ తర్వాత బిల్లు పాస్ అయి 6 నెలలు గడిచిందని, అంతకంటే ముందు స్థానిక సంస్థల, పంచాయతీల గడువు తీరి ఏడాది గడిచిపోయిందని, అయినా స్థానిక ఎన్నికలు నిర్వహించడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీ రిజర్వేషన్లలో 10 శాతం ముస్లిం రిజర్వేషన్లు ఇస్తామని ప్రయత్నం చేస్తోందని, దీంతో అస్కలెన బీసీలకు 42 నుంచి 32 శాతానికి పడిపోనున్నాయని అన్నారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకుంటోందని, కానీ ఆ 42 శాతాల్లో 10 శాతం ముస్లింలను చేర్చి, బీసీ జాబితాలోకి మతపరమైన రిజర్వేషన్లను చొప్పించడం ద్వారా అస్కలెన బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తోందని అన్నారు. గతంలో వైఎస్ఆర్ ప్రభుత్వం 4 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు ఇచ్చి, బీసీ రిజర్వేషన్లను కుదించిందని, దీనిపై కేసు ఇంకా కోర్టులో పెండిరగ్‌లో ఉందని అన్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం 10 శాతం రాజకీయ ముస్లిం రిజర్వేషన్లు పెంచి బీసీలకు రావాల్సిన రిజర్వేషన్లు రానివ్వకుండా కుట్ర చేస్తోంది. గతంలో హెచ్‌ఎంసిలో 50 బీసీ రిజర్వ్ డివిజన్లలో 35 పైగా సీటు ఎంఐఎం పార్టీ గెలిచిందని, దీంతో అస్కలెన బీసీలకు తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య, జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్, బిజెపి రాష్ట్ర నాయకులు గోమాస శ్రీనివాస్, ధర్మపురి, జక్కుల నరహరి తదితరులున్నారు.

## ఇందిరమ్మ పాలన కాదు..బకాయిల పాలన: ఎమ్మెల్సీ అంజిరెడ్డి



హైదరాబాద్, ఆగస్టు 6 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో నడిచేది ఇందిరమ్మ పాలనకాదని, బకాయల పాలన అని ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు. బుధవారంపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గతంలో సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, కౌన్సిలర్లు తమ ఊరు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు కాంట్రాక్టులు చేశారన్నారు. ప్రస్తుతం సుమారు రూ.600 కోట్లు బకాయిలు ఉన్నాయి. ఈ రూ.600 కోట్లు తక్షణమే, బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, రాష్ట్రంలో 54,000 మంది మధ్యాహ్న భోజనం వండే మహిళలకు నెలకు కేవలం రూ.3,000 మాత్రమే ఇస్తున్నారు. ఆ మొత్తం కూడా ఇప్పటివరకు చెల్లించలేదని, వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు మధ్యాహ్న భోజనం వండే మహిళలకు ప్రస్తుతం ఇస్తున్న రూ.3,000 స్థానంలో కాంగ్రెస్ నెలకు రూ.5,000 ఇస్తుందని హామీ ఇచ్చారని, కాంగ్రెస్ గెలిచిన తర్వాత ఇప్పటివరకు రూ.5,000 ఇవ్వడం కాదు కదా నెలకు రూ.3,000 కూడా గత ఏడు నెలలుగా చెల్లిం చలేకపోతున్నారు. ఈ మొత్తాన్ని తక్షణం విడుదల చేయాలన్నారు.

## బిసిని సిఎం చేయాలన్న ఆలోచన కాంగ్రెస్‌కు లేదు

### కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలి

### ఆదిలాబాద్ శాసనసభ్యుడు పాయల్ శంకర్



హైదరాబాద్, ఆగస్టు 6 ప్రభాతవార్త: బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ ఎలాంటి దుష్ప్రచారం చేసుకుంటుందో రాష్ట్రంలోని బిసిలు అన్నీ గమనిస్తున్నారని ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ పేర్కొన్నారు. బుధవారం బిజెపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం లేదన్నారు ఈ విషయాన్ని శాసనసభలో బిల్లు పెట్టిన సందర్భంలోనే మేము స్పష్టంగా చెప్పామని, బిసి రిజర్వేషన్ల బిల్లు పెట్టినట్టే పెట్టి, ముస్లింలను బిసి రిజర్వేషన్లలో చేర్చి, ఆ బిల్లును సమర్థించకుండా తప్పించుకోవాలని చూస్తున్నారని అన్నారు. ఇక్కడ బిల్లు పెడతారు, భవిష్యత్తులో ఢిల్లీలో ధర్నా చేస్తారు అని అప్పుడే చెప్పానని అన్నారు. మేము చెప్పినదే ఈరోజు కాంగ్రెస్ చేస్తున్న నాటకాల రూపంలో నిజమవుతుందని, శాసనసభలో ముస్లింలు లేనట్లుగా 42 శాతం బిసిలకు రిజర్వేషన్లు ఇస్తామా అనే ప్రశ్నకు ఇప్పటికీ కాంగ్రెస్ సమాధానం ఇవ్వలేదన్నారు. ముస్లింలకు 10 శాతం కట్టబెట్టాలన్న ఆలోచనతోనే నడుస్తుందని, 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు బిసిలకు 34 శాతం రిజర్వేషన్లు అమలయ్యాయి, ఇప్పుడు 42 శాతం పేరుతో రిజర్వేషన్లు పెరిగినట్లు చెప్పి, అందులో 10 శాతం ముస్లింలకు కేటాయించడం వల్ల బిసిలకు మిగిలేది 32 శాతమే అన్నారు. అంటే 2014లో ఉన్న 34 శాతం రిజర్వేషన్లు ఇప్పుడు 32 శాతానికి తగ్గుతున్నాయని, ఇది ఏ రకమైన వ్యవహారమో ఈరోజు రాష్ట్రంలో బిసిలు అర్థం చేసుకున్నారన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో సంవత్సరానికి రూ.20,000 కోట్ల బిసి సబ్ ప్లాన్ నిధులు కేటాయిస్తామని చెప్పారు. రెండు బడ్జెట్లు పూర్తయ్యినా, నయాపైసా కూడా విడుదల కాలేదు. 50 ఏళ్లపాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఒక బిసిని ప్రధాని చేయాలన్న ఆలోచన చేసిందా? ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒక్కసారి అయినా బిసిని ముఖ్యమంత్రిగా చేయాలన్న ఆలోచన కూడా చేయలేదు. నాలుగు ముఖ్యమంత్రులను మార్చినప్పుడు, ఒక్కసారి అయినా బిసికి అవకాశం ఇవ్వలేదన్నారు.

## మరో రూ.5 వేల కోట్ల రుణం చేసిన సర్కార్

హైదరాబాద్, అగస్టు 6, ప్రభాతవార్త: తెలంగాణ సర్కార్ తాజాగా మరో రూ.5 వేల కోట్లు అప్పు తెచ్చింది. ఈ మేరకు ఈ మొత్తాన్ని ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను తనఖా పెట్టడం ద్వారా సేకరించింది. రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) నిర్వహించిన ఈ వేలంలో పాల్గొని రాష్ట్ర ఆర్థికశాఖ ఈ 5 వేల కోట్లను సేకరించింది. సెక్యూరిటీ బాండ్లు పెట్టి ఇప్పుడు రూ.5 వేల కోట్లు తీసుకున్నట్టు రిజర్వ్ బ్యాంక్ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ రుణంలో 19 ఏండ్లకు 7.19 శాతం వార్షిక వడ్డీతో రూ.1,000 కోట్లు, 22 ఏండ్లకు 7.21 శాతం వార్షిక వడ్డీతో మరో రూ.1,000 కోట్లు, 23 ఏండ్లకు 7.21 శాతం వార్షిక వడ్డీతో ఇంకో రూ.2 వేల కోట్లు, 24 ఏండ్లకు 7.19 శాతం వార్షిక వడ్డీతో రూ.1,000 కోట్లు తీసుకున్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి జూన్ నెలాఖరు వరకూ తొలి త్రైమాసికంలో రూ.17,400 కోట్లు రుణ సమీకరణ చేసింది.తదుపరి జూలై నుండి సెప్టెంబరు వరకూ కలిగిన రెండో త్రైమాసికంలో రూ.12 వేల కోట్లు రుణం తీసుకుంటామని రిజర్వ్ బ్యాంక్‌కు ప్రతిపాదనలు పంపింది. అయితే, ఈ క్వార్టర్‌లో ఒక్క జూలై నెలలోనే రూ.8.500కోట్లు సేకరించింది. ఇప్పుడు తొలివారంలోనే ఆర్బీఐనుంచి మరో రూ.5వేల కోట్లు రుణం సేక రించింది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఐదునెలలు కూడా గడవక ముందే రూ.30,900కోట్లు రుణ సమీకరణ చేసింది.

## డిజిపి అర్థ వార్షిక క్రైం రివ్యూ మీటింగ్

### పలు అంశాలపై ప్రశంసలు, మరికొన్నింటిపై కీలక సూచనలు

హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త: డిజిపి జితేందర్ బుధవారం నాడు అర్థ వార్షిక క్రైం రివ్యూ మీటింగ్ నిర్వహించారు. డిజిపి కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్, పర్సనల్ విభాగం అదనపు డిజి అనిల్ కుమార్, సిఐడి చీఫ్ చారు సిన్హా,రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ల కొత్వాళ్లు సుధీర్‌బాబు, అవినాష్ మొహంతి, పి అండ్ ఎల్ ఐజి రమేష్, ఐజి చంద్రశేఖర్ రెడ్డితో పాటు డిఐజి తఫ్సీర్ ఇక్బాల్ అన్ని రేంజిల డిఐజిలు, జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి గడచిన ఆరు నెలల కాలంలో రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితులతో పాటు నేరాల నివారణకు పోలీసులు తీసుకున్న చర్యలను ప్రశంసించారు. శాంతి భద్రతలు సవ్యంగా వుండడంతో పా టు అనేక కేటగిరిల్లో నేరాల తగ్గుదల వుందని డిజిపి తెలిపారు. ప్రతీ జిల్లాలో నేరాల విష యంలో తీసుకోవాల్సిన చర్యల గురించి డిజిపి వివరిం చారు. దీంతో పాటు సైబర్ నేరాల కట్టడికి, ఆర్థిక నేరాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను కూడా డిజిపి వివరించారు, విజిబుల్ పోలీసింగ్ వల్ల చాలా వరకు నేరాలను నివారించవచ్చని ఆయన తెలిపారు. ప్రజల భద్రతకు మరింత కష్టపడి పనిచేయాలని, మహిళల భద్రతకు పెద్ద పీట వేయాల ని, మనుషుల అక్రమ రవాణాను నిరోధించా లని, షీ బృందాలు, భరోసా కేంద్రాలు పటిష్టంగా వుంటే మరింత మెరుగైన ఫలితాలు సాధించ వచ్చని డిజిపి తెలిపారు. సమవేశం చివరి దశలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరక్టర్ శిఖా గోయల్ సైబర్ నేరాలకు తమ విభాగం తీసుకుంటున్న చర్యలకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. సైబర్ నేరాల వల్ల అమాయకులు మోసపోతున్న తీరు, వీటిని ఎలా అరికట్టవచ్చు అనే దాని పై ఆమె పోలీసు అధికారులకు వివరించారు.

## రాష్ట్రంలో సులభతర వాణిజ్య విధానాల అమలు తీరుపై సిఎస్ సమీక్ష

**కేంద్ర కేబినెట్ కార్యదర్శి స్వయంగా పర్యవేక్షణ: కేంద్ర ప్రభుత్వ అధికారి**



ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు6:రాష్ట్రంలో సులభతర వాణిజ్య విధానాల అమలు తీరుపై బుధవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో, రాష్ట్రంలో వ్యాపార సౌలభ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో వివిధ సంస్కరణల అమలు స్థితిని ప్రధాన కార్యదర్శి సమీక్షించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం, నియంత్రణ ప్రక్రియలను సరళీకృతం చేయడం ద్వారా మరింత మెరుగుదలకు గణనీయమైన అవకాశం ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడానికి, ఉపాధి అవకాశాలను సృష్టించడానికి ఈ ప్రయత్నాలు చాలా కీల కమని ఆయన అన్నారు. వివిధ సంస్కరణల అమలుపై కేంద్ర ప్రభుత్వం సూచించిన గడువును ఖచ్చితంగా పాటించాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారిణి, టాస్క్‌ఫోర్స్ సభ్యురాలు సుకృతి లిఖి సుల భతర వాణిజ్యవిధానంలో అమలు జరుగుతున్న సంస్కరణలలో రాష్ట్ర పనితీరును ప్రశంసించారు,ఈ సమావేశంలో రవాణా, రోడ్లు, భవనాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, ఐటీఈ సీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్,హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, అటవీశాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, కార్మిక, ఉపాధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, మున్సిపల్ పరిపాలన కార్యదర్శి టి.కె.శ్రీదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

07-08pg10exHMNWJQE ONG 12_07-08pg10exHMNWJQE.qxd 8/6/2025 11:43 PM Page 1



## జాతీయ హాకీ ఛాంపియన్‌షిప్‌లో సెమీస్‌కు
# యుపి, పంజాబ్, జార్ఖండ్, ఎంపి



**న్యూఢిల్లీ:** హాకీ ఇండియా 15వ సబ్ జూనియర్ పురుషుల జాతీయ ఛాంపియన్‌షిప్-2025లో ఉత్తరప్రదేశ్, పంజాబ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్ జట్లు క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లాయి. తొలి మ్యాచ్‌లో ఉత్తరప్రదేశ్ హాకీ జట్టు దాద్రా నాగర్ హవేలి డామన్ దయ్యూ హాకీపై 4-1 తేడాతో విజయం సాధించింది. అలీ షారుఖ్ (6, 23) రెండు గోల్స్‌తో తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించగా, రాజ్‌భర్ ప్రహ్లాద్ (42) మరియు మొహమ్మద్ అతిఫ్ రేనీ (58) కూడా గోల్స్ సాధించారు. కెప్టెన్ ధీరజ్ పాల్ (39) దాద్రా దయ్యూ తరపున ఒక గోల్ చేశాడు. అత్యధిక స్కోరుతో కూడిన పోటీలో, హాకీ పంజాబ్ 4-3 తేడాతో ఒడిశా హాకీ అసోసియేషన్‌ను ఓడించి సెమీఫైనల్లో తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. ఒడిశా కెప్టెన్ మన్దీప్ కెర్కెట్టా (10, 27, 41) తన జట్టును ప్రారంభంలోనే ఆధిక్యంలోకి నెట్టి హ్యాట్రిక్ సాధించాడు. కెప్టెన్ అర్ష్‌దీప్ సింగ్ (14) పంజాబ్ తరపున స్కోరును ముందుగానే సమం చేయడంతో వరీందర్ సింగ్ (39), అనురాగ్ సింగ్ (42), సుఖ్‌దేవ్ సింగ్ (58) విజయాన్ని సాధించారు. జార్ఖండ్ జట్టు చండీగఢ్‌ను 13-0 తేడాతో ఓడించింది. హెమ్రోమ్ టింటస్ (18, 30, 44, 45, 60) ఐదు గోల్స్‌తో ఆధిక్యంలో నిలిచాడు, దీనికి సబియన్ కిరో హ్యాట్రిక్ (1, 22, 37), హస్సా పాత్రస్ బ్రేస్ (5, 9) మద్దతు ఇచ్చాడు. గంగా టోప్నో (49), ఆశిష్ తని పూర్తి (53), మరియు అనిష్ డంగ్‌డుంగ్ (57) కూడా గోల్స్ సాధించారు. దీంతో ఛత్తీస్‌గఢ్, మణిపూర్, ఉత్తరప్రదేశ్, ఒడిశా, పంజాబ్, హర్యానా హాకీ జట్లు క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించాయి.




## బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో
# భారత్ మహిళా బాక్సర్లకు 9 పతకాలు

**న్యూఢిల్లీ:** అండర్ 19, ఆసియా బాక్సింగ్ ఛాంపియన్‌షిప్-2025లో భారత మహిళల బాక్సింగ్ బృందం పది వెయిట్ విభాగాలలో తొమ్మిదింటిలో పతకాలను ఖాయం చేసుకుంది. వీరిలో యక్షి క (51 కిలోలు), నిషా (54 కిలోలు), ముస్కాన్ (57 కిలోలు), విని (60 కిలోలు), నిషా (65 కిలోలు), ఆకాంక్ష ఫలస్వాల్ (70 కిలోలు), ఆర్తి కుమారి (75 కిలోలు) థాయిలాండ్‌లోని బ్యాంకాక్‌లో బుధవారం జరిగిన బౌట్లలో ఘన విజయాలతో సెమీఫైనల్ బెర్తును ఖాయం చేసుకున్నారు. మరోవైపు, కృతికా వాసన్ (80 కిలోలు) మరియు ప్రాచి టోకాస్ (80+ కిలోలు) క్వార్టర్ ఫైనల్ బౌట్‌లలో బై పొందారు. అయితే, సుమన్ కుమారి (48 కిలోలు) ఉజ్బెకిస్తాన్‌కు చెందిన మఫ్తునా ముసుర్మోనోవా చేతిలో 2-3 తేడాతో చాలా దగ్గరగా తన క్వార్టర్ ఫైనల్ పోరులో ఓడిపోయింది. కానీ, యక్షి క తన క్వార్టర్ ఫైనల్ బౌట్‌లో మరో ఉజ్బెక్ ప్రత్యర్థి అలీవా ముక్తాసర్‌పై 3-2 తేడాతో మంచివిజయంతో భారత్ తరపున విజయాల పరంపరను ప్రారంభించింది. తరువాత, నిషా (54 కిలోలు) మరియు విని తమ కిర్గిజ్స్తాన్ ప్రత్యర్థులపై రెండు ఆధిపత్యంసాధించారు. దీంతోముస్కాన్ ఉజ్బెక్ బాక్సర్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్ బౌట్‌లో ఏకగ్రీవవిజయం సాధించి ఉదయం సెషన్‌ను ముగించింది.

## హండ్రెడ్ లీగ్‌లో
# ఇన్విన్సిబుల్ ఘన విజయం
### 6 వికెట్ల తేడాతో లండన్ ఓటమి
### వార్నర్, కేన్ విలియమ్సన్ దారుణ ప్రదర్శన

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ వేదికగా ప్రారంభమైన హండ్రెడ్ లీగ్ టోర్నమెంట్ తొలి మ్యాచ్‌లో ఇన్విన్సిబుల్ ఘన విజయం సాధించింది. బుధవారం జరిగిన ఈ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఓవల్ ఇన్విన్సిబుల్స్, లండన్ స్పిరిట్ మధ్య పోటీ జరిగింది. ఈ మ్యాచ్‌లో ఇన్విన్సిబుల్స్ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన లండన్ స్పిరిట్, ఇన్విన్సిబుల్స్ బౌలర్లు రషీద్ ఖాన్ (20-15-11-3), సామ్ కర్రన్ (19-10-18-3), జోర్డన్ క్లార్క్ (10-6-8-2) చెలరేగడంతో 94 బంతుల్లో 80 పరుగులకే కుప్పకూలింది. బెహ్రెన్‌డార్ఫ్, నాథన్ సౌటర్ తలో ఒక వికెట్ తీశారు. ఇక లండన్ ఇన్నింగ్స్‌లో ఆస్టన్ టర్నర్ (21), ర్యాన్ హిగ్గిన్స్ (12), మ్యాడ్సన్ (10) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. అంతర్జాతీయ స్టార్లు డేవిడ్ వార్నర్ (9), కేన్ విలియమ్సన్ (9) దారుణంగా విఫలమయ్యారు.

అనంతరం 81 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఇన్విన్సిబుల్స్ ఆడుతూ పాడుతూ విజయతీరాలకు చేరింది. విల్ జాక్స్ 24, సామ్ కర్రన్ 14 పరుగులు చేసి ఇన్విన్సిబుల్స్‌ను గెలిపించారు. ఈ జట్టు కేవలం 69 బంతుల్లోనే 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. సామ్ బిల్లింగ్స్ 6, డొనొవన్ ఫెరియోరా 9 పరుగులతో అజేయంగా నిలిచారు.

లండన్ బౌలర్లలో డాసన్ 2 వికెట్లు, వార్రల్, టర్నల్ తలో వికెట్ తీశారు.



# విండీస్ సిరీస్‌కు స్టార్స్ ఔట్
## బుమ్రా టు నాయర్ డౌట్
## టీమిండియాలో ఛేంజింగ్స్

**న్యూఢిల్లీ:** ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ముగిసింది. ఇప్పుడు డబ్ల్యూటీసీ 2025-27 సైకిల్‌లో టీమ్‌ఇండియా ఆడే తదుపరి సిరీస్‌పై పడింది. ఈ సైకిల్‌లో భారత్ తదుపరి స్వదేశంలో వెస్టిండీస్‌తో రెండు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. ఈ టెస్టు మ్యాచ్ అక్టోబర్ 2 నుండి 14 వరకు జరగనుంది. వెస్టిండీస్‌తో తలపడే శుభ్‌మన్ గిల్ నాయకత్వంలో టీమిండియాలో కీలక మార్పులు చేసే దిశగా భారత్ క్రికెట్ బోర్డు సెలక్టర్లు కసరత్తు చేస్తున్నారు. దీంతో ఇంగ్లాండ్‌లో రాణించిన జట్టులో ఉన్న ఆటగాళ్లలో కొందరికి వెస్టిండీస్ టెస్టులో చోటు దక్కకపోవచ్చు. ఎనిమిదేళ్ల తరువాత భారత జట్టులో చోటు దక్కించుకున్న కరుణ్ నాయర్ వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. ఇంగ్లాండ్ పర్యటనలో నాలుగు మ్యాచ్‌లు ఆడి 21.83 సగటుతో 205 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఓ హాఫ్ సెంచరీ ఉంది. కీలకమైన మూడో స్థానంలో పలు మ్యాచ్‌లో ఆడినప్పటికి కూడా అక్కడ కూడా రాణించలేకపోయాడు. ఇంగ్లాండ్ పర్యటనకు అనూహ్యంగా శార్దూల్ ఠాకూర్ ఎంపిక అయ్యాడు. ఈ స్టార్ ఆల్‌రౌండర్ రెండు మ్యాచ్‌లు ఆడి కేవలం రెండు వికెట్లు మాత్రమే తీశాడు. నాలుగో టెస్టులో 41 పరుగులు చేయడమే ఈ సిరీస్‌లో అతడు బ్యాటింగ్‌లో ఇచ్చిన ఏకైక సహకారం. కండిషన్స్ దృష్ట్యా కూడా విండీస్ టెస్టులో అతడికి చోటు దక్కకపోవచ్చు. ఆకాశ్ దీప్, అర్ష్‌దీప్ సింగ్ గాయాల కారణంగా అనూహ్యంగా సిరీస్ మధ్యలో అన్షుల్ కాంబోజ్‌ను ఎంపిక చేశారు. ఈ పేసర్ నాలుగో టెస్టు మ్యాచ్‌లో అరంగ్రేటం చేసినప్పటికి పెద్దగా ఆకట్టుకోలేదు. ఒక్క వికెట్ మాత్రమే తీశాడు. సిరాజ్, ఆకాశ్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ ఉండడంతో విండీస్‌తో సిరీస్‌లో ఇతడికి చోటు దక్కకపోవచ్చు. ఇక వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఇంగ్లాండ్ మ్యాచ్‌లో కేవలం 3 బుమ్రా ఆడాడు. దీని తరువాత పలు కీలక సిరీస్‌లు ఉండడంతో బుమ్రాకు స్వదేశంలో జరిగే విండీస్‌తో సిరీస్‌కు విశ్రాంతి ఇవ్వవచ్చు. కాగా రిషబ్ పంత్ గాయపడడంతో అతడి బ్యాకప్‌గా ఇంగ్లాండ్ పర్యటన మధ్యలో జగదీశన్ వచ్చాడు. ఇతడికి విండీస్ సిరీస్‌లో చోటు దక్కడం అనుమానమే. జిమ్ సెషన్‌లో గాయపడడంతో ఇంగ్లాండ్ పర్యటన మధ్యలోనే నితీశ్ కుమార్ వచ్చేశాడు. అతడు కోలుకునేందుకు చాలా సమయం పట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. నాలుగో టెస్టులో రివర్స్ స్వీప్ షాట్ ఆడుతూ గాయపడిన రిషబ్ పంత్‌కు ఈ సిరీస్‌లో విశ్రాంతి ఇవ్వొచ్చు.




## ఐసిసి ర్యాంకింగ్స్‌లో
# బుమ్రా నంబర్ 1
### టాప్ 5కు జైస్వాల్.. 12 స్థానాలు ఎగబాకిన సిరాజ్



**న్యూఢిల్లీ:** ఐసీసీ ర్యాంకింగ్‌లో టెస్ట్ బౌలర్ల జాబితాలో భారత పేసర్ జస్ప్రీత్ బుమ్రా నెంబర్ వన్ గా కొనసాగుతున్నాడు. రెండో స్థానంలో ఉన్న రబాడ కంటే బుమ్రా ఖాతాలో 38 రేటింగ్ పాట్లు ఎక్కువగా ఉన్నాయి. పాట్ కమిన్స్ 3, మాట్ హెన్రీ 4, జోష్ హేజిల్‌వుడ్ 5వ స్థానంలో ఉన్నారు. భారత ఓపెనర్ యశస్వి జైస్వాల్ టాప్ 5లో చోటు దక్కించుకున్నాడు. టీమిండియా పేసర్ మహమ్మద్ సిరాజ్ 12 స్థానాలు ఎకబాకాడు. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ బుధవారం ర్యాంకింగ్‌లను విడుదల చేసింది.ఐదవ టెస్ట్‌లో సెంచరీ సాధించిన ఏకైక భారతీయ బ్యాట్స్‌మన్ యశస్వి జైస్వాల్ టెస్ట్ బ్యాటింగ్ ర్యాంకింగ్‌లో 3 స్థానాలు ఎగబాకాడు. అతను టాప్ 5లో చేరాడు. అతను ఇంతకు ముందు 8వ స్థానంలో ఉన్నాడు. మరియు ఇప్పుడు 792 రేటింగ్‌తో ఐదవ స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లాండ్ ఆటగాడు హ్యారీ బ్రూక్ ఒక స్థానం ఎగబాకి రెండో స్థానానికి చేరుకున్నాడు. నంబర్ 1 టెస్ట్ బ్యాట్స్‌మన్ కిరీటం జో రూట్ వద్దే ఉంది, అతను 5వ టెస్ట్‌లో సెంచరీ కూడా సాధించాడు. కాగా ఇంగ్లాండ్‌తో జరిగిన 5వ టెస్ట్‌లో సిరాజ్ మొత్తం 9 వికెట్లు తీశాడు. సిరీస్ లో బెస్ట్ బౌలింగ్ తో 23 వికెట్లు తీసి లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచిన సిరాజ్ 674 రేటింగ్‌తో టెస్ట్ బౌలింగ్ ర్యాంకింగ్‌లో 15వ స్థానంలో ఉన్నాడు. ఇంతకు ముందు 27వ స్థానంలో ఉన్నాడు. అలాగే బౌలింగ్ ర్యాంకింగ్‌లో రవీంద్ర జడేజా 3 స్థానాలు కోల్పోయి 14 నుంచి 17వ స్థానానికి పడిపోయాడు.

# రెపోరేట్లు యధాతథం
### ట్రంప్ సుంకాల వార్నింగ్..అంతర్జాతీయ ధోరణులే కీలకం!



**ముంబయి, ఆగస్టు 6:** వడ్డీరేట్లపై ట్రిపుల్ బొనాంజా ప్రకటించిన రిజర్వుబ్యాంకు ఈసారి మాత్రం అప్రమత్తంగా వ్యవహరించింది. ట్రంప్ ట్యారిఫ్ హెచ్చరికలు, అంతర్జాతీయ పరిణామాల రకమంలో వడ్డీరేట్లను యధాతథంగా 5.5శాతం వద్దనే ఉంచింది. ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం ద్రవ్యపరపతి విధాన సమీక్ష వివరాలను తెలిపారు. ద్రవ్యోల్బణం అంచనాలకు మించి తగ్గినప్పటికీ అమెరికా ట్యా రిఫ్‌లపై అనిశ్చితులు ఇంకా తొలగ లేదని ఆర్బీఐ గవర్నర్ అన్నారు. అందువల్లనే రెపోరేటును యధా తథంగా 5.5శాతంవద్దనే ఉంచా లని కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించిందన్నారు. ఇక స్థిరమైన విధాన వైఖరిని కమిటీ మరికొంతకాలం కొనసాగిస్తుందని చెప్పారు. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీరేట్లను 25 బేసిస్‌పాయింట్లమేర తగ్గించిన ఆర్‌బిఐ జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లుకోత పెట్టింది. దీనితో ఈ ఏడాదిలో ఇప్పటివరకూ రెపోరేటు ఒకశాతంవరకూ దిగివచ్చింది. రుతు పవనాలు సమృద్ధిగా కొనసాగుతున్నందున ఆర్థి కవ్యవస్థలో కొంత ఉత్తేజం ఉందని, సాధారణం కంటే సగటు వర్షపాతం ఎక్కువ నమోదయిం దని, ద్రవ్యోల్బణం మరింత దిగివస్తుందని, ఆర్థికవ్యవస్థకు మరింత ఊతం ఇస్తుందని ఎంపిసి భావించింది.ప్రస్తుత ద్రవ్యోల్బణం స్థిరంగా 4శాతం వద్దనే ఉంది. 2025-26 ఆర్థికసంవత్స రానికిగాను ద్రవ్యోల్బణం 3.1శాతంవరకూ దిగిరావచ్చని అంచనా. కరెంటుఖాతాలోటు స్థిరమైన స్థాయిలోనే ఉండే అవకాశం ఉంది. వ్యవస్థలో ద్రవ్యలభ్యత మిగులుస్థాయిలోనే ఉంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను వృద్ధిరేటు 6.5శాతంగా ఉంటుందని, భౌగోళిక ఆర్థిక రాజకీయుద్రిక్తతలు వృద్ధికి కొంతమేర ఆటంకంగా మారే ప్రమాదం ఉన్నా భారత ఆర్థికవ్యవస్థ స్థిరంగా ముందుకువెళుతున్నదని ధరల స్థిరీకరణ కొనసాగుతోందన్నారు. బ్యాంకు లాకర్లలో ఉంచిన వస్తువులు,ఖాతాలకు సంబంధించి క్లెయిమ్ పరిష్కారాన్ని ఆర్బీఐ ప్రామాణీకరించనున్నట్లు ప్రకటించింది.


## ఇకపై మ్యూల్ ఖాతాల సెటిల్‌మెంట్లు ఈజీ..

**ముంబయి, ఆగస్టు 6:** మరణించిన వ్యక్తులకు చెందిన బ్యాంక్ ఖాతాలు, లాకర్లకు సంబంధించి క్లెయిమ్ సెటిల్‌మెంట్ ప్రక్రియను ఆర్‌బిఐ ప్రామాణీకరిస్తోంది. మరణించిన వ్యక్తుల ఖాతాలు లాకర్ల పరంగా నామినీల క్లెయిమ్ సెటిల్‌మెంట్‌ప్రక్రియను సులభతరంచేయనుంది. మరణించిన వారి బ్యాం కు ఖాతాల్లోని నగదు, లాకర్లలోని ముఖ్యమైన వస్తువులను తమ వారికి సులువుగాచేరవేయడం లక్ష్యంగా ఈవిధానం మారుస్తున్నట్లుగవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. ఆర్‌బిఐఎంపిసి నిర్ణయాలను వెల్లడించిన ఆయన మాట్లాడుటూ బ్యాంకింగ్ క్రమబద్ధీకరణ చట్టం 1949 ప్రకారం మరణించిన వ్యక్తుల ఖాతాల్లోని నగదు, లాకర్లు,సేఫ్‌కస్టడీలోని వస్తువులు నామినీకి చెందుతాయి. నామినీ లేదా చట్టబద్ధ వారసులుచేసే క్లెయిమ్‌లను పరిష్కరించడమే దీని ఉద్దేశ్యమని ప్రస్తుతం వివిధ బ్యాంకులు వేరువేరు పద్ధతులు అవలంభిస్తున్నాయని, ఒక్కోబ్యాంకు ఒక్కో డాక్యుమెంట్ అడు గుతున్నాయన్నారు. కానినీ లేని ఖాతాల పరంగా ఒక్కోబ్యాంకు ఒక్కోపద్ధతిపాటిస్తున్నాయి. ఇకపై అన్ని బ్యాంకుల్లోను ఒకే డాక్యుమెంటేషన్‌ప్రక్రియ ఉండటంతో పాటు ఇది సులువుగా ఉండేలా ముసాయిదా సర్క్యులర్ త్వరలో జారీచేయనున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ తెలిపారు. దీనిపై ప్రజలనుంచి అభిప్రాయాలను సేకరిస్తామన్నారు. అలాగే ప్రభుత్వం జారీచేసే ట్రెజరీ బిల్స్ సిప్ పద్ధతిలో పెట్టుబడులు పెట్టే వెసులుబాటును రిటైల్ డైరెక్ట్ వేదిక ద్వారా రిటైల్ ఇన్వెస్టర్లకు కల్పించనున్నట్లు తెలిపారు.

## ట్రంప్ సుంకాల ప్రభావం తక్కువే



**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** భారత ఉత్పత్తులపై అమెరికా 25 శాతం మేర సుంకాలు (టారిఫ్‌లు) విధిస్తామని, 24 గంటల్లో మరిన్ని సుంకాలు తప్పవని ట్రంప్‌చేసిన హెచ్చరికలు, వాటివల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై పడే ప్రభావం చాలా పరిమితంగానే ఉంటుందని ప్రముఖ పరిశ్రమల సమాఖ్య పీహెచ్‌డీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (పీహెచ్‌డీసీసీఐ) స్పష్టం చేసింది. ఈ సుంకాల వల్ల దేశ జీడీపీపై కేవలం 0.19 శాతం మేరకే ప్రభావం ఉంటుందని బుధవారం విడుదల చేసిన ఒక నివేదికలో అంచనా వేసింది. ఆగస్టు 7 నుంచి అమల్లోకి రానున్న ఈ సుంకాల వల్ల అమెరికాకు భారత్ నుంచి వెళ్లే సుమారు 8.1 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులపై ప్రభావం పడనుంది. ఇది భారతదేశ మొత్తం అంతర్జాతీయ వాణిజ్య ఎగుమతుల్లో 1.87 శాతానికి సమానమని పీహెచ్‌డీసీసీఐ తెలిపింది. తమ విశ్లేషణ ప్రకారం, స్థూల ఆర్థిక స్థాయిలో ఈ ప్రభావం నిర్వహించదగినదేనని పేర్కొంది. అమెరికా విధించనున్న ఈ టారిఫ్‌ల వల్ల ప్రధానంగా ఇంజనీరింగ్ వస్తువులు (1.8 బిలియన్ డాలర్లు), ఎలక్ట్రానిక్ వస్తువులు (1.4 బిలియన్ డాలర్లు), ఫార్మాస్యూటికల్స్ (986 మిలియన్ డాలర్లు), రత్నాలు, ఆభరణాలు (932 మిలియన్ డాలర్లు), రెడీమేడ్ దుస్తులు (500 మిలియన్ డాలర్లు) వంటి రంగాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని నివేదిక వివరించింది. ఈ సుంకాల ప్రభావాన్ని అధిగమించేందుకు పీహెచ్‌డీసీసీఐ నాలుగు సూత్రాల వ్యూహాన్ని ప్రతిపాదించింది. అమెరికాలోని ప్రముఖ రిటైలర్లతో చర్చించి, మెరుగైన ధరలకు ఒప్పందాలు కుదుర్చుకోవడం, ఐరోపా సమాఖ్య (ఈయూ), కెనడా, లాటిన్ అమెరికా వంటి కొత్త మార్కెట్లపై దృష్టి సారించడం వంటివి ఈ వ్యూహంలో భాగమని తెలిపింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps